ఆంధ్రసచిత్రవార

పత్రిక

స్వయంవరం




29-12-61

25 నయాపైసలు



ఆనందపారవశ్యం

ఫొటో : పి. చిరంజీవిరావు, (సికింద్రాబాదు)



చకచకా పెరగాలి...
చురుకుగా తిరగాలి...

ఏడాదిలో ఎన్ని విద్దెలు నేర్చుకోవాలి! పాకాలి దేకాలి అడుగుల్లు వెయ్యాలి. నీరోగా — ఈ యేడాదిలోనే బరువు రెట్టింపు పెరగాలి. పాపాయి ఇన్ని పనులు సాధించి చక్కబెట్టాలంటే తలిదండ్రులు అడుగడుగునా ఆదుకోవాలి. అభివృద్ధిచేసే పాప ఆరోగ్యం దెబ్బతినకుండా చూడడం తలిదండ్రుల బాధ్యత.

ఇందుకు అమృతాంజన్ లిమిటెడ్ వారి గ్రైప్ మిక్శ్చర్ అన్నివిధాలా తగినదని డాక్టర్లు చెబుతున్నారు. అది హాయిగా ఉంటుంది. చక్కగా పనిచేసి ఫలితాలు చూపిస్తుంది. పాలపళ్లు మొలిచే నెలల్లో పాపకేమాత్రం బాధ లేకుండా చూస్తుంది.

మీ పాపాయికి ప్రతి ఉదయం, అమృతాంజన్ లిమిటెడ్ వారి గ్రైప్ మిక్శ్చర్ ఒక టీ స్పూను పాటి పట్టండి. పాప తన పనులన్నీ చకచక చక్కబెట్టుకు చక్కగా పెరిగి తిరుగుతుంది.



అమృతాంజనము లిమిటెడ్‌వారి గ్రైప్ మిక్శ్చర్

తయారుచేయువారు:

అమృతాంజన్ లిమిటెడ్ 14/15, లజ్ చర్చి రోడ్, మద్రాసు-4

బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ-1.

JWT/-AM-G-1417

ఉత్తరాలు

కథకాని కథలు

'కథకాని కథ' శీర్షికలో మొదటి బహుమతి పొందిన 'పురానే జవాబు'లో, 'పాకిస్తాన్ — ఇండియా మూడవ టెస్టు మ్యాచ్ నాగపూర్‌లో జరిగినద'ని రచయిత శ్రీ ఆర్. ఎల్. కాంతారావు గారు వ్రాశారు.

నాగపూర్ 'టెస్ట్ సెంటర్' కాదనీ, పాకిస్తాన్—ఇండియా మూడవ టెస్ట్ మ్యాచ్ నాగపూర్‌లో జరగలేదని అందరికీ తెలిసిన విషయమే.

'పచ్చి కోతలకి' 'కథకాని కథ' శీర్షికలో బహుమతు లివ్వడము విచారించవలసిన విషయము.

ఎ. ఎస్. కె. మోహనరావు (రాజమండ్రి)

కార్టూన్

తెలుగు ప్రయాణికుణ్ణి 'నీవు ఎక్కదలుచుకొన్న రైలు ఎప్పుడూ ఒక్క జీవిత కాలము లేటు' అని హెచ్చరించి, తెలుగు పాఠకుడికి 'రెండు రెళ్ళు ఆరు' అని లెక్కలు చెప్పి, 'అణా కొక బేడ స్టాంపు' ఇచ్చి, తెలుగు ప్రేక్షకుడికి 'ప్రేమలేఖలు' వ్రాసి పరిచయమై, సినీపొలంలో ప్రేక్షకుల పంట పట్టే పంట పండిస్తూ, తన కుమార్తె 'సినీవాలి' ద్వారా జగ్గయ్యవంటి జామాతని సంపాదించిన భాగవతుల సదాశివ శంకరశాస్త్రి, 'మామకు (శ్రీ శ్రీ) తగ్గ అల్లుడు'.

బాపుగారి పదమూడవ 'కార్టూన్', దానికి కట్టిన 'ట్యూన్' (వెరసి 'కార్టూ ట్యూన్') బ్రహ్మాండంగా ఉన్నాయి.

టి. దుర్గాప్రసాద్ (ధవళేశ్వరము)

ముఖచిత్రం

ముఖపత్రంమీద గుమ్మడా ! ! హతోస్మి !

రామలక్ష్మి, ఆరుద్ర.

* * *

ముఖచిత్రం, దానికి సంబంధించిన వ్యాసాలు కేవలం సినిమా వ్యక్తులవే కాకుండా చరిత్ర ప్రసిద్ధి గాంచిన వ్యక్తులు, లేదా పుణ్యస్థలాలు, వాటి తాలూకు ఫోటోలు వేసి, దానికి సంబంధించిన కథలు ప్రచురిస్తే పిల్లలకు పెద్దలకు కూడా ఉపయుక్తంగా ఉంటుం దనుకుంటాను. ఎందుకంటే పెద్దలలో యిప్పటికీ కొందరు "ఎప్పుడూ ఆ సినిమాబొమ్మలు సినిమా కథలు చదువుతారు, పుణ్యమా పురుషార్థమా' అనేవారు కూడా ఉన్నారు. అటువంటి వారికి కూడా ఉపయోగ పడాలంటే పై సలహా బాగుంటుందనుకుంటాను.

ఎస్. వి. ఎస్. మూర్తి (విశాఖ)

సందేహం

ట్రిక్ డిజైనులు, డాక్టర్ రాజా అను బొమ్మల సీరియల్ దేవిక గారు వేస్తున్నట్లుగా మీరు మీ పత్రికలో ప్రకటించినారు. ఈ ఇద్దరు దేవికలు ఒకరేనా ?

పి. పల్లయ్యలింగం (తణుకు)

ఒకరే

"మీ పత్రికలో ప్రచురిస్తున్న "డాక్టర్ రాజా" బొమ్మల కథ చాలా బాగుంది. వైద్య విద్యార్థులు మూడవ సంవత్సరము నుండే ఆస్పత్రులకు వెళ్ళుదురు. దేవికగారు కథానాయకుణ్ణి 4 వ సంవత్సర విద్యార్థి అని చెప్తూ, ఆస్పత్రిలో సర్జికల్ వార్డు తెలియక దారి తప్పినట్లు చిత్రించారు. ఇది చాలా అసంభవం. వారి ప్రేమాంకురమునకు వేరే మార్గము తోచలేదేమో."

ఎస్. సూర్యారావు (గుంటూరు)

చదువుల్రావు

'చదువుల్రావు' శీర్షికలో ఒక చిత్రములో చదువుల్రావుచేత "భారతములోని శాతవాహనుడి పేరు జ్ఞాపకం రాలేదని" చెప్పించినారు. కాని నాకు అది తప్పుగా తోస్తుంది. భారతములో శాతవాహనుడి పేరు ఎక్కడ వచ్చిందో చెప్తారా. లేక అది పొరబాటో తెలుప గోరుదును.

వి. శ్రీనివాసు (గూడూరు)

మీ సందేహము తీర్చలేము.

కుటుంబ నియంత్రణం

కుటుంబనియంత్రణం వ్యాసం చాలా బాగుంది. సంతాన నిరోధానికని ఔషధాలకు, ఇతర ఉపకరణాలకు వినియోగపరచే ఖర్చు, కాలము శస్త్ర చికిత్సకు వినియోగిస్తే చాల ఉపయోగము. అంతే కాకుండా 100% గ్యారంటీ కూడాను. ఈ వ్యాసంలో శస్త్రచికిత్స చేసుకున్నవాళ్ళ స్వంత అభిప్రాయాలు ప్రకటించడంవల్ల సామాన్యంగా అందరికీ కలిగే అనుమానాలు తొలగిపోతా యనుకుంటాను.

డా. ఎం. రామమూర్తి (విజయవాడ)

రైల్వే కూలీలు

సంఘంలో అట్టడుగున పడిపోయి, చరిత్రహీనులై ఉన్న రిక్షావాలా, రైల్వే కూలీల్లాంటి కూలి—కార్మికుల జీవితాలను ఆంధ్రపత్రిక పాఠకుల స్మరణకు తెస్తున్నందుకు సంతోషం.

అయితే కూలి కార్మికులకు వారివారి వృత్తుల్లో వారికి ఆసక్తి లేనట్లు, సంఘాలంటే వాళ్లకు ఉపేక్షాభావ మున్నట్లు చిత్రించటం మాత్రం సమంజసంగా లేదు. ప్రతి వూళ్ళోని రిక్షా కార్మికుల యూనియన్లు, రైల్వే కూలీల యూనియనుల అభివృద్ధి దీనికి సాక్ష్యం. నిజంగావే యూనియనులు నిరుపయోగమే అయ్యుంటే ఈనాటికి దేశంలో 25 లక్షల మంది కార్మికులు సంఘటితమయి ఉండేవారే కారు. గత నాలుగు దశాబ్దాలుగా సాంఘిక, ఆర్థిక సమస్యల పరిష్కారంలో కార్మిక సంఘాల పాత్ర విస్మరించరానిది.

మిల్లు కూలీ, బ్యాంకు క్లర్కు, గని కార్మికుల్ని, తంతి—తపాలా కార్మికుల, తదితర కార్మికుల జీవితానుభవాలను కూడా పాఠకుల కందజేయాలని కోరుతున్నాను.

కా. సర్వేశం (హైదరాబాద్)

కథలు

"పిచకువు" చదివి నా మనసు వశము తప్పినది. ఇంత త్వరలో తెరపడుతుం దనుకోలేదు.

వే. బాలనాగి (వై. టి. చెరువు)

* * *

శ్రీయుతులు "హవిన్", "ఆదివిష్ణు" సింగరాజ రామచంద్రమూర్తి, యీ కవిత్రయం "పిచకువు" అన్న కథను పూర్తి చేసి పాఠకులకు అందించినందుకు చాల సంతోషము. వీరి ముగ్గురి కలము శక్తి చూస్తే "రిలే రేస్" వలెను, అష్టావధానమువలెను, ఒకరు తరువాత ఒకరు ఏమాత్రము వ్యత్యాసము లేకుండా కోఆపరేటివ్ సిద్ధాంతాలపై ఆధారపడి నవ్యముగా నడిపించారని చెప్పొచ్చు. ఇంతకీ మొదట కొంత వ్రాసి తరువాత వానికి, తరువాత తను కొంత వ్రాసి మూడోవానికి యిచ్చి పూర్తిచేశారో ? లేక కలసి కూర్చొని, ఆలోచించి వ్రాశారో తెలీదు. "సహకార సంస్థలలో యిదొక సంస్థ" అని చెప్పొచ్చు.

పి. వి. చలపతిరావు (భిలై)

* * *

అరిగె రామారావు రచించిన "లచ్చిమి" అనే కథ బాగానే ఉంది గాని, నేను నా గదిలో కూర్చొని చదువుతూవుండగా మనసునకు ఏదో ఒక అనుమానంలా అనుపించింది. అదేమిటంటే ఒకవేళ అలాంటి సంఘటనలు నా జీవితంలోనైనా జరుగవచ్చునిపించింది.

పి. హెచ్. కృష్ణ (కవాడిగూడ)

* * *

పి. డి. ఎస్. రామయ్య రచించిన "చలమయ్య పెళ్లి" కథ చాలా రసవంతముగా ఉన్నది.

ఇమ్మానేని నాగేశ్వరరావు (బెంగుళూరు

* * *

'రంగధామ్' గారి కథ టైటిల్ మమ్మల్ని కూడా మోసపుచ్చింది. 'తానొకటి తలుస్తే .... ' పేరు చూసి కథ విషాదాంతం అవుతుం దనుకొన్నాము. కాని కథ ముగింపు చక్కిలిగింతలు పెట్టింది. గిరిజలా నిరాడంబరంగా ఉండే గ్రాడ్యుయేటు అమ్మాయిలు ఈ రోజుల్లో కథలలో, కావ్యాలలో మాత్రమే కనబడుతున్నారు! దైవాన్ని, వేదాంతాన్ని నమ్మినంత మాత్రాన కష్టాలు వచ్చి పడతాయంటే మేము నమ్మలేకుండా ఉన్నాము. ఆస్తికుల కన్నా నాస్తికులే ఎక్కువగా సుఖపడుతున్నారు!

బ్రహ్మచారి (బందరు)

★

నొప్పులను పోగొట్టుకొనుటకు

సారిడన్ వేసుకోండి







ఒకే బిళ్ల చాలును

ఒక బిళ్ల వెల 13 నయా పైసలు

సారిడన్ నొప్పులకు వెంటనే ఉపశమనము కలిగిస్తుంది. అది మూడు విధములుగా పని చేస్తుంది. నొప్పిని పోగొట్టుతుంది, సేదదేరుస్తుంది, నవోత్సాహము కలిగిస్తుంది. తలనొప్పి, ఒళ్లనొప్పి, పంటినొప్పి, జ్వరముగా ఉండుట, మామూలు అస్వస్థతలు మొదలగు వాటికి సారిడన్ వేసుకోండి. అది త్వరితముగా, నిరపాయముగా మరియు నిశ్చయముగా ఉపశమనము యిస్తుంది. పెద్దవారికి ఒక బిళ్ల పూర్తి మోతాదు. పిల్లలకు ¼ నుండి ½ బిళ్ల చాలును.

'రోష్' తయారు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్లాస్ లిమిటెడ్

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

ముఖచిత్రం :
దేవిక, [illegible] రావు

విషయానుక్రమణిక

శుక్రవారం · 29-12-61
ప్లవ సం॥ మార్గశీర్ష బ॥ సప్తమి
సంపుటము : 54 సంచిక : 17

స్థాపితము:
1908

*

ముఖ్యసంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

విడిప్రతి : 25 న. పై
సంవత్సర చందా : 13-0-0 రు.


*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెటివీధి. మద్రాసు-1

లోకంపోకడ



"సరే కానీ నీకు కమ్యూనిస్టువ! మరి నీ పుల మేమిటో చెప్పవేం?"


టికెట్లు దొరకని
కాంగ్రెసువాదులు
మరేమి దిగులు పడకండి! స్వతంత్ర పార్టీ మీకు టికెట్లు ఇస్తుంది.
కాంగ్రెసు మంత్రివర్గం మాంసంమీద అమ్మకం పన్ను విధిస్తోంది. కనుక మీ ఓటు కాంగ్రెసుకే.
కమ్యూనిస్టులు
స్వతంత్ర
జిల్లాలలో గాలం వేస్తే...
మద్రాసు కాంగ్రెసు
ఆంధ్ర కాంగ్రెసు

టిక్కెట్టువేటలో చేతిచమురు భాగోతం: సంప్రదాయాలబాధలేని అమాత్యశేఖరులు

శ్రీకృష్ణ



పోర్చుగీసు సైనికదళాలపై విజయం సాధించిన భారతీయ సైనికాధికారి మేజర్ జనరల్ కాండెత్. ఇప్పుడు గోవాలో సైనిక గవర్నరుగా వీరే నియుక్తులయ్యారు.

లోక్‌సభ కడసారి సమావేశం గతవారంలో సమాప్తమైంది. బహుశ్రుతములైన 'చైనీయుల దురాక్రమణలు', గోవా సమస్య ఈ సమావేశంలో ఇతర చర్చనీయాంశాలను మరుగుపరచాయి. భారత వైదేశికనీతినిగూర్చి, చైనీయుల దురాక్రమణలనుగూర్చి, గోవా సమస్యనుగూర్చి పార్లమెంటు ఉభయసభలలోను ఉపన్యాసాలు గుప్పించారు. ప్రతిసారి పార్లమెంటు సమావేశం ముగిసేలోగా అంతర్జాతీయ వ్యవహారాలమీద చర్చ జరగటం పరిపాటి అయింది. ఇది స్వాతంత్ర్యం లభించింది లగాయతూ వస్తున్న ఆనవాయితీ. అయితే రోజుకు రోజు ఆకాశాన్ని అంటుతున్న జీవన వ్యయాన్ని గూర్చిగాని, మధ్య తరగతి ప్రజల దురవస్థలను గూర్చిగాని, ముడి పదార్థాల కొరతవల్ల పరిశ్రమలకు కలుగుతున్న ఇబ్బందులను గూర్చిగాని చర్చించే సావకాశం మాత్రం ఉండటం లేదు. తమకు టిక్కెట్లు ఇవ్వవలసిన దాతలకు, ఎక్కడ ఆగ్రహం కలుగుతుందోననే భయంతో కాంగ్రెసు సభ్యులు అత్యంత జాగరూకతతో ప్రవర్తించారు. టిక్కెట్లు నిరాకరించడానికి సాకుగా చెప్పే పనులేవీ చెయ్యకుండా బుద్ధిమంతులుగా మసలుకున్నారు.

అంతర్జాతీయ సమావేశాలకని వచ్చే ప్రతినిధులతో అసలే కిటకిటలాడుతూవుండే ఢిల్లీకి, ఇప్పుడు గుంపులు గుంపులుగా కాంగ్రెసు అభ్యర్థులు, వారి అనుయాయులు వచ్చి పడుతున్నారు. అభ్యర్థుల నిర్ణయానికి జరుగుతున్న పరిశీలనపై కొన్ని వ్యాఖ్యాలు విన వస్తున్నాయి. అభ్యర్థులు ముందు తమకు పార్టీలో మద్దతు ఉన్నట్లు నిరూపించుకోవాలట. ఈ మద్దతు సంపాదించటంకోసం రు. 10 వేలకు పైగా వదిలించుకోవలసి వచ్చిందని ఒక అభ్యర్థి నాకు తెల్పారు!

అంటే గుర్రాన్ని పందెంలో నిలబెట్టేందుకే (గుర్రపు పందెముల పరిభాషలో చెబుతున్నందుకు మన్నించండి!) ఇంత చేతి చమురు అవుతోందన్న మాట. పందెంలో పాల్గొనేందుకు వచ్చిన గుర్రాన్ని కేంద్ర ఎన్నికల సంఘం పరీక్షించి యోగ్యతాపత్రం ఇవ్వాలికదా! ఈ యోగ్యతాపత్రం లభించిన తరువాతే అభ్యర్థి ఎన్నికలకు నిలవగలుగుతాడు.

కొన్ని సందర్భాలలో రాష్ట్ర కాంగ్రెసు సంఘాలను, ఆ యా నియోజక వర్గాలలోని పార్టీ అభిప్రాయాలను త్రోసిపుచ్చటం జరుగుతోంది. శ్రీయుతులు కృష్ణమీనన్, హుమయూన్ కబీర్, శ్రీమతి టి. సిన్హాగారల అభ్యర్థిత్వాలే ఇందుకు నిదర్శనం. వద్దుమొర్రో! అన్నా వినిపించుకోకుండా శ్రీమతి ఎన్. ఘోషిని పంజాబ్‌లో అభ్యర్థిగా నిల్పాలని నిశ్చయించారు!


ఈ సందర్భంలో కులకవగా కొట్టి పారెయ్యటానికి వీలుకాని విమర్శ కూడా ఒకటి వింటున్నాము. కాంగ్రెసు ప్రభుత్వం ఇప్పుడు మూడవసారిగా ఎన్నికలు జరుపబోతుంది. అయితే ఆ పార్టీ తన అభ్యర్థులుగా నిల్పుతున్న వారిస్థాయి మాత్రం ఏమాత్రం పెరగటంలేదు. ఈనాటికి కూడా, జైలుకు వెళ్ళిరావటమే అర్హతగా పరిగణిస్తున్నారుగాని, మేధా సంపదతో నిమిత్తంలేక పోతోంది. ప్రస్తుతం శ్రీ నెహ్రూ మంత్రివర్గంలోని సభ్యులు ఒక్కరొక్కరే మళ్ళీ అభ్యర్థులుగా ఎన్నికవుతున్నారు. 'యువకులు ముందుకు రావాల'ని శ్రీ నెహ్రూ ఎంతగా వాదిస్తున్నా, 1947 నుంచి వారితో కలిసిఉన్న జట్టే మళ్ళీ ప్రత్యక్షమవుతుంది. ఈ జట్టుకు నాయకులైన శ్రీయుతులు

62–వ పేజీ చూడండి



నాలుగు శతాబ్దాలుగా పోర్చుగీసు పాలకుల కబంధ హస్తాలలో చిక్కుపడిన గోవాకు గతవారంలో భారత సైనికదళాలు విమోచన కలిగించాయి.


వాడిన
పూలు
వికసించాయి



కోదండరావుగారికి సంతోషం వచ్చినా, కారం వచ్చినా, పట్టలేరు. అది వెంటనే గట్టుతెగిన ప్రవాహంలా పైకి ప్రవహించవలసిందే. ప్రొద్దున్న లేచి స్నానం, జపం, కాఫీ తాగడం అయ్యాక ఒక పది నిముషాలు ఓపిక పట్టారు, బలరాం గది తలుపు తెరుస్తాడేమో అని. అప్పటికే ఏడున్నర అయింది.

ఇటూ, అటూ కొద్దిసేపు పచారుచేసి, మరి ఆగలేక వెళ్ళి బలరాం గదితలుపు తట్టారు. అప్పుడే, బలవంతంగా—మూసుకుపోతున్న కళ్ళను—తెరుస్తూ మంచంమీదనుంచి లేస్తున్న బలరాం, గాభరాగా తలుపుతెరిచాడు. కోదండరావుగారు లోపలికి వస్తూ, "ఏమిటోయ్ ఇంకా లేవలేదూ ? నీ ఆఫీసు పది గంటలకే కదా ? రోజూ తెల్లారే సరికి లేచేవాడివి కదా, రాత్రి నాటకంమహాత్యం ఏమిటది ?" అన్నారు నవ్వుతూ.

"అవునండి. రాత్రి .... నాటకం .... వేశామూ" అని అంటూ కళ్ళు నులుముకొని, అలమారులో ఉన్న పళ్ళపొడిపొట్లాం తీశాడు.

"చాలా బావుందోయ్, నాటకం. నీ పోర్షను చాలా అద్భుతంగా ఉంది. నువ్వు ఇంత బాగా పాడ్తావని తెలియనే తెలియదూ. నీదీ, రాజ్యలక్ష్మి పోర్షనూ చాలా బాగా పోషించారు. నేను ఎప్పుడూ నువ్వు నటించడం చూడలేదు. ఇదే మొదటిసారా ?"

"అవునండి."

"చాలా బాగుంది. నాకు నాటకాలంటే చాలా సరదా. రాజ్యలక్ష్మి నాటకకళాసమితిలో నేనూ ఒక మెంబర్నే. ప్రతి నెలా వాళ్ళు వేసే నాటకానికి విధిగా హాజరవుతాను. ఇన్నాళ్ళూ వేసే హీరో కన్నా నీ నటన చాలా బావుంది. నువ్వు అభివృద్ధిలోకొస్తావు. అందులో రాజ్యలక్ష్మి శిక్షణ అంటే వేరే చెప్పాలా ! నిన్న రాత్రి నాటకం చూసిన దగ్గర్నుంచీ, నిన్ను అభినందించాలని అనుకున్నాను. అసలు గ్రీన్ రూములోకే వద్దామనుకున్నాను. కానీ, అప్పటికే చాలా ఆలస్యమైంది. ఎలాగా ఇంటికి వస్తావుకదా అని వచ్చేశాను. నువ్వు రాత్రి రెండు గంటలదాకా రాలేదు. తరువాత పడుకున్నాను. నువ్వెప్పుడొచ్చావో నాకు తెలియదు."

"నేను వచ్చేటప్పటికి నాలుగు గంట లయిందండి. ఆ సీన్లూ, డ్రెస్సులూ అన్నీ జాగ్రత్తగా పెట్టెలలో సర్ది, ఎక్కడి వక్కడ వుంచితేగాని ఆవిడ ఒప్పుకోదు. అందుకని ఆలస్యమైంది."

"అలాగా. సరే కానీ. స్నానం అదీ కానిచ్చి వంట ప్రారంభించు. నేను అలా వెళ్తా" అని కోదండరావుగారు బలరాం గదిలోంచి బయటికి వచ్చి తన హాలులోకి వెళ్ళి, బట్టలు మార్చుకొని బయటికి వెళ్ళారు.

బలరాం మొహం కడుక్కొని, స్నానానికి బయల్దేరాడు. అతను స్నానం చెయ్యడానికి పెరట్లో కొళాయి దగ్గరకు వెళ్ళాలి. బలరాం ఆ ఇంట్లో ముందు గది అద్దెకు తీసుకొని మూడునెలలు అయింది. అతను సాధారణంగా తెల్లవారుఝామున అయిదింటికి లేచి స్నానం చేస్తాడు. తరువాత సంధ్య వార్చుకొని, కాఫీ త్రాగి, వంట ప్రారంభిస్తాడు. అతనికి చాలా చాదస్తం ఉంది. వంట మడిగా చేసుకుంటాడు.

౬౮-వ పేజీ చూడండి

ఈ వారం సినీ విహారం

మధుమూర్తి

అన్నపూర్ణాసంస్థకే సర్వహక్కులు

ఆ రంగారు వన్నెకాడు ఏదో అమ్మాయి వలపులవలలో పడి మోసపోయేవాడేమో అనుకుని ఆ నర్తకి అతనిని వశ్యించటానికి ఆటను, పాటను రంజుగా చేయటం ప్రారంభించింది ఆ గానా బజానాకు హాజరైన విలాసపురుషులంతా ఆమె

కొంపర్నాయిక్, నాట్యభంగిమలతో ముందుకు సాగుతున్నారు కాని, ఆ అమ్మాయి అజయ్ మాత్రం తన మనసులోని చింతాసంతమును తీర్చుకోలేక పోతున్నాడు. "నవ్వాలి, నవ్వాలి, నీ నవ్వులు నాకే కావాలి" అని హుషారుగా ఆమె చేస్తున్న నాట్యం అతనిలో ఎటువంటి మార్పును కలిగించలేక పోతున్నది. ఇది అన్నపూర్ణా చిత్రం "ఇద్దరు మిత్రులు"కు చెందిన సన్నివేశం

అజయ్ పాత్రనుంచి నాగేశ్వరరావు బైట పడిన వెంటనే 'అతనిని' చిత్ర నిర్మాత మధుసూదనరావుకి ప ర చ యం చే శా ను "వేడివేడి కార్డును అందిస్తాం రండి" అన్నారు సెట్‌పై చక్కగా కనబడుతున్న కవి దాశరథి, సంగీత దర్శకుడు రాజేశ్వరరావుని స్మైలుతో మరీ అందిస్తున్నట్లు

మనోజ్ఞమైన సాహిత్య సంగీతాలను, నర్తకి జ్యోతి జింగ్ జింగ్‌లను, ఆమెకు హిరాలాల్ అందిస్తున్న సరసమైన విన్యాసాలవనందును కామెరామన్ సెల్వరాజ్‌కు, దర్శకుడు ఆదుర్తి సుబ్బారావుకే వదిలి ఫ్లోర్ బైటకు ఆతురతతో వచ్చాను

కుర్చీలో కూర్చుంటూ "ఇకనుంచి ఏడాదికి నాలుగు చిత్రాల్లోనే నటిస్తాను ఆ నాలుగు

చిత్రాలకే నేను అన్నపూర్ణాసంస్థతో అగ్రిమెంట్ వ్రాశాను" అని నాగేశ్వరరావు నాతో అనగానే మరోసారి ఆశ్చర్యపడ్డాను ఇంతవరకూ ఏడాదికి ఆరుచిత్రాలలోనే నటించటానికి అంగీకరిస్తున్న ఆయన ఇప్పుడు అవలంబించనున్న కొత్త పద్ధతికి నేను మరింతగా విస్తుపోవడమే జరిగింది

"అన్నపూర్ణాసంస్థ ఏటేటా రెండేసి చిత్రాలను మాత్రమే నిర్మించదలచుకున్నట్లుంది . మరి ?" అని ప్రశ్నించాను నాగేశ్వరరావుని.

"మిగిలిన రెండుచిత్రాలకు ఇతరనిర్మాతలకు నన్ను అన్నపూర్ణావారే "లెన్డ్" చేయవచ్చు, లేదా నాలుగు చిత్రాలు తీయాల్సి వస్తే వారే నాలుగు ఏటేటా అందించాల్సి ఉంటుంది అది అగ్రిమెంట్ నిబంధన" అన్నారు నాగేశ్వరరావు.



జగపతివారి 'ఆరాధన'లో నాగేశ్వరరావు, సావిత్రి

అన్నపూర్ణా సంస్థ చిత్ర నిర్మాణపథకాన్ని అనుసరించి నాగేశ్వరరావును బుక్ చేయదలుచుకున్న ఇతర చిత్రనిర్మాతల సంఖ్యను నిర్మాత మధుసూధనరావు నిర్ణయిస్తారన్నమాట ఇతర నిర్మాతలచిత్రగాధ, అందులో నాగేశ్వరరావుకి వారం దివ్వబోయే పాత్ర బాగోగులను మధుసూదనరావు పరిశీలించి, అవి బాగున్నట్లయితే ఆయన నాగేశ్వరరావు సలహా సంప్రదింపులతో ఇతర నిర్మాతలకు తమ హీరోను "లెన్డ్" చేయటానికి అంగీకరిస్తారు ఇతర చిత్రనిర్మాతలు నాగేశ్వరరావు హీరోపాత్ర నిర్వహణకు ఇవ్వవలసిన సొమ్మును అన్నపూర్ణా సంస్థకే చెల్లించాలి

"ఈ ఒడంబడిక ఎప్పటినుంచి అమలులోనికి వస్తుంది ?" అని ప్రశ్నించాను హీరో నాగేశ్వరరావుని

"ఈ క్షణం నుంచే "

"ఇంతకు పూర్వం మీరు అగ్రిమెంట్ చేసిన చిత్రాలకు ఈ నిబంధన వర్తించదన్నమాట "

"అంతే !"

ఈ కొత్త ఏర్పాటు చలనచిత్ర రంగంలో కొంత కొత్త సంచలనాన్ని కలిగిస్తుం దనుకుంటాను ప్రస్తుతం హీరో నాగేశ్వరరావు నటిస్తున్న చిత్రాల జాబితా, నటించటానికి అంగీకరించిన చిత్రాలజాబితా ఇదిగో :

49-వ పేజీ చూడండి



మయూరి ప్రొడక్షన్స్ వారి 'ప్రాణస్నేహితులు'లో హరనాథ్.

భవిష్యత్ ముఖ్యమంత్రి ఎవరన్నదే ప్రస్తుత సమస్య!

తిరుపతి విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మె ఉచితానుచితాలు

కౌండిన్య

రాష్ట్ర శాసనసభలో 70 స్థానాలు, లోక్ సభలో 9 స్థానాలు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్య గారల అభ్యంతరాలవల్ల, కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు కాకుండా ఇంకా అలాగే ఉన్నవి. క్రిందటిసారి కేంద్ర ఎన్నికలసంఘం ఆంధ్ర జాబితా పరిశీలించినప్పుడు, ఈ అభ్యంతరాలను నాయకత్రయమైన బ్రహ్మానందరెడ్డి, పళ్లంరాజు, అల్లూరి గారలు, ముఖ్యమంత్రి సంజీవయ్య కలిసి చర్చించి పరిష్కరించుకోవాలని ఆదేశించింది. ఆ ప్రకారం వారు హైదరాబాదులో ఒకటి రెండు దఫాలు సమావేశమై కొంత సమాలోచనలు చేశారు కాని, సమాధానపడలేక పోయారు. ఇది ఇక్కడ తేలదు; తేల్చవలసింది అధిష్ఠానవర్గమే నన్న ఉద్దేశ్యంతో ఈనెల మూడోవారంలో ఢిల్లీ వెళ్లి మూడు నాలుగు రోజులున్నా లాభంలేక పోయింది. అధిష్ఠానవర్గం ఈ విషయం చర్చించనే లేదు; అంతా తిరిగి హైదరాబాదు వచ్చేశారు. అభ్యంతరాలున్న ఈ స్థానాల విషయం ఇప్పట్లో తేలదని, నామినేషన్లు వేసే గడువు దాకా ఇట్లాగే తర్జన భర్జన అవుతుందని కాంగ్రెస్ అధ్యక్షులు మొన్న మద్రాసులో బయట పెట్టడంతో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉన్నదో ఊహించవచ్చు.

శ్రీయుతులు సంజీవరెడ్డి, సంజీవయ్యగారలలో ఏ ఒక్కరైనా తమ పట్టుదల కొంత సడలించుకుని ఉంటే, జాబితా పూర్తిగా తేలిపోయేదే. కాని ఉభయులకు అధిష్ఠాన వర్గంలో నాయకుల మద్దతు ఇంచుమించు సరిసమానంగా ఉండటంతో, ఒక అడుగు వెనక్కు వేయవలసినఅవసరం ఎవరికీ కన్పించలేదు. అదిగాక ఇది కేవలం అభ్యర్థుల యోగ్యతా యోగ్యతలకు సంబంధించినదే అయినట్లయితే, ఏదోరకంగా పరిష్కారం కుదిరి ఉండేది. అలా కాక, ఈ అభ్యంతరాలకు, ఈ అభ్యంతరాలు లేవదీసిన నాయకుల భవిష్యత్తుకు ముడిపడి ఉండటంచేత, వ్యవహారం క్లిష్టంగా పరిణమించింది.

ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి ఎవరు అన్న సమస్య అధిష్ఠానవర్గం దృష్టిలో ఇప్పుడే ఉత్పన్నమైనట్లు కన్పిస్తోంది. ముందు అది తేల్చుకుంటే శాసనసభకు సంబంధించిన ఈ మిగతా 70 స్థానాల విషయం, భవిష్యత్ ముఖ్యమంత్రికి అనుకూలంగా ఉండేట్లు పరిష్కరించుకోవచ్చునన్న అభిప్రాయంతో ఉన్నట్లుగా ఉంది. ముఖ్యమంత్రి ఎవరు అన్నదే ప్రస్తుత ప్రశ్న. శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెస్ అధ్యక్ష పదవి విరమించడం ఖాయం. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగాఉన్న వ్యక్తిని, కాంగ్రెస్ అధ్యక్షపదవి కోసం రప్పించినప్పుడు, అది పూర్తి అయి వెళ్లిపోయే సందర్భంలో, ఆ వ్యక్తికి అర్హమైన స్థానం చూపించడం తమ కర్తవ్యంగా అధిష్ఠానవర్గం భావించడం సహజం. అది ఎటువంటి పదవి. కేంద్రంలో మంత్రిత్వం, లేదా తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి. ఇప్పటికే కేంద్రంలో నలుగురు ఆంధ్రులు సహాయ మంత్రులుగా ఉన్నారు. మరొక ఆంధ్రునికి అవకాశ మిస్తారా, ఇచ్చినా సంజీవరెడ్డి సహాయ మంత్రిత్వం స్వీకరిస్తారా ? అలా కాకపోతే కాబినెట్ హోదా యిస్తారా. ఇవేవీ ఇదమిత్థమని ఎవరూ చెప్పలేరు. అదిగాక ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి తనకు తానైనా కేంద్రంలో మంత్రిపదవి నాశించడం అరుదు. కనుక ఏదో విధంగా తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష శ్రీ సంజీవరెడ్డికి ఉండటం సహజం.

అయితే సంజీవరెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా రావడానికి అనుకూలమైన వాతావరణం ఇప్పుడేర్పడిందా అంటే అదేమీ కన్పించదు. కాంగ్రెస్ అధ్యక్షపదవి స్వీకరించడానికి వెళ్లేముందు, బ్రహ్మానందరెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రయత్నించి విఫలమైనప్పటి పరిస్థితే ఇప్పుడు ఉంది. ఈమధ్య అల్లూరి, పళ్లంరాజు గారలు, సంజీవరెడ్డిగారికి సన్నిహితులైనా రనుకున్నా, ఆయన ముఖ్యమంత్రి అవడానికి ఒప్పుకునేటంత సాన్నిహిత్యం ఏర్పడిందా అన్నది అనుమానాస్పదం. పరిస్థితి ప్రతికూలంగా ఉన్నా సరే తన బలాన్ని పరీక్షించుకొంటానని శ్రీ రెడ్డి పట్టుబడితే వర్గ కలహాల ప్రకోపాన్ని ప్రోత్సహించడానికి అధిష్ఠానవర్గం ఒప్పుకుంటుందా ? ఏమైనా ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిని, ఆ పదవినుండి తప్పుకోమని కోరడానికి తగిన కారణం కన్పించాలిగదా ?

కాబట్టి, ఈ సమస్య ముందు పరిష్కారమైతే గాని అభ్యంతరకరమైన స్థానాల సంగతి తేలదు. ఈ సారి నాయకులు మళ్లీ ఢిల్లీ వెళ్లినప్పుడు ఏమవుతుందో చూడాలి. అన్ని రాష్ట్రాలకన్నా ముందు పంపిన, ఆంధ్రప్రదేశ్ జాబితా అన్ని రాష్ట్రాలకన్నా ఆఖరున ఆమోదింపబడటం కొంత ఆశ్చర్యంగానే ఉంది.

* * *

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ కళాశాలల విద్యార్థులు, పరీక్షల పద్ధతికి, పాఠ్యాంశాలకు నిరసన తెలుపుతూ, తమ సాధక బాధకాలనివృత్తి కోసం వారం పది రోజులుగా సమ్మె సాగిస్తున్నారు. ఇది ఇంతవరకు ప్రశాంతంగా సాగటం విద్యార్థుల సహనశీలతకు, వారి క్రమశిక్షణకు నిదర్శనమనే చెప్పాలి.

విద్యార్థుల కోర్కెలలో ప్రధానమైనవి— (1) విశ్వవిద్యాలయ పరీక్షలు రోజుకు ఒక్కటి మాత్రమే జరపాలి. (2) గ్రూపులో విడివిడిగా ఉత్తీర్ణులయ్యే అవకాశం ఉండాలి. (3) పి. యు. సి. విద్యార్థులకు హ్యూమన్ ఎచీవ్మెంటు అనే పాఠ్యాంశం తీసివేయాలి. (4) గ్రేడుల పద్ధతి తొలగించి మార్కుల పద్ధతి ప్రవేశపెట్టాలి. (5) మూడేళ్ల డిగ్రీ కోర్సులో అన్ని గ్రూపు సబ్జెక్టులు సంవత్సరం చివర ఒకేసారి ప్యాసు కావాలని కాక కొన్ని మొదటి సంవత్సరం పరీక్షాంశాలుగా ఉంచాలి. (6) మూడేళ్ల డిగ్రీకోర్సులో 'జనరల్ ఎడ్యుకేషన్' అనే అంశాన్ని తీసివేయాలి. లేదా అనుబంధ కళాశాలల విద్యార్థులతోపాటు యూనివర్శిటీ కళాశాలల విద్యార్థులకు కూడా దీనిని విధిగా ఉంచాలి. (7) మాతృభాషలో విద్యాబోధనకు చర్య తీసుకోవాలి.

స్థూలంగా చూస్తే ఈ కోర్కెలు అంత సమంజసంగా కన్పించక పోయినా వీటిల్లో కొన్నింటికి విశ్వవిద్యాలయాధికారులు ఒప్పుకున్నందువల్ల వచ్చే నష్టం ఏమీ ఉండదు. రోజుకు రెండు పరీక్షలు జరపడమన్నది కొత్తగాదు. పూర్వం బి. ఏ, ఇంటర్, ఎస్. ఎస్. ఎల్. సి. మొదలైన వాటిల్లో ఇలాగే జరిపేవారు. ఇప్పుడు కొన్ని చోట్ల అమలులో ఉన్నవి. అయినా విద్యార్థులకు అనవసరమైన శారీరక మానసిక శ్రమ తప్పించడానికి ఈ పద్ధతి రద్దు చేసినా తప్పులేదు. గ్రూపులలో విడివిడిగా ఉత్తీర్ణులయ్యే అవకాశం కూడా కల్పించవచ్చు. బి. ఎస్ సి. లో ఇలాంటి అవకాశం ఉన్నదిగదా. అలాగే గ్రేడ్ల పద్ధతి

53-వ పేజీ చూడండి

మెక్లీన్స్


పళ్లను అతితెల్లగాజేయును అని ఋజువు చూచుకోండి


1 దానిని తడమండి:

జిగటగా అంటుచున్న పొర తగులు చున్నదా? సహజ తెలుపును అది దాచివేయుచున్నది. ఇప్పుడు బ్రష్‌తో తోమండి. మెక్లీన్స్ ఆపొరను ఎట్లు పూర్తిగా తొలిగించి వేయుచున్నదో చూడండి.

2 దానిని రుచి చూడండి:


మీరు సరిగ్గా చవిచూచునట్టి జలదరించే పరిశుభ్రత గల రుచి, మెక్లీన్స్‌లో వున్న మూడు చురుకైన పదార్థములు పని చేయుచున్న పనుటకు నిదర్శనం ... మీ పళ్లను భద్ర పరచు చున్నవి, కాపాడుచున్నవి, తెల్లగా జేయుచున్నవి.





3 దానిని చూడండి:

మీ చిరునవ్వుం తెలుపును చూచుటలో మీ కళ్లే మిరిమిట్లు గొలుపును! మెక్లీన్స్ టూత్‌పేస్టు మీ పళ్లను ఇంతకు ముందుకంటె ఎక్కువ అతి తెల్లగా జేయును. దీనిని మీరే ఋజువు చూచు కోండి!



తెల్లదైనా లేక క్లోరోఫిల్‌తో గూడినదైనా నేడే మెక్లీన్స్‌ను వాడనారంభించండి, ఇప్పుడు ధారాళంగా లభించుచున్నది

MTP/UP/4/61-TEL

హరి వంశము

హారీత శివశర్మ

సాందీపనిపర్వం - 41

సాందీపనియు, మహానందుడు బయలుదేరి పోగా ఆచార్యాణి అప్రతిభురాలై పోయినది. ఆమెలో చైతన్యమున్నదా! ఉన్నదివలెనే నున్నది. కాని అది యేమి ఉండుట? ఆమె లేచును. వాకిటిలోనికి పోవును. వాకిట వర్షము కుండలతో క్రుమ్మరించి నట్లు పడుచున్నది. మరల ఆమె లోపలకు వచ్చును. కూర్చుండును. అంతలో నిలుచుండును. మరల గుమ్మముదాక పోవును. మరల తిరిగి వచ్చును. "మరదలా! బిడ్డలతో నా స్వామి సుఖముగా ఇల్లు చేరునా!" అనును. 'నేను ఎంతటి పాపిష్టిదానను. బిడ్డలనేమో అట్లు అడవులకు పంపించితిని. భర్త నేమో ఇట్లు పంపించితిని. మహానందుడును వెళ్లి నాడు. నేను ఏమి చేసితిని' అని తనలోతాను వాపోవును. ఇప్పు డామె దుఃఖమునకు అంతు లేదు. బయట వర్షమునకు పృథివివలె నామెయు నంతత అశ్రుధారావర్షముచేత సిక్తమై పోవు చున్నది. బయట గాలులు ఆశ్రమములోని చెట్లను దూసికొనిపోవుచు ఈలలు వేయుచో నామె హఠా త్తాడితయైనట్లు మూల్గుచున్నది. భయపడు చున్నది. ఇది వర్షమా! ఇవి గాలులా! ఏవో మహా సర్పములు ఆకసముల చిల్లులుపడగా చల్లనై ఊడిపడి పూత్కారము చేయుచున్నవివలె అంతయు అవభాసించుచున్నది. ఆకసమున మెరుపులు మెరయుచో సర్పఫణస్థరత్నములు మెరయుచున్నట్లు లున్నది. ఆచార్యాణి హఠాత్తుగా "మరదలా! ఈ సర్పములు నన్ను కాటు వేయ రాదు!" అన్నది.

మహానందుని భార్య ఆచార్యాణి ఆ స్థితిని చూచి భయపడినది. ఉన్మాదమేమైన పుట్టుచున్నదా! అనుకొన్నది. "వదినా! మీరు అనవసరముగా భయపడుచున్నారు అన్నగారు బయలుదేరగా, పరమశివుడు బయలుదేరినట్లు. ఆయనను ఈ వర్షమేమిచేయును. ఆయనయు, శిష్యులును సుఖముగా నాశ్రమమునకు వత్తురు. మీరు అనవసరముగా భయపడుచున్నారు" అన్నది.

ఆచార్యాణికి ఆమె ఆ మాటలు విన్పించలేదు. ఆమె ఇప్పుడేమో ఆలోచించుచున్నది. తాను భర్తతోగూడ ప్రభాసతీర్థమునకు పోయినది. ఆ తీర్థమున మొసళ్లు లుండినవని అందరు అన్నారు. తిమింగలము లున్నవన్నారు. భర్తయు, తానును, కుమారుడును తీర్థమాడవలసియున్నది. భర్త "దీక్షితాయణి! తీర్థమును చూచినాము. స్నానము వద్దు. జనము ఏమో అనుచున్నారు. పోవుదము" అనినాడు. ఇంతదూరము వచ్చి తీర్థమాడకయెట్లు? స్నానము చేసియే పోదము. కుఱ్ఱవానిని గూడ స్నానమాడించి తీసుకొని పోవుదము" అన్నది తాను. భర్త మాటాడలేదు. విచారముగా 'సరే—నీ యిష్టం' మన్నాడు. ఆ మాటలలోని విచారమును ఆమె కని పెట్టలేకపోయినది. భార్యయు, భర్తయు, కుమారుడును తీర్థములో క్రుంకిరి. బిడ్డ కనుపించ లేదు. చూడగా అంత దూరమున నుగ్రగ్రాహ మొండు కాననైనది. భార్య వలవల ఏడ్చినది. గుండె బాదుకున్నది. భర్త దుఃఖమును విషమును పరమశివుడువలె మ్రింగినాడు. అప్పటికి ఇన్ని నాళ్లకు రాచబిడ్డలు రాగా తన ఆ దుఃఖము పోయి నది. ఇప్పు డా బిడ్డ లేమైరి? నా స్వామి ఏమై నాడు! ఆచార్యాణి బిగ్గరగా నన్నది. "పరమశివ! నన్ను ఎందుకు జన్మ ఎత్తించినావు. అప్పుడు ఆ బిడ్డను మ్రింగితిని. ఇప్పుడు ఈ బిడ్డలను మ్రింగుచున్నాను. స్వామి! స్వామి! నేను ఏమి జన్మ ఎత్తినాను."

తాను మరిచిపోతి ననుకున్న పుత్రదుఃఖ మిప్పుడు సహస్రప్రవాహములుగా నామెలో ప్రవహించినది ఆమె నిల్వలేకపోయినది.

"మరదలా! నేనుకు పోవుచున్నాను" అన్నది.

మహానందుని భార్యకు భయమైనది వామాక్షి కంటికీ మంటికి ఒక్కటిగా నేడ్చుచున్నది ఆశ్రమ హరిణము దుఃఖమే రూపమై అటు తిరుగలేక ఇటు, ఇటు తిరుగలేక అటు, గుడుసుళ్లుగా తిరుగుచున్నది వారి దుఃఖమునకువలెనే బయట వర్షమును బాఢమై పడుచున్నది. వారి ఊర్పులను పోలి గాలి వీచుచున్నది. వారి శరీరములనుపోలి ఆశ్రమస్థ తరువులు కదలాడి పోవుచున్నవి. వారి ఆశలను పోలి తటిల్లతలు ఆకసమున తళుక్కుమను చున్నవి. అంతలో దుఃఖము, అంతలో నిరాశ, అంతలో ఆశ; వారి స్థితి ఇట్టిదని వర్ణించరానిదిగా నున్నది.

"మరదలా! నేను పోవుచున్నాను" అని ఆచార్యాణి మరల అన్నది.

"వదినే! ఎచ్చటకు పోదువమ్మా!" అన్నది మహానందుని భార్య!

ఆచార్యాణి కన్నులింతలుగా చూచినది. వామాక్షి 'అమ్మా!' అని అరచి మూర్ఛకూలినది. మహానందుని భార్య భయముతో కొట్టుకొనిపోవు చున్నది.


"ఎక్కడికా! ప్రభాసతీర్థమునకు. నా జీవితమున రెండు ప్రభాస తీర్థములు. ఒకటి అప్పుడు. రెండు ఇప్పుడు ఆయన వెళ్లినారు. పిల్లలు వెళ్లినారు. నేనును వెళ్లెదను" అన్నది ఆచార్యాణి.

మహానందుని భార్య ఆమెను పట్టుకొన్నది. ఆమె ఆగలేదు. అపుటకు ఆమె చాలలేదు. ఆచార్యాణి ఇంటిలోనుండి బయటకు వచ్చినది. మహానందుని భార్యయు వచ్చినది. ఆమెకు అప్పుడు వామాక్షి అట్టులైనదని లేదు. ఆచార్యాణి ఏమగు నన్నదియే పట్టినది. బయట వర్షము గులకరాళ్లు కురియుచున్నట్లు పడుచున్నది. గాలియు వేగముగ వీచుచున్నది. చెట్లు ఆ గాలికి కదలాడిపోవుచు, బాధతో మూలుగుచున్నట్లు ధ్వనులుచేయు చున్నవి. దుఃఖముయొక్క ఆకారమువలె చీకటి అలుముకొని యున్నది. అంతలో ఒక ఉరుము ఉరిసినది. ఎచ్చటనో పిడుగుపడినది. ఆకాశము మెరుపులచేత నంతలో కాంతివంతమై, అంతలో అంతరించిపోయినది ఆచార్యాణి ఆశ్రమమున పిచ్చిదివలె క్రుమ్మరుచున్నది ఏమియో మాటలాడుచున్నది. 'ఇదిగో ఇచ్చట నా తండ్రిని మొదట చూచినాను. ఇక్కడ దుఃఖమును మ్రింగినాను. ఇక్కడ బట్టలు కట్టనిచ్చినాను. నా తండ్రి ఇచ్చట పాఠములు సహాధ్యాయులతో వల్లెవేసినాడు. ఇచ్చట నన్ను యశోదే? అని పల్కరించినాడు. ఆ తండ్రిని నేను ఏమిచేసినాను! స్వామి! ఏమిచేసినాను" ఆమె మాట లేమో మహానందుని భార్య కర్థమగుటలేదు. ఆమె ఆమెను వెన్నంటి వదలుటలేదు. తాను ఆమెను పట్టుకొని ఆపలేదు. ఈ వర్షము తాను ఆపగలదా! అట్టులే తాను ఆచార్యాణి దుఃఖమునుగూడ ఆపలేదు. ఆచార్యాణి ఇప్పుడు నిజముగా ఉన్మాదినివలె నైపోయినది. మహానందునిభార్య కేడుపు వచ్చినది. ఆమెమనస్సులో నేమో ధైర్యము చెడలేదు ఈ వర్షము బిడ్డల నేమియు చేయదని ఆమె ధైర్యము. ఆ ధైర్యము ఆచార్యాణి కేల లేకపోవలెను? అంతలో నాకాశము మరల మెరసినది. ఆచార్యాణి అన్నది: 'ఈ ఆకాశము నాతండ్రి నవ్వువలె మెరసినది. మరల ఆ నవ్వును చూతునా! ఓసి! దేవకి! నీవు తండ్రిని కన్నతల్లివి. నీకు దుఃఖముతప్పలేదు. ఓసి! యశోద! నీవు తండ్రినిపెంచినతల్లివి నీకు దుఃఖము తప్పలేదు. మరి నేను! నేను గురువుపత్ని నగుటచేత తల్లిని. నాకును దుఃఖము తప్పలేదు తండ్రి! మమ్ము లను ఏమిజన్మ మెత్తించినావు. నీవు నిల్చినచోట అంతయు నానందమే అనుకొనినాను. నీవు రాగా నాకు అన్ని దుఃఖములును పోయినవి. నీవే నాబిడ్డ వను కొన్నాను. తండ్రి! నన్ను ఏమి చేసినావు! నిన్ను అడవులకు అపర్తువులో పంపినానన్న అపఖ్రథను మిగిల్చినావు."

అంతలో ఆమె హఠాత్తుగా ఆగిపోయినది. మహానందుని భార్యయు ఆగినది ఆచార్యాణి ఎవరినో చూచుచున్నట్లు నిల్చున్నది 'నా తండ్రి! వచ్చినావా! ఆచార్యులు అగుపించినారా! ముందు నిన్ను పంపినారా! నా అనుగు కూన! నిన్ను ఎంత బాధపెట్టినానురా! రా తండ్రి! రా!' అన్నది. అంతలో మరల నాకాశము మెరసినది. అచ్చట చెట్లుతప్ప నేమియు లేవు. ఆమె హతాశ యైనది. అంతలో వర్షము మరియు రెచ్చిపోయినది. ఆకాశము భీకరముగా నురుములతో మొరసినది. జగత్తు సర్వము ఔర్వాగ్ని లేచిన సముద్రము వలె అవభాసించినది. "అయ్యో! తిమింగలము అయ్యో! నా తండ్రి!" అని ఆమె కుప్ప కూలిపోయినది. మహానందునిభార్య కేమియు తోచలేదు తా నిప్పుడేమి చేయవలెను. ఆమె ఆచార్యాణిని నెమ్మదిగా

52-వ పేజీ చూడండి

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రకటనలు
మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి



చదువుల్రావు


హాయ్ మన క్లాస్ మేట్ సురేఖ కూడా సినిమాకి వచ్చిందే నేను కూడా టికెట్ మార్చుకుని ఆ అమ్మాయి ప్రక్కన కూర్చో-వాలి
వెంటనే రిజర్వడ్ టికెట్ కి మార్చుకుని—
ఆ అమ్మాయి ప్రక్కకి వచ్చి కూర్చుని
హల్లో
ఒసే అమ్మడూ నువ్వు ఇక్కడ ఉన్నావుటే?
కూర్చోండి
అడ్డలెండి
అబ్బబ్బ ఉక్క పోసి చచ్చిపోతున్నాను నువ్వు కాస్త ఆ చివరి కుర్చీలో కూర్చోవే తల్లీ, నేను ఈ ఫేను క్రింద కూర్చుంటాను.
ఇక్కడ ఫేనుందిగా, నా సీట్లో తప్పకుండా కూర్చోండి బామ్మగారు
నా బంగారు తల్లే
సత్యమూర్తి



చుట్టూ సముద్రంలా ఆవరించుకున్న నిశ్శబ్దాన్ని చీల్చివేస్తూ, గోడగడియారం పదిగంటలు కొట్టింది. ఆకాశంలో మెరిసిపోతున్న నక్షత్రాలవంక చూస్తూ, ఆలోచనాసముద్రంలో మునిగివున్న నరహరి వులిక్కిపడి లోపలికి తిరిగాడు. లోపల మంచంమీద గోపీ ప్రశాంతంగా నిద్రపోతున్నాడు. నరహరి లోపలికివచ్చి మంచంమీద గోపీ ప్రక్కనే కూర్చున్నాడు. తెరిచివున్న కిటికీలోనుండి లోపలికి పడుతున్న చంద్రకిరణాలు గోపీ మొహాన్ని వెలిగిస్తున్నాయి. వాడి పెదవులమీద చిరునవ్వు లీలగా చిందులు త్రొక్కుతోంది.

నరహరి "వీడొక్కడైనా నాకు దక్కుతాడా?" అనుకున్నాడు. తొమ్మిదిసంవత్సరాలముందు ఈ ప్రశ్న అతడిని కలవరపెట్టింది. 'ఈ తొమ్మిది సంవత్సరాలూ తన సంరక్షణలో ఆరోగ్యంగా, సంతోషంగా గోపీ పెరుగుతూండడంవల్ల ఆ ప్రశ్న మనస్సులో అట్టడుగున పడిపోయింది. ఇప్పుడు, మళ్లీ యిన్నాళ్లకు ఆ ప్రశ్నే తన్ను కలవరపెడుతున్నది'....నరహరి తల పైకెత్తాడు. నరహరిదృష్టి గోడ గడియారాని కెదురుగా గుమ్మానికి కట్టిన తనతలిదండ్రుల పటంమీద పడింది. వారివంకే చూస్తూ వుండిపోయాడు. ఆ ఫోటోలో తన తండ్రిగారు నవ్వుతున్నారు. తన తల్లి నిశ్చలంగా చూస్తున్నది. నరహరి దృష్టి ప్రక్కనున్న మరో ఫోటోమీద పడింది. అది తనూ, శారదా వివాహమయ్యాక తీయించుకున్నది. నరహరి అలాగే ఆ ఫోటోలవంక చూస్తూ వుండిపోయాడు. 'ఆ ఫోటోల్లోవున్న తన తల్లీ, తండ్రీ, భార్యా యిప్పుడు లేరు. తన్ను దుఃఖ సముద్రంలోముంచి తన కాప్తులైన వాళ్లంతా ఈ లోకాన్ని వదలి వెళ్ళిపోయారు'... నరహరికి దుఃఖపూరితమైన తన గత జీవితం జ్ఞాపకంవచ్చింది. అతడి మనస్సు వెనక్కు వెళ్ళింది....

*   *   *

తను బి. ఏ. పరీక్షలు వ్రాసి యింటికి వచ్చాడు. తన తండ్రి తాలూకా ఆఫీసులో 'హెడ్ గుమాస్తా'గా పని చేసేవారు. తెల్లబడిపోయిన మీసాల్లోంచి తృప్తిగా నవ్వుతూ, ప్రక్కవాళ్లను చలోక్తులతో నవ్విస్తూండే ఆయన విగ్రహం తన కళ్ళముందు యెప్పుడూ మెదులుతూనే వుంటుంది. లేక లేక పుట్టినవాడు కావడంవల్ల తనను చిన్నప్పటినుంచి గారాబంగానే పెంచారు. తన తండ్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అనేక విషయాలు బోధిస్తూ, అతిగారాబం కుర్రవాడిని పాడుచేస్తుందని నమ్మి, కొంత క్రమ శిక్షణలో పెంచారు. ఆయన దైవభక్తిపరుడు. ప్రతిశనివారం విధిగా యింట్లో దైవ ప్రార్థనలూ, భజనలూ జరిగేవి. "కష్టాల్లో భగవంతు డొక్కడే ఆదుకునేవాడు. ఆయన్ని నమ్మినవాళ్ళకు జీవితం ప్రశాంతంగా సాగిపోతుంది. కష్టాల్లో గుండెనిబ్బరంతో ఆయన్ని నమ్ముకుంటే మనిషి మెప్పుడూ మోసపోమురా", అంటూండే వారాయన తనతో. తను ప్రతిసంవత్సరమూ మంచిమార్కులతో ఉత్తీర్ణుడవడం ఆయనెంతగానో ఆనందపరిచేది. తన బి. ఏ. పరీక్షా ఫలితాలు తెలిసిన రోజున ఆయన ఆనందం వర్ణనాతీతం. "నువ్వు ఫస్టుక్లాసులో పాసవుతావని నా కెప్పుడో తెలుసురా. నీకు రాకపోతే మరెవరికి వస్తుంది" అంటూ ఆ రోజంతా తనను పొగుడుతూనే వున్నారు. వంటింట్లోవున్న తన తల్లి దగ్గరకు పరుగెత్తుకువెళ్ళి, "మళ్ళీ, చూశావా, మన హరి ఫస్టు క్లాసులో పాసయ్యాడే. ఇవాళ రాత్రి వాడి స్నేహితులందర్నీ పిలిచి 'డిన్నరు' చేద్దాం' అన్నారు. తన తల్లి వుప్పొంగిపోయింది. 'నువ్వు పాసయినందుకొక 'బహుమతి' యివ్వాలని వుందిరా' అని బజారుకు తనే స్వయంగావెళ్ళి, ఒక ఖరీదైన 'రిస్టువాచీ' కొని తెచ్చి తనకు బహూకరించారు. ఆయన అప్యాయతచూసి తనకు పట్టరాని ఆనందం కల్గింది. 'ఇటువంటి తలితండ్రులుంటే యిక జీవితంలో నాకేమి కావా'లనిపించింది. సాయంత్రం బజారుకు తండ్రితోకలిసి వెళ్ళి 'డిన్నరు'కు కావలసిన సరుకులన్నీ తెచ్చారు. తనను వెళ్ళి మిత్రులందర్నీ ఆహ్వానించ మని పంపి, ఆయనా, తన తల్లీ కలసి యేమేమి చెయ్యాలో ముచ్చటించుకుంటూ కూర్చున్నారు.

ఆ రాత్రి డిన్నరు చాలా బాగా ముగిసింది. వచ్చిన పదిమంది స్నేహితులూ ఫస్టుక్లాసులో పాసయినందుకు తన్నభినందించి, కబుర్లలో మునిగారు. తన తండ్రిగారు 'ఏమోయ్, అందరం కలిసి పేకాట కాసేపు ఆడుకుందామా ?' అన్నారు. అందరూ 'సరే' ననగానే పక్కింటినుంచి 'పేక' తెప్పించారు. పేకాట మొదలుపెట్టారు. ఆడుతున్నంతసేపూ యేవో జోక్సువేసి అందర్నీ నవ్విస్తూనే వున్నారు. ఆయన కుర్రాళ్లైన తమతో అంత యిదిగా కలసిపోవడంచూసి తన కాశ్చర్యం కలిగింది. చివరికి పది గంటలదాకా ఆటనుంచి లేవనేలేదు. అది కూడా, పది కొట్టాక తన తల్లి "పది కొట్టిందండీ. ఇంక ఆట ఎత్తెయ్యండి. కుర్రవాళ్లనిద్ర వెడగొడుతున్నారు "రేపు రాత్రి మళ్ళీ ఎనిమిది గంటలకు రండోయ్. మళ్ళీ రేపు కూడా ఆడుకుందాం" అన్నారు నాన్నగారు ఆట తీసివేశాక. "అలాగేనండీ" అన్నారు తన స్నేహితులంతా వుత్సాహంగా. వాళ్ళను యిళ్లకు పంపివేసి, తాను వచ్చి నిద్ర కుపక్రమించాడు. రాత్రంతా చక్కటి కలలతో గడచిపోయింది. బి. ఏ. ఫస్టు క్లాసులో పాసయిన సంతోషకరమైన విషయం తన ఉత్సాహానికి కారణమైంది. ఉజ్వలమైన భవిష్యత్తును వూహించుకుంటూ నిద్రపోయాడు.

కాని మర్నాడు తన జీవితాన్నే మార్చివేసే సంఘటన జరిగింది. హెడ్ గుమాస్తాగా రిటైరయిన తన తండ్రి గౌరవార్థం యేర్పాటు చేసిన విందుకు తన తండ్రి వెళ్లారు. తనకు కూడా తీసుకువెళ్ళాలని ఆయన అనుకున్నారు. కాని సమయానికి తనింట్లో లేక, ఆయన ఒక్కరే వెళ్ళారు. తను యింటికి వచ్చేటప్పటికి ఘోర వార్త వినవలసి వచ్చింది. విందునుంచి తన తండ్రి తిరిగి వస్తుండగా, ఆయన వస్తున్న రిక్షాను లారీ ఢీ కొట్టిందనీ, బలమైన గాయాలు తగిలిన తన తండ్రిని 'జనరల్ హాస్పిటల్లో' చేర్చారనీ తెలిసింది. వెంటనే 'హాస్పిటల్'కు పరుగెత్తాడు. కాని తను వెళ్లేటప్పటికే అంతా జరిగిపోయింది. తెల్లటి దుప్పటి ఆపాదమస్తకమూ కప్పివేసిన తనతండ్రి భౌతికదేహం ప్రక్కన తన తల్లి కూర్చుని గుండెలు పగిలేలా విలపిస్తున్నది. సర్వమూ అర్థమై, చైతన్యరహితుడై, శిలా ప్రతిమలా తానలాగే నిలబడిపోయాడు. 'విధి' నిర్దయతో తనపై పెట్టిన మొదటి గొడ్డలిపెట్టు... తన తండ్రి దుర్మరణం పాలవడం.

ఆరాత్రి ఎనిమిదిగంటలకు ఆవలుసంగతి తెలియక పేకాట ఆడడానికి వచ్చిన కొద్దిమంది మిత్రులకు ఆయన పోయినవిషయాన్ని చెప్పడానికీ, ఆయన వదిలి వెళ్ళిపోయిన తన తల్లిని పోషించడానికీ, తా నొక్కడే మిగిలాడు. తన తండ్రిని తలుచుకుని దిగులుతో విచారంతో కృశించిపోతున్న తన తల్లికి తనొక్కడే ఆధారమయ్యాడు. 'కాలం యెటువంటి గాయాన్నైనా మాన్పి వేస్తుందన డంలో కొంత నిజం వున్నది. రెండు సంవత్సరాల్లో తన తల్లి కొంచెం కోలుకున్నది. ఎప్పుడూ నూలు వడుకుతూనో, భగవద్గీత చదువుతూనో కాలం గడిపేది. ఈ రెండేళ్ళూ తనకు వుద్యోగం లేదు. ఉద్యోగంకోసం ప్రయత్నించినా దొరకడం కష్టమైపోయింది. భవిష్యత్తుగురించి దిగులెక్కువయింది. ఇలా వుండగా, ఒకరోజున తన తండ్రి బాల్యస్నేహితులొకాయన తనకు వుద్యోగ మిప్పిస్తానని వాగ్దానం చేశారు. తను చాలా సంతోషించాడు. మరుసటివారంలోనే ప్రక్కవూరిలోని ఒక ప్రైవేట్ ఫర్మ్‌లో 'యింటర్వ్యూ'కు రమ్మని వచ్చింది. తన తల్లి చాలా సంతోషించింది. 'ఇంటర్వ్యూ'కు బయలు దేరేటప్పుడు తన తల్లి కళ్లల్లో మెరిసినఆశాజ్యోతి తా నెన్నడూ మరువలేడు.

ఇంటర్వ్యూ జయప్రదంగా ముగిసింది. రెండు రోజుల్లో వచ్చి వుద్యోగంలో చేరిపొమ్మని మేనేజరు చెప్పాడు. తను చాలా సంతోషించాడు. ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు వుద్యోగంలోచేరి, తన తల్లిని యే విధంగా సుఖపెట్టవలసిందీ, ఆవిడకు తృప్తి కల్గించేలా యెలా నడుచుకోవలసిందీ ఆలోచిస్తూనే వున్నాడు. తనుయింటిని సమీపిస్తూ, యింటి చుట్టూ మూగివున్న మనుష్యులను చూసి ఆశ్చర్యపోయాడు. ఏదో చెడు జరిగిందన్న భయం కలిగింది. గబగబా లోపలికి వెళ్లాను. ఇంట్లో మంచంమీద తన తల్లిని పడుకో పోయాడు. ఇంట్లో మంచంమీద తన తల్లిని పడుకోబెట్టారు. నుదుటినుంచి ధారగా రక్తం కారుతోంది. స్పృహ లేకుండా పడివుంది. తను నిర్ఘాంతపోయా డాదృశ్యంచూసి. 'బావి దగ్గర నీళ్ళు తోడుతూ జారిపడిపోయిందనీ, అరుపువిని తామంత మచ్చామనీ, చుట్టూ మూగినవాళ్లు చెప్పారు. వెంటనే తను 'డాక్టరు'ను తీసుకు వచ్చాడు. రక్తం చాలా పోయిందనీ, నాడి బలహీనంగా వుందనీచెప్పి పెదవివిరిచాడు డాక్టర్. రెండు మూడు యింజక్షనులు చేశాక కళ్ళుబలహీనంగా తెరిచింది. తనవంక ఓ క్షణం చూసి, వెంటనే కళ్ళు మూసింది. ఆ మూసిన కళ్ళు మళ్ళీ తెరవనేలేదు.

45-వ పేజీ చూడండి

స్వయంవరం

దేవిక

మాదొక చిత్రం విడుదలైన మర్నాడు మా పోస్టుమన్ ఓపికకు పరీక్షే! అభిమానుల ఉత్తరాల కట్ట ఆరోజు బరువుగా ఉంటుంది. ఆచిత్రం గురించి, మా నటన గురించి అభిప్రాయాలు అభినందనలు విమర్శలు అభిమానులు ఆ లేఖల్లో వెల్లడి చేస్తుంటారు

ఆ ఉత్తరాలు చదవటం మాకూ సరదాగా ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మాకు తట్టని లోపాలు ఆ ఉత్తరాలద్వారా తెలుస్తుంటాయి. ఇటువంటి విమర్శలు మాకు అమూల్యంగా కూడా కనిపిస్తుంటాయి.

అభిమానులు తమ అభిమానాన్ని కొంచెం కొంచెంగా మోతాదులు పెంచుతూ ఉత్తరాల్లో అందిస్తుంటారు. ఒకరు అక్కయ్యాఅని, మరొకరు ఒదినా అని, మరొకరు అమ్మాయి, చెల్లీ అని మమ్మల్ని సంబోధించుకుంటూ ఉంటారు.


"శాంతినివాసం" చిత్రం విడుదల అయిన తరువాత ఒక అభిమాని వ్రాసిన ఉత్తరాన్ని తలచుకుంటూంటే ఇప్పటికి కళ్లమ్మట నీళ్లు వస్తాయి. అతని కొక వదినగారు ఉండేదనీ, ఆమెతనను తల్లి కంటె ఎంతో వాత్సల్యంతో చూసేదనీ, ఆమె తనను దురదృష్టవంతుణ్ణిచేసి ఈ మధ్యనే పరలోకం వెళ్ళిపోయిందని, "శాంతినివాసం" చిత్రంలో నన్ను చూసిన తరువాత తనకు ఆ ఒదిన గారే గుర్తుకు వచ్చారని వ్రాశాడు. నాఫోటో ఒకటి పంపమనీ, తన వదినగారిని గుర్తుకు తెచ్చే నా ఫోటోకు నిత్యమూ పూజ చేస్తానని వ్రాశాడు.

ఆ చిత్రం చూసిన తరువాతనే మరొక ఇంటి పెద్ద ఉత్తరం వ్రాశారు. నాలాంటి కోడలే ఆయన ఇంట ఉండి ఉంటే తన ఇల్లుకూడా శాంతి నివాసం అయి ఉండేదని, అంతటి అదృష్టానికి నోచుకోలేదనీ, తనఇల్లు నరకాసురనివాసంగా ఉందనీ వ్రాశారు.

ఈవిధంగా అభిమానులు నన్ను వారివారి కుటుంబాలలోని వ్యక్తిగా పరిగణిస్తున్నప్పుడల్లానాకు వారిపట్ల కరుణ కలుగుతూంటుంది. ఏ జన్మలోనో నాకు వాళ్ళు బంధువు లేమో అనిపిస్తుంటుంది.

మేము నటించిన ఒక్కొక్క చిత్రం విడుదలైనప్పుడల్లా, వాటిలోని మాపాత్రల స్వభావాన్ని బట్టి అభిమానులు తమ హృదయాల్లో మాకొక రూపాన్ని ఏర్పరచు కుంటూంటారు; ఏవేవో పెద్ద ఆదర్శాలను కల్పించు కుంటారు; కొన్నికోరికలను ఏర్పరచు కుంటారు. వాటన్నిటినీ మాకు లేఖల ద్వారా వెల్లడిచేస్తేనే వారికొక ఆనందం, సంతృప్తి కలుగుతాయి.

మరొకరకం ఉత్తరాలు కూడా వస్తుంటాయి. బంధుత్వపు హద్దుల్ని స్వేచ్ఛగా అతిక్రమించి



మమ్మల్ని "డియర్" "డార్లింగ్" అని సంబోధిస్తూ వ్రాయబడే ఉత్తరాలు అవి. ఈ ఉత్తరాలు మాకు ఎలా కనిపిస్తాయో వర్ణించాలంటే—జూమ్ లెన్సుతో (ZOOM) తీయబడిన షాట్ లాగా—కంటిని కొట్టొచ్చినట్టు కనిపిస్తాయి.

వాటితీరులోని తమాషాలు కొన్ని వివరిస్తాను. ఈ మధ్యనేను నటించిన హిందీ చిత్రం "ఘరానా" విడుదలైన తరువాత శ్రీ లంకనుంచి ఒక అబ్బాయి తన స్వయంవరానికి శుభలేక రూపంలో శ్రీ ముఖం అందించాడు. ఆ అబ్బాయి కోట్ల (రూపాయల) తో వ్యాపారం చేస్తున్నానని, నాఅన్నవారెవ్వరూ తనకు లేరనీ, రోజూ కలలో నేనే కనిపించి చిరునవ్వులు అందిస్తున్నానని, ఒకనెల రోజులలో పెళ్లిచేసుకోదలచానని, ఆముహూర్తానికి నేనేవచ్చి అతని మెడలో పూలదండ వేయాలని లేకుంటే నిరాశాహృదయుడై ఏంచేయ దలచుకున్నాడో చెప్పలేనని వ్రాశాడు. ఆ చిత్రంలో నా పాత్రపేరు సీత. సీతనెత్తుకుపోడానికి రావణాసురుడు వచ్చినట్లుగా ఆ అబ్బాయి శ్రీలంకనుంచి వచ్చేస్తాడేమో అనుకున్నా!

ఈమధ్య నాకు చాల విచిత్రమైన ఉత్తరం మరొకటి వచ్చింది. అందులో ఒక అబ్బాయి తనకు ఏభై లక్షల ఆస్తి ఉందనీ, తలి దండ్రులకు ఒకడే కొడుకుని, నన్ను పెళ్ళి చేసుకోవాలని కలలు కంటున్నానని వగైరా వగైరా విషయాలు వరుసగా వ్రాసేశాడు. ఇంతవరకు మామూలు ధోరణిలో నడిచింది. కాని, ఆఖరున ఒక అమూల్యమైన అభిప్రాయం వెల్లడి చేశాడు. తనను పెండ్లి చేసుకుంటే సినిమాల్లో నటించటానికి అభ్యంతరం ఏమీ చెప్పడట! నాకు కడుపుబ్బ నవ్వు వచ్చింది!!

మరొక ఆసామీ ఇటువంటి తీరులోనే ఉత్తరం వ్రాశాడు. బంగారపు పువ్వులో పూజిస్తాననీ, ఆరాధిస్తాననీ వ్రాసేస్తూ, అప్పుడే విడుదలైన ఒక చిత్రంలో హీరో డైలాగులను నాకే అప్పగించేశాడు. ఇంక ఆస్తిపాస్తుల ముసాయిదానంతనీ వివరించాడు. ధనికుల బిడ్డననీ చెప్పేశాడు. ఐతే ఒకసారి పెళ్ళి అయినట్లూ, ఆమె చనిపోయినట్లూ చెప్పకుండా ఉండలేకపోయాడు. వయస్సును అంచనా కడితే ఐదు పదులు దాటిన వాడిలా కనుపిస్తాడు.

మరొక అతి విచిత్రమైన ఉత్తరం గురించి వ్రాయలేకుండా ఉన్నాను. మరొక యువకుడు తన అంద చందాల్ని రెండు పేజీలు వర్ణించుకున్నాడు. కాలేజీలో ఆడ మగ విద్యార్థులందరూ ఆతనినిచూసి మూర్ఛపోతూంటారట. రోజుకొక కొత్త రకం డ్రస్ వేస్తుంటాడట. సరి కొత్త రకంగా క్రాప్ చేయిస్తుంటాడట ఇతర విద్యార్థులందరూ తన ఫేషన్లను ఇమిటేట్ చేస్తుంటారట. అంతకంటె ముఖ్యంగా తాను సలీం, మజ్నూ పాత్రలను ధరించిన నాటకాలన్నీ ఫస్ట్ ప్రయిజులు సంపాదించాయట.

ఈ వర్ణన అయిన తరువాత నాపాణిగ్రహణానికి మనసు పడుతున్నట్లు కవిత్వం వ్రాసిన పిదప నాకొక నిర్మాణాత్మకమైన సూచనను అందించాడు. ప్రస్తుతం తెలుగు చలన చిత్ర పరిశ్రమలో హీరోలకు కరువుగా ఉందనీ, ఎన్ టి రామారావు, నాగేశ్వరరావుగార్లు చిత్ర నిర్మాతలకి అందుబాటులేరని వింటున్నాననీ, తనను పెళ్లిచేసుకుంటే నా ప్రక్కన ఏ హీరో నటించాలనే సమస్య పరిష్కారమైపోతుందనీ, తన అమూల్య సలహాను అందించాడు నా కీ ఉత్తరం వచ్చినరోజు అంతా వేడుకగా కడుపుబ్బ నవ్వుతూ కాలక్షేపం చేశాను

ఇటువంటి ఉత్తరాలను చదవటంలో మాకు కలిగేభావం—జాలి—మాత్రమే! మాపై అజ్ఞాతంగా 'అభిమానాన్ని పెంచుకుని, దానిని హద్దులు దాటిస్తూ, మాకు లేఖలు ద్వారా తెలియ జేస్తున్నందుకు—

పెళ్ళి అనేదొక పవిత్రమైన వ్యవస్థ ఆమూడు ముళ్ళూ వేయించెయ్యాలనే తహతహ మా తలిదండ్రులకూ ఉంటుంది ఐతే, జానపద, పౌరాణిక చిత్రాల హీరోయిన్లలాగ స్వయంవరం చాటింపుల తోనూ, హంస, చిలకల రాయబారాల సందేశాల తోనూ, నేటి యువతీ యువకుల వివాహాలు జరుగవని మా అభిమానులందరూ గుర్తుంచుకోవాలని నా మనవి! ★

కుమారి రమ

మధ్యతరగతి మహిళల అవస్థలు

అసలే మగవాడికి తల తిక్కగానుండే ఈ రోజుల్లో మగవారిని మరింత రెచ్చగొట్టేవారేగాని, ఏ మగవాడికైనా ఆడువారి ఆధునిక పరిస్థితులను అర్థం చేయించి వారి స్థితిగతులను గమనింపజేసే వ్యాసాలు ఇంతవరకు ఎక్కువ సంఖ్యలో కనుపించటములేదు నేను ఈ మాదిరిగ ఎందుకు వ్రాస్తున్నానంటే చాలమంది పురుషులు పత్రిక కొనగానే ముందు వనితాలోకం రచనలను చదివి విమర్శించడం నేను స్వంతంగ విన్నాను. చదవనివాళ్ళు లేకపోలేదు. చదువనివాళ్ళు మాత్రం మేము వనితాలోకం వ్యాసాలు చదువగ మీరు చూశారా? అని నన్ను ఉత్తరాలతో చిత్తశుద్ధి చేయకండేం!!

ఈ రోజుల్లో అన్ని రంగాలలో కూడ ఇటువంటి పల్లె పట్నం కాని మా ఊళ్ళో మధ్య తరగతి మహిళలు మగ్గిపోతున్నారు. వీరు ఏ పని చేసిన, 'ముందుకొస్తేనుయ్యి, వెనుకకొస్తే గొయ్యి' మాదిరి సమస్యల నెదుర్కోవలసి వస్తున్నది. ఇటువంటి ఇబ్బందులు స్త్రీలలో ప్రతిచోటా ఉంటాయని నేను చెప్పటంలేదు. పెద్ద పెద్ద పట్టణాలలో ఇళ్ళలో, 'పెద్దింటి తప్పు, చెరువు పెద్ద కంపు' తెలియవన్నట్లు స్త్రీలు ఎలా మెలిగిన తప్పులేకపోవచ్చు. కాని మా వూరువంటి పల్లెపట్నంకాని కొన్ని స్థలములలో ఇటువంటి చిక్కులుండియుంటాయని తలుస్తాను. ఏ ఆడపిల్ల లిటువంటి చిక్కుల్లో పడుతున్నారో తప్పక ఉత్తరాల ద్వారా తెలియజేస్తారు కదు! నేను ఈ వ్యాసంలో వ్రాస్తున్న విషయాలు మీకు నమ్మకం కుదరకపోవచ్చు. కాని నేను ప్రతివిషయము నాయొక్క మా స్నేహితురాండ్రయొక్క అనుభవముమీద వ్రాస్తున్నాను. ఇది పేద పిల్లలకు, ధనవంతులకు సరిపడకపోవచ్చు. కాని మావంటి మధ్యతరగతి మహిళలు అనుభవిస్తున్నదే.

మా ఊళ్ళో రెండు కాలేజీలు, ఒక యింజినీరింగ్ స్కూలు ఉన్నవి. ఇక కొద్ది రోజుల్లో మెడికల్ కాలేజి కూడ పెట్టబోతున్నారు గవర్నమెంటు. కాని ఏం లాభం? మగపిల్లలు చదువుతున్నారు, మేమూ చదువుతున్నాం. వాళ్ళతో కలిసి ప్రతిరోజూ మేము కాలేజీలో చదివినప్పటికి ఇక్కడి మహిళలు ఒక చీరల షాపుకి వెళ్ళినా, గాజులషాపుకి వెళ్ళినా, లేక ఒక కాలేజి ఫంక్షన్‌కివెళ్ళినా, ప్రతి స్థలంలో గుంపుగుంపులు మగవారే సైకిలు చక్రంయొక్క వాయువేగముతో మనకన్న ముందే గమ్యస్థానం చేరుకొని ఎవరో కొందరు 'రక్షకభటులు' మేం ఎక్కడకు వెళ్లేది చూస్తారు. అంతవరకు ఓపికలేని మరికొందరు 'బీరోసు' సగం త్రోవలోచూచి ఎక్కడకో ఆడవారు వెళ్ళకూడని చోటికి వెళ్తున్నామని ఊహించుకుంటారు. ఈ ఊరింకా ఎడ్వాన్సు కాకపోవడంచేత మాలో కొందరు ఎక్కడకు ఒక్కళ్ళు వెళ్ళరు అందుచేత క్లాసుమేట్సు ఐదారుగురు కలిసి వెళ్తారు. అయినప్పటికి వాళ్ళందరు చదువుమాని తిరుగుతున్నారని ప్రతివారి వూహ. ఇంతకూ ఈ ఊళ్ళో వెళ్ళేందుకు కాలేజి లేకపోతే సినిమా తప్ప మరేవీ లేవునుమండి.

ఇంక ఏ ఆడపిల్లయినా చేతికి చిన్నవాచి పెట్టుకుంటే అక్కడికి ఆమెకెంతో గర్వమని, ష్టయిలని ఇక్కడ వారి వూహ. ఆడవాళ్లకు, మొగరాయళ్ళలా వాచి ఎందుకో అనుకుంటారు కొందరు. కాని ఒకొక్కప్పుడు క్లాసులో లెక్చరర్సుకే టైము చెప్పవలసి వస్తుందీ లేడీసు. ఇందులో మళ్లా లేడీసు రిష్టువాచి ఉన్నప్పటికీ, ఆమె మొగ లెక్చరుకి టైము చెప్పకూడదని ఇక్కడ వీరి వూహ. అందుచేత లెక్చరరు క్లాసులో ముందు బెంచీలో కూర్చొనియున్న మమ్మల్ని టైమడిగినా వాళ్ళ చెప్తారు. మాకు కష్టము లేకుండా. ఇంక కొందరు లెక్చరర్సు కూడ పి. యు. సి. క్లాసులో ఏ ఆడ పిల్లలయినా వాచీలు పెట్టుకుంటే "మీరెందుకు కాలేజికొచ్చారు? మీ అందరు కూడ ఒకొక్కవాచి పెట్టుకోండి" అంటారు మిగిలిన వారితో.

ఆధునిక పరిస్థితులతో ఆడది ఎటువంటి పనిచేసినా వెగటుగానే యుంటున్నది. కాలేజీలో డిగ్రీ కోర్సుకి వచ్చి కూడ ఏ అమ్మాయైనా రెండు జడలు వేసుకొని రింగులు పెట్టుకొని ఉన్నదా సంఘంలో కొరత లేకుండా ముస్తాబయి ష్టయిలుగ కాలేజి కొచ్చిందా దానిని చూడని, గేలి చేయని అబ్బాయి ఉండడు. ఇంక కొంతమంది లెక్చరర్సు కూడ అమ్మాయి స్నేహితులతో "అమ్మాయి! ఎంత చదువుకున్నా ఆడపిల్ల లెల్లప్పుడు సీత, సావిత్రి, అనసూయ మొదలైన పతివ్రతలవలె కీర్తిని సంపాదించి అతిఅణకువగనుండాలి. ఇతర దేశభాషను చదువుతున్నప్పటికి ఇతరులను అనుసరించకూడదు. ఎవరి కుల మత నియమములు వారివి" అంటారు. పోనీ ఆ సీత, అనసూయలు జన్మించిన భూమిలో పుట్టిన మనం అంటే ఈనాటి మహిళలు పెద్ద కుంకంబొట్టు మెత్తుకొని క్లాసుకివెళ్తే ఎవరు నవ్వకుండా ఉంటారు? పైపెచ్చు ప్రతివారు "అదో మునలమ్మరా!" అంటారు.

ఇక ఏ ఆడపిల్లైనా విధిలేక ఏదో అవసరమొచ్చి ఏ మగపిల్లాడితోనైనా మాటాడితే ఇంక చుట్టూ ఉన్నవానరమూక కిచకిచలు చెప్పనలవికాదు అటువంటప్పుడు సరిగ్గ ఆ 'రామాయణం కిష్కింధాకాండలో', హనుమంతులు కళ్ళకు కడతారు. ఇంక వీరి సంగతి: ఏదో ఒకసారి మాటాడితే పని కట్టుకొని పదే పదే వచ్చి, మాటాడి ఏదో ఊహాసౌధాలు నిర్మించుకుంటూ, ప్రస్తుతం కాలేజీ మేడమెట్లు కూడ దిగలేరు. దీని ఫలితంగ అమ్మాయికి నలుగురిలో తలవంపులు, ఇంట్లో తలి తండ్రులచేత చీవాట్లు సోషలుగఉంటే యిలాగ లేకపోతే వింత వస్తువు క్రింద లెక్క. (మా ఊళ్ళో సుమండీ)

మొన్న మరేంలేదు— ప్రతిచోట అన్ని రంగాలలోను ఆడపిల్లలందరు వారి ప్రతిభను చూపుతున్నప్పుడు మన మెందుకు ప్రయత్నించకూడదని మా కాలేజీ విద్యార్థినులు కొందరు వంతంకి ఒక చిన్న నాటకం వేశారు. జాగ్రత్తగ మంచి మంచి లెక్చరర్సు సహాయము, అనుమతి తీసుకొనే వేసేరు. కాని, నాటకం అయిన మర్నాటినుండి అందులో ఒక అమ్మాయిని నాటకంలో ఆ అమ్మాయియొక్క ఊతపదాన్ని పట్టుకొని రోడ్డుమీద అరవటం మొదలెట్టారు దాంతో ఆ అమ్మాయి "చస్తే మరి నాటకం వేయ"నని ఒట్టేసుకుంది. ఆడవారు మగవారు కలసి నాటకాలు వేస్తున్న ఈ రోజులలో మా విద్యార్థినుల బృందం అందరు స్త్రీలే వేసినప్పటికి కొందరు స్త్రీలు వీళ్ళను వింతగ చూడ మొదలెట్టారు— పాపం వారి కనుభవంలేక. ఇలాగున్నాయి ఈనాటి మా మధ్య తరగతి మహిళల కాలేజీ జీవితాలు. ఒక రకంగావెళ్తే కొందరి కిష్టం. మరో రకంగా వెళ్తే మరి కొందరి కిష్టం. ఎవరికేది ఇష్టమని మనం ప్రవర్తించి ఎవరినుండి మనం మంచి అభిప్రాయాన్ని పొందగలం?

పై చెప్పిన విషయాలు, కాలేజీలోను, పైనా జరిగే మా మధ్యతరగతి మహిళల ఇబ్బందులు, ఇంక బంధువుల మధ్య కొందరున్నారు. వాళ్ళు మెల్లిగ ఎలాగో ఒకలాగ మనసులను మార్చుతూ వుంటారు. సగం ఇష్టంలేక ఎలాగో తమ పిల్లలను చదివిస్తున్న తల్లితండ్రులవద్దకువచ్చి ఎలాగో మాటల సందర్భంలో, "ఆఁఆడపిల్లలు. ఎం. ఏ. లు, బి. ఏ. లు చదివి ఏం చేయాలేం? ఎప్పటికైనా పెళ్ళిచేసి మరో యింటికి పంపవలసిందే. అప్పుడా చదువుకి పెట్టిన సొమ్ము బూడిదలో పోసిన పన్నీరవుతుంది. అందుకు మే మా అమ్మాయిసంగతి ఇంకా ఆలోచించనే లేదు అంటు, మీదిటికే వాళ్ళ అమ్మాయిని కాలేజీలో చేర్పించుతారు. ఇంతకుముందు ఇది విన్న ఒకరకం తల్లిదండ్రులు నిజమే అనుకొని వాళ్ళ మాటలనే పదిమార్లు ఇంట్లో అంటూ, ఇంక చదువు మాన్పించి, ఏ ముక్కు మొహం తెలియని రామనాథయ్యకో కట్టబెడదామనుకుంటారు. దీనితో సరిపోయిందా. ఇంతలో మరొకరకం పెద్దమనిషి వచ్చి మాట కల్పించుకొని, "మీ అమ్మాయిలకి ఇంత డబ్బు కర్చుపెట్టి బి. ఏ. లు, ఎం. ఏ. లు ఎందుకు చెప్పిస్తారు! దానివల్ల మీకేం లాభం కనుక. వాళ్ళు కాస్త అత్తారిళ్ళ కెళితే అదంతా దండుగ. ఈ సొమ్ముగాని బేంకులోవేస్తే అబ్బాయి చదువు నిర్విచారంగా సాగుతుంది. అయినా మీ పిచ్చిగాని, ఇంత వయస్సులో (ఒకవేళ రిటైరయి మళ్లా పని చేస్తున్న తండ్రి అయితే) మీరు ఉద్యోగం చేయకపోతే అమ్మాయిని బి. ఏ. అనగానే ఏ సెక్రటరేటులోనో ఒక ఎల్. డి. గ ప్రవేశపెట్టించలేకపోయారా ఇప్పుడు మీకు కొంత సొమ్ము సర్దునే!" అంటాడు వీళ్ల బరువేదో తను మోస్తున్నట్లు.

అమ్మాయి తండ్రి, "లేదండి ఇంక దానికి పెళ్ళి ప్రయత్నాలు చేదామనుకుంటున్నాను" అని చెప్పే లోపుగా, "ఆ మీ అమ్మాయికి పెళ్లి ప్రయత్నం ఎందుకులెండి! చదువుకున్న అమ్మాయిలకి వరుళ్ళు వాళ్లంతట వాళ్లే వస్తారు. మా అమ్మాయికే

44-వ పేజీ చూడండి



వనితా వాణి

పువ్వులు

"పువ్వులు" వ్యాసం చాలా బాగుంది. కాని ప్లాస్టిక్ పూవులు అచ్చంగా పూవులులా కనుపించా యనడం అతిశయోక్తి.

రాధారాఘవ్‌గారు హిందీలో పేరు రూపొం దిన రచయిత రాంగేయ రాఘవులకు ఏమయినా అవుతారా?

వాణి (భిలాయి)

* * *

వ్యాసం చదివిన తరువాత నాకు పువ్వులమీద ఎక్కడలేని సరదా పుట్టుకొచ్చింది. స్థలంలేకపోతే తొట్టెలలోపోసి పెంచువచ్చునన్నారు. మాకు యింటి చుట్టూ కావలసినంత ఖాళీ స్థలము ఉంది. ఒక పూలతోటలా తయారు చేసుకోవచ్చు. కష్టపడి మా ఇంటిచుట్టూ అంగుళం చోటు లేకుండా పూల మొక్కలు వేయాలనిఉంది.

పి. పెద్దపాప (నారాయణపురంమెట్ట)

* * *

నాకు పువ్వులు కోయాలన్నా, వాటిని పెట్టుకోవా లన్నా ఎంతో బాధ పువ్వులు పెట్టుకొని పడుకుంటే ఏదో బుల్లిపాపాయి చేతులమీద పడు కున్నట్లు, పాపాయిని నలిపేస్తున్నట్లు "ఫీలయి" రాత్రంతా నిద్దుర పట్టదు నా మట్టుకు నాకు "పూలు" చెట్లమీద వుంటేనే అందం, ఆనందం. శ్రీమతి లక్ష్మి వెంకటప్రగడగారు రాసిందిచూసి నా మనః ప్రవృత్తి తెలుపాలనిపించింది.

మాధవి (కర్నూలు)

* * *

పరిమళభరితములైన సుమబాలలు మనోరంజ కము లౌట నిస్సందేహము. అయితే కేవలము తమ వికశిత దళములతో ఆకర్షించేవి కొన్ని. నిజంగా 'ఆమె' చెప్పినట్లే 'ఫ్లవర్ వేజ'లో పలు విధము లైన రంగులతో విరాజిల్లే పుష్పములనుంచితే చాలా అందంగా ఉంటుంది.

వి. సూర్యకుమారి (కాకినాడ)

* * *

శ్రీమతి రాధా రాఘవ్‌గారు వ్రాసిన "పువ్వులు" అన్న వ్యాసము చదివిన తరువాత మా ప్రక్క క్వార్టరులో నివసిస్తూన్న ఉత్తరప్రదేశ్ స్త్రీని పూలు ధరించడముగూర్చి వివరముగా అడుగగా ఆమె యిలా చెప్పారు:

"మా ప్రదేశములో పువ్వులు పెట్టుకోవడము తప్పుకాదు. పువ్వులకు మేము కూడా ప్రాముఖ్యం యిస్తాము. కాని మా ప్రక్క "గుంగాట్", అంటే వేలిముసుగు వేసుకొనే ఆచారము ఆనాడు "సతీ సహగమనము"వలె బలంగా ఉన్నది. ఇంటిలోను, బైట కూడ ముసుగు ఉండవలసినదే. ఆ ముసుగు లేనిచో సంసారస్త్రీగా పరిగణించరు. అందుచే ఎన్ని పూలు పెట్టుకొని ఆ ముసుగు వేసుకొంటే బైటకు పూలు కనపడాలి? అని మానివేస్తాం. కొంత మంది పల్చని చీర కట్టుకుంటే చిన్నసైజు పూల చెండు ధరిస్తారు"

దీనివలన తెలుస్తున్న విషయమేమంటే పూలకు ప్రతి చోట ప్రాముఖ్యము ఉన్నది అందుచేతనే గాబోలు యీ ఉత్తరాదివారు మన దక్షిణదేశ స్త్రీలకు ముసుగు లేకపోవటము చూచి కొద్ది హేళన నగా చూస్తారు.

పంచాలి శుభరత్నం (భిలై)

* * *

కంఠ హారాలు

పూసలు నకిలి ముత్యాలతో చేసిన హారాలు మధ్య తరగతివారు ఎవరైనా అలంకరించుకుంటే లేకపెట్టుకున్నారు అని హేళన చెయ్యడం నేను, స్వయంగా చూశాను. అదే గొప్పింటి అమ్మాయి పెట్టుకుంటే ఫాషను అనిఅంటారు అయినా ఇప్పుడు ఎక్కువ నగలు పెట్టుకోటం కూడ ఫాషనుకాదు. కుడిచేతికి రెండు లేక నాల్గు బంగారు గాజులు, ఎడమచేతికి రిష్టువాచి, మెళ్ళో సన్నని చెయిన్ ఇవి ప్రస్తుతము యువతుల ఆభరణాలు నా మట్టుకు వాచి పెట్టుకున్నా రెండోచేతి నిండుగా గాజులు వేసు కుని వుండాలని అనుకుంటాను. వేసుకుంటాను.

శ్రీమతి పరిమి సీతాతిలకం (వాల్తేరు)

* * *

మా వూరులో లలితగారు వర్ణించిన కంఠహారాలు యేవీ వాడుకలోలేవు అంటే అతిశయోక్తికాదేమో! డబ్బున్నవాళ్ళు కూడా ఫాషన్‌కు దాసులై, అదే నాగరి కత అనుకొని ఒంటిపేట గొలుసులూ (బంగారంవి) లేక నకిలీ నెక్లెస్‌లు ధరిస్తున్నారు చాలామంది విద్యా ర్థినులు మెడలో యేవీ ధరించకూండా కూడా వున్నారు. వారికి అదే గొప్పగా వుందేమో—రచ యిత్రిగారు చెప్పినట్లు కలికి కంఠసీమను చక్కని హారాలు అలంకరించకపోతే వెలితిగా వుంటుంది" అన్నది ఈకాలానికి (మావూళ్లోమట్టుకు) వర్తించ దని నా వుద్దేశ్యము.

ఏ. ఎస్ డి (విశాఖపట్నం)

* * *

పేర్లూ — పిలవడ లూ

ఇలాగే మా పక్కింటాయన ఒకరు భార్యను వినే వాళ్ళకు అసహ్యం పుట్టేలా పిలుస్తారు. రాత్రి సినిమాకు వెళ్ళివచ్చినా, లేక ఎప్పుడైనా తలుపు వేసివున్నా, "ఇదిగో తలుపు", "ఇదిగో తలుపు" "ఏయ్ తలుపు" "ఏయ్ తలుపు" అని అసహ్యంగా పిలుస్తారు." నా అసలుపేరు కామాక్షి కాని నన్ను మా ఆయన 'మణి' లేక 'రమణి'అని ముద్దుగా పిలుస్తారు. ఇలాగ ముద్దు పేరైనా పెట్టుకోవాలి. లేకపోతే "త్రిపుర సుందరి" గారు వ్రాసినట్లు "షార్ట్ కట్" అయినా చేయాలి. ఇలాటి వ్యాసాలు యింకా పత్రికలో ప్రచురించి మగరాయళ్ళకు కనువిప్పు చేస్తారని ఆశిస్తున్నాను

మణిటాగూర్ (కాకినాడ)

* * *

బాలా త్రిపురసుందరిగారి వ్యాసం చాలా బాగుంది. 15—12—61 సంచికలో చాలమంది తమ భర్తలు ఎలా "షార్ట్‌కట్"లో పిలుస్తారో వ్రాసి నారు. ఇది చదివిన పాతకాలపు పేర్లు కలవారికి అసూయగా వుంటుంది కాబోలు. నా పేరును నాకు కాబోయే 'భర్త' "ఏ షార్ట్‌కట్టు"తో పిలు స్తారో!

ఎం. వసంతగారు (విశాఖపట్నం) వ్రాసినట్లుగా 'అమ్మడూ, మొద్దూ' అని కూడా పిలుస్తారంటె నమ్మశక్యం కావడంలేదు.

ఈలాంటి వ్యాసాలు మరికొన్ని వనితాలోకం ద్వారా వెలువడవేయమని రచయిత్రులను కోరు చున్నాను.

ఎస్. అనిల (కడప)

* * *

కొద్దిమంది పేర్లతో పిలవడం కూడ ఇంపుగాను, అందంగాను వుంటుంది మా ఇంట్లో మా అన్నమ్మా,వదినని పేరుపెట్టి పిలుస్తాడు. అదే ఎంతో బావుంటుంది. కాని, ఒక్కొక్కసారి మా అన్న ఏమే, ఒసే అని పిలుస్తాడు. అపుడు వినేవారికి ఎంతో అసహ్యంగా వుంటుంది. అందుకు మా అన్నకు ఈ వ్యాసం చూపించాము. ఇది చూచిన మా అన్న అలా పిలవడని తలుస్తాము.

ఎన్ లక్ష్మి, సద్గుణ (చిత్తూరు)

* * *

ఆమె వ్రాసినట్లు కొంతమంది భర్తలు వారి భార్యల్ని సన్నగాఉంటే ఎండీ అనీ, తల లేకపోతే బోడీ అని పిలుస్తారు ఒకటేమిటి ఏదైనా అంగ వైకల్యముంటే అలోపాలునే పేరుగా పిలుస్తూ ఉంటారు. అలా పిలుచుట కొంతమంది పురుషు లకు సరదా అనుకుంటాను. లోపాలంటే జ్ఞాపకం వచ్చింది. మాబంధువర్గంలోనే ఒక పాప వాళ్లమ్మను బొక్కీ అని పిలుస్తుంది. కారణం ఆ పాప తల్లికి ఒక పన్ను లేకపోవడం. తండ్రి ఎప్పుడూ అలాగే పిలవడం. పాపం ఆపిల్ల కూడా తండ్రినే అనుకరించిం

దన్నమాట. అటువంటి పురుషులు ఈ వ్యాసం చూసి మారుతారనే ఆశించుచున్నాను.

పి. అన్నపూర్ణ (గంట్యాడ)

* * *

వ్యాసం చాలా బాగున్నదికాని పేరుపెట్టి పిలవటంలో కూడా ఒక లిమిటు వున్నదికదా! చిన్న వయసులో ఎట్లా పిలిచినా వినేవారికి కూడా సరదాగానే వుంటుంది. పెద్దవాళ్ళు అయింతర్వాత పేరుపెట్టి పిలుచుకుంటే ఎబ్బెట్టుగా వుండదుటండీ! మా వాళ్ళల్లోనే ఒకరు వోయ్, ఏయ్, ఇదిగో, నిన్నే, ఇన్ని రకాలుగా, బిగ్గరగా పిలిచేవాళ్ళు వున్నారు. అట్లాగే వయసునుబట్టి మనం నడుచుకోవాలి. అంతేగాని 50 సం. వచ్చినా, చిన్నవాళ్ళలాగావుంటే చూచే వాళ్ళకే సిగ్గుగా వుంటుంది నాకు మాత్రం వయస్సుకు తగ్గట్టుగా వుంటే బావుంటుంది.

కె సీతారావ్ (తిమ్మనాయనిపేట)

* * *

ఈ నవనాగరికతా ప్రపంచంలో యింకా ఏయ్, ఒసేవ్ అని పిలిచే చాదస్తూలా, లేకపోలేదు అటువంటివారికి ఇది చక్కని నీతి యివ్వగలదనుకుంటాను. మా వాళ్ళంతా నన్ను "విజ్జీ" అని పిలుస్తారు. మావారు నన్ను అట్లా పిలవరు. ఆయన ఒసేవ్ అనే రకానికి చెందుతారు. నాకయితే ఏమీ అనిపించదు. కాని మా బంధువులూ, స్నేహితులూ మీ ఆయన చదువుకున్నాడుకదా మరీ ముసలాడిలా ఆ పిలుపేమిటే అంటారు? ఏం చేయను? రచయిత్రి అన్నట్లు పిలుపులో ఎంతో మాధుర్యం ఉంది.

విజయశ్రీ (రాజమండ్రి)

* * *

పేరుపెట్టి పిలవడంవల్ల ఎంత కోపంగావున్నా, దిగులుగావున్నా ఎక్కడలేని సంతోషం కలిగి, లేని ఉత్సాహం వస్తుంది. ఒసేయ్, ఏమేవ్ అనీ, ఇదిగో చూడూ మాట్లాడవేం—నిన్నే, అని మృగాన్ని పిల్చినట్టుగా కాకుండా, అందముగా పేరుపెట్టి పిలిస్తే ఈ మొగాళ్ళదేం పోతుందో తెలియదు కొంద రున్నారు. వాళ్ళు భార్యను సీతా, ఏమేవ్ సీతా అంటూ పిలుస్తారు. సీతా అన్నప్పుడు ఏమేవ్ ఎందుకూ? చదువుకున్నవాళ్ళయినా అందముగా పేరుపెట్టి పిలిస్తే బాగుంటుంది పేర్లు—పిలవడాలూ వ్యాసం చదివయినా చాలామంది మారుతారనుకుంటాను.


పి. లక్ష్మి (నర్సిపట్నం)

ఇంకే విధమైన "వస్తువు" దొరకక బాలా త్రిపుర సుందరిగారు "పేర్లూ—పిలవడాలు" అన్న వ్యాసం వ్రాసినట్లుగావుంది! పిలిచే విధానంలో ఏముందండీ? అనురాగం అంటూ వుండాలిగాని. మా అన్నయ్యకి వివాహంఅయి పది హేను సంవత్సరాలు అవుతోంది నాటినుండి నేటివరకు మా అన్నయ్య వదినను "ఏంవోయ్" ఇలారా! అనే పిలుస్తాడు. వాళ్ళిద్దరు ఎంతో అన్యోన్యంగా వుంటారు. మరొక ఉదాహరణకి, మా యింటి పక్క ఇంట్లో ఇంకో కుటుంబం ఉండేవారు. భర్త ఆఫీసు నుంచి రాగానే "చంద్రకళా" అని స్టయిలుగా పిలుస్తాడు. ఆవిడ మాత్రం గయ్‌మంటూ వస్తుంది. చీటికి మాటికి దెబ్బలాడుకొంటూ వుంటారు. మీ "థియరీ" ప్రకారం ఆవిడ అన్యోన్యత ప్రదర్శించాలే మరి? అనురాగం ఒక్క పిలిచేవిధానం మీదనే కాకుండా తదితర విషయాలమీద కూడా ఆధారపడి వుంటుంది.

మంచాళ భారతి (హైద్రాబాద్)

★

ఎప్పుడూ ఇంతే—113 శంకర్



కాల్గేట్ వాడి నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి

రోజంతా దంతక్షయం రాకుండాకూడా కాపాడుకోండి!




ఎందుకంటె : ఒక్క పారి తోముకొంటేనే

కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85 % వరకు తొలగించును

కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే ఆపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని దంత శాస్త్ర చరిత్రలో పూర్వమెన్నడూ తెలియచేయనంతలా శాస్త్ర పరిశోధనం ఫలితముగా నిరూపించబడినది !

ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమంతప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని చేవతనమైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లి పోతున్న ఆహారపు తునకలను తీసువేస్తుంది !

పిల్లలు కాల్గేట్‌తో పళ్లు తోముకొనుటకు యిష్టపడతారు. ఎందుకంటె చాల సేపు ఉండే దాని పిప్పర్‌మెంట్ వంటి రుచి అంటే వారికి ప్రీతి !




మీకు పౌడరు కావాలంటే,
ఈ లాభములన్నిటిని మీరు
కాల్గేట్ టూత్ పౌడరు ద్వారా
పొందగలరు... ఒక డబ్బా
వెలలు వస్తుంది

కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్లు తోముకొంటే

- ✔ నోటి దుర్వాసనను పోగొట్టును
- ✔ దంతక్షయమును నిరోధించును
- ✔ పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును

నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ యితర పళ్లు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు.

DCE.3197 TEL.



కవి సార్వభౌముడు

॥ నారి నరసింహ శాస్త్రి ॥

జరిగిన కథ

సర్వజ్ఞ చక్రవర్తి బిరుదాంచితుడగు కొండవీటి ప్రభువు పెదకోమటి వేమారెడ్డి శ్రీనాథభట్టును కవిసార్వభౌమ బిరుదు పట్టముతో అలంకరించి, సర్వవిద్యానిలయమైన శ్రీ విద్యానగరమునకు విద్యావిజయప్రస్థానము చేయవలసిందని అర్థిస్తాడు. కార్యసిద్ధికై దైవజ్ఞులు సూచించిన పాష్టిక క్రియలు ఆచరించి శ్రీనాథుడు యాత్రకు సంసిద్ధుడవుతాడు. సింగన ప్రధానితోను, వామనభట్ట బాణునితోను ముచ్చటించి, డిండిముని శాస్త్ర పాటవము, లోపాలు తెలుసుకుంటాడు. వేమభూపాలుడు అయనకు ఉచితమైన వీడ్కోలు ఇచ్చి పంపుతాడు. విద్యానగరం చేరినతరువాత శ్రీనాథుడు ముమ్మకవి ఆతిథ్యం స్వీకరిస్తాడు. డిండిమభట్టును జయించేందుకే శ్రీనాథుడు వచ్చాడన్న వార్త వ్యాపిస్తుంది. డిండిమునకు ఆవిషయం శిష్యుల ద్వారా తెలిసి, శ్రీనాథుని బెదరగొట్టడానికి, లింగనసోమయాజి క్రతువు చూచేమిషతో యజ్ఞశాలకు వెడతాడు. శ్రీనాథుని వెంట వచ్చిన మల్లవీరుడు పర్వతిమల్లుని శిష్యుడు విద్యానగర మల్లవీరుడు విద్యామల్లు చేతిలో ఓడిపోతాడు. శ్రీనాథుని కవిత్వం దోషభూయిష్ఠమైందని విద్యానగరంలో ప్రవాదు బయల్దేరుతుంది.


ఈ విధముగా చైత్రశుక్లములో శ్రీనాథునకును, పరివారమునకును నగరములో గౌరవ ప్రతిష్ఠలు అడుగడుగునను వెనుకబట్ట నారంభించెను. కృష్ణపక్షములో కూడ నట్లే సాగుచుండెను. ఒక్క విషయములో మాత్రము శ్రీదేవి తన భర్తకు అతిశయము సాధించి పెట్టినది.

వారి విడిదికి శ్రీ శృంగేరి విరూపాక్ష పీఠాధిపతుల ఆశ్రమము సమీపముననే ఉన్నది. అక్కడ నిత్యము జరుగు సత్కథా కాలక్షేపములకు స్త్రీ పురుష భక్త బృందము బహుళముగా వచ్చుచుండిరి.

ప్రాత కాలమున వ్యాఖ్యానసింహాసనము నధిష్ఠించి, ప్రస్థానత్రయ భాష్యాదికములు అంతేవాసులకుపదేశించిన యనంతరమున, శ్రీ శంకరానంద భారతీస్వాములు స్వయముగా

43-వ పేజీ చూడుడు


కార్టూనులు-16
'నిండైన' విగ్రహం
నటనలోన విగ్రహం
అభినేత్రి సావిత్రి
రాజ్ఞి, సినీధాంత్రి



జరిగిన కథ

హాంబుర్గ్ నగర నివాసి ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్ ఒక పాత గ్రంథం సంపాదిస్తాడు. దానిలో దొరికిన ఒక పత్రంలో రహస్య సందేశం ఏదో ఉంటుంది. కాని అది ఆయన తమ్ముడి కొడుకైన ఆక్సెల్ మాత్రం తెలుసుకుని భయవిహ్వలుడవుతాడు.

అయినా తన పెదనాన్న దాని విషయమై పడుతున్న బాధ చూడలేక, రహస్యం చెప్పేస్తాడు. 'ఆర్నె సాక్నుస్సెమ్' అనే ప్రాచీన ఐస్‌లాండిక్ శాస్త్రజ్ఞుడు, యాత్రికుడు భూగర్భంలోనికి వెళ్ళినట్లు వ్రాసి ఉంటుంది. ఐస్‌లాండ్‌లో ఆరిపోయిన ఒక అగ్నిపర్వతం ముఖద్వారంలో నుంచి వెళ్ళినట్లు ఉంటుంది. ఆక్సెల్ ఇది నిజం కాదని వాదించినా వినిపించుకోనకుండా ప్రొ॥ లిడెన్‌బ్రోక్ డెన్మార్కు మీదుగా ఐస్‌లాండ్ ప్రయాణం కడతాడు. డెన్మార్కులో హెర్ థామ్సన్ సహాయంతో ఐస్‌లాండుకు ఒక పడవకుదుర్చుకుంటారు. అక్కడ ప్రొఫెసర్ ఫ్రిడరిక్సన్ ఇంట్లో దిగుతారు.

10

వంట అయిపోయింది. నావతో ఏమీ తినలేక పోయిన ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్‌గారు కడుపునిండా భోజనం చేశారు. ఐస్‌లాండ్‌లో అతిథులను చాలా మర్యాద చేస్తారు. హెర్ ఫ్రిడరిక్సన్ ఆదరణ ఇంతా, అంతా కాదు.

తమ సంభాషణ నాకు కూడా అర్థమవటానికి వారిద్దరూ (ఐస్‌లాండిక్‌లో మాట్లాడినా) జర్మన్, లాటిన్ మాటలు విరివిగా వాడారు. విజ్ఞానానికి సంబంధించిన విషయాలే చర్చించారు. కాని ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్‌గారు మాత్రం మా యాత్ర ఉద్దేశ్యం ఏమిటో బయట పడనివ్వ లేదు.

'లైబ్రరీ' ఎలా ఉన్నదని హెర్ ఫ్రిడరిక్సన్ అడిగారు.

"మీ లైబ్రరీయేనా! చాలా పుస్తకాలు పోయినట్లున్నాయ్ ?" అన్నాడు మా పెదనాన్న.

"ఎనిమిదివేల గ్రంథాల దాకా ఉన్నాయి కాని, ఈ దేశంలో ప్రతి ఒక్కరూ వాటిని తీసుకుని చదువుతారు. వ్యవసాయం చేసేవారూ, చేపలు పట్టేవారూ కూడా గ్రంథపఠనానికి ఇష్టపడ్తారు. పుస్తకాలు తలుపుల వెనకాల చెదలు పట్టడం కన్నా, అందరూ చదివి చిరిగిపోయినా ఫరవాలేదనుకుంటాము. ఒక్కొక్క పుస్తకం లైబ్రరీకి తిరిగి రావటానికి సంవత్సరం అవుతుంది."

"ఇంతలో విదేశీయులు ఎవరైనా—" అని మొదలు పెట్టాడు మా పెదనాన్న కొంచెం విసుగుతో.

"ఏం చెయ్యమంటారు. విదేశాల వారికి తమ స్వంత లైబ్రరీలు ఉంటాయి కదా! మా ప్రజల అభివృద్ధి మాకు ముఖ్యం. విద్యాభిలాష ఐస్‌లాండ్ వారి రక్తంలో ప్రవహిస్తుంది! 1816 లోనే ఒక సారస్వత సంఘం ఏర్పరచాము. అది ఇంకా నడుస్తోంది. సామాన్యప్రజల సౌకర్యం కోసం మంచి గ్రంథాలు ప్రచురిస్తుంది! దేశానికి ఎంతో సేవ చేస్తున్న దనటంలో సందేహం లేదు. మీరు కూడా సభ్యులవాలని కోరుతున్నాను."

మా పెదనాన్న అప్పటికే వందశాస్త్ర విజ్ఞాన సంఘాలలో సభ్యుడు. వెంటనే సరే నన్నాడు. హెర్ ఫ్రిడరిక్సన్ చాలా సంతోషించారు.

"మా గ్రంథాలయంలో మీకు కావలసిన పుస్తకమేమన్నా ఉన్నట్టయితే చెప్పండి. వీలైనంత వరకూ సహాయపడ్తాను," అన్నారు.

మా పెదనాన్న వంక చూశాను. తటపటాయించాడు; ఆయన యాత్రకి సంబంధించిన ప్రశ్న కదా. అయినప్పటికీ, కొంచెం సందేహించి "మీ దగ్గర ఆర్నెసాక్నుస్సెమ్ రచనలేమైనా ఉన్నాయా ?" అని అడిగేశాడు.

30–వ పేజీ చూడండి

ఆరియన్ కథ



చాలాకాలం క్రితం కారింత్ అనే ఊరిలో ఆరియన్ అనే అతను ఉండేవాడు. అతను 'హార్ప్' (Harp) అనే వాద్యం చాలా బాగా వాయించేవాడు. [హార్ప్ తీగలు కల వాద్యం] అతను హార్ప్ వాయిస్తే ముగ్ధులయిపోయి విననివారు లేరు.

కారింత్ రాజుపేరు పెరియాండర్. అతని ఆస్థానంలోనే ఆరియన్ ఉండేవాడు. ఒకరోజు ఆరియన్ పెరియాండర్‌తో తనకు విదేశాలు చూడాలని ఉందని అన్నాడు. పెరియాండర్ సరే నన్నాడు. ఆరియన్ వెంటనే సిసిలీకి (Sicily) బయలు దేరాడు.

సిసిలీలో ఆరియన్‌కి ఘనస్వాగతం ఇచ్చారు. అతని సంగీతం విని ఆనందించి విశేషంగా సత్కరించారు. ఆరియన్ కొన్ని సంవత్సరాలలో చాలా డబ్బు సంపాదించేశాడు. కాని కొంతకాలం అయిన తర్వాత ఆరియన్‌కు తన దేశానికి తిరిగి వెళ్ళిపోవాలనిపించింది. గడించినది చాలుననుకొన్నాడు.

ఒకరోజు కారింత్‌కు వెళ్లే నావలో తను సంపాదించిన బంగారు, నగలు, వీటన్నిటినీ ఎక్కించి స్వంత ఊరుకు బయలుదేరాడు. ఆ పడవ నావికులకు ఆరియన్ ఎవరో తెలీదు. కాని, అతని దగ్గరున్న సంపద చూసేసరికి వారికి దురాశ పుట్టుకొచ్చింది.

"ఇతని డబ్బు మనకు వచ్చేస్తే ఎంత బాగుండును!" అనుకొన్నారు వారిలో వారు.

2

నావ సముద్రంమీద సాగిపోతోంది. ఏవిధమైన కష్టమూ రాలేదు. అంటే తుపానుగాని, మరే విధమైన ఇబ్బందిగాని సంభవించలేదన్నమాట. ఆరియన్ ఎప్పుడూ నావ ముందుభాగంలో కూర్చుని పడవ సముద్రాన్ని చీల్చుకుంటూ పోవడం చూస్తూ ఉండేవాడు.

నావికులు ఒట్టి దొంగలు. ఆరియన్ నగలూ బంగారు గురించి తల్చుకున్న కొద్దీ వారి దురాశ పెరిగింది. చివరకి ఆరియన్‌ను చంపేసి అతని ఆస్తి కాజేయడానికి నిశ్చయించారు.

ఆరియన్ ఏదో కలలుకంటూ కూర్చుని ఉండగా వారిలో ఒకడు అతన్ని సమీపించాడు. "ఏం కావాలి?" అని అడిగాడు ఆరియన్. "ఇప్పుడే నా మిత్రుడైన పెరియాండర్ రాజుకోసం ఒకపాట కడుతున్నాను."

"పెరియాండర్ నీ పాట వినడు! నిన్ను చంపేస్తున్నాం," అన్నాడు నావికుడు.

"నా డబ్బే కదా మీకు కావాలి దాన్ని తీసుకుని నన్ను వదిలెయ్యండి" అన్నాడు ఆరియన్.

ఇంతలో మిగిలిన నావికులు కూడా వచ్చారు. "వీల్లేదు. నిన్నిప్పుడు వదిలిపెడితే మామీద నేరం మోపకుండా వుంటావా?" అన్నారు.

"పోనీ ఆఖరిసారిగా నా 'హార్ప్' వాయించుకుంటాను అదైనా చెయ్యనివ్వండి." అని ఆరియన్ కోరాడు.

ఇందులో తమకు పోయేదేమిటని నావికులు సరేనన్నారు.

ఆరియన్ మంచి దుస్తులు వేసుకుని, హార్ప్ శృతిచేసి పాడటం మొదలుపెట్టాడు.

అతని గానం ఎంత మధురంగా ఉందంటే కొందరు నావికులు అతన్ని వదిలేద్దామన్నారు. కాని, ఒకడు, "ఏమిటీ! అతని నగలు, బంగారు ఎంత విలువచేస్తాయో మర్చిపోతున్నారా? పాటకోసం దాన్ని వదులుకుంటారా?" అని వాదించాడు.

"నువ్వు చెప్పేదీ నిజమే!" అన్నారు తక్కినవారు. ఆరియన్‌కు దగ్గరగా నడిచారు. కాని ఆరియన్ అమాంతంగా సముద్రంలోకి దూకేశాడు.

3

రెండురోజుల తర్వాత నావ కారింత్ చేరింది. "ఆహా! మన దగ్గరున్న డబ్బుతో మనం చెయ్యలేనిది ఏముంది?" అని మురిసిపోతూ నావికులు దిగారు. దిగగానే రాజభటులు వచ్చి పెరియాండర్ వారిని వెంటనే రమ్మంటున్నాడని చెప్పారు.

రాజు వారితో, "మా మిత్రుడు ఆరియన్ సంగతి ఏమైనా విన్నారా? మీరు సిసిలీనించి వస్తున్నారని విన్నాను!" అన్నాడు.

"ఆయన క్షేమంగానే ఉన్నాడని రాజుగారితో చెప్పడానికి సంతోషంగా ఉంది! త్వరలో స్వదేశానికి తిరిగివచ్చెయ్యగలడు!" అన్నాడు ఒక నావికుడు.

ఆ నావికుడు వాక్యం పూర్తి చేశాడో లేదో ఆరియన్ అక్కడికి వచ్చాడు!

42-వ పేజీ చూడండి

పసిడిభావాలు

బి. పాండురంగారెడ్డి

పూవు వద్దకు నేను
పరుగులెత్తుకు వెళ్ళి
పలుకరించిన గాని
పలుకకున్నదే—అమ్మ
ఉలుకు కున్నదే?
బొమ్మవద్దకు నేను
బెల్లం పట్టుకువెళ్ళి
తాయిలంబని చెప్ప
అడుగకున్నదే—నోరు
మెదపకున్నదే?
చందమామని చూసి
చల్లనీ కబురూలు
చెప్పుకొందామంటే
చిన్నమంతైనా కదలకున్నాడే-
అమ్మ
చిన్నిగాడితోనూ చేరకున్నాడే
గుడిలోని గంటను
ఘణఘణ నే కొట్ట
పూజారి నాచేయి
పట్టుకొన్నాడే—అమ్మ
గమ్మున దేముడు
అడ్డుకొన్నాడే!!!



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

29-12-1961 శుక్రవారము మొదలు
4-1-1962 గురువారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

మనస్సు ఒక విధంగా ఉండదు. రాజకీయాలలో ఒక అడుగు వెనుకకు తగ్గి ఉండటం అవసరం అవుతుంది. ధనవిషయంలో ఆశ కనుపిస్తూ ఉంటుంది. కాని, పని జరగటం కష్టం ఇతరులు చెప్పేదానికీ మీకు అనుభవంలో జరిగేదానికీ పోలిక తక్కువ. కంట్రాక్టు వ్యాపారాలవంటివాటిలో గౌరవము, కార్యసిద్ధి పొందగలుగుతారు. మీ జాగ్రత్త వల్ల నౌకరులవల్ల కలిగే కష్టనష్టాలనుంచి తప్పించుకోగలుగుతారు మీమీద ఆధారపడిన వారే మీకు సహాయం చేస్తున్నట్లు మాట్లాడగల సమయం కుటుంబంలో జరిగే కార్యకలాపాలలో తాత్కాలికంగా కొన్ని మార్పులు చేయవలసి వస్తుంది వారం రెండవభాగంలో సమయంలో సహాయంచేయుగల మిత్రులు లభిస్తారు విద్యార్థులకు ఉత్సాహకరంగా ఉంటుంది 1, 2, తేదులలో శుభ సంతోషకార్యాలు, వృత్తిలో అనుకూలత.

*   *   *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి. మృగశిర 1, 2 పా.)

భారంవహించి ఎంతకార్యమైనా సులభంగా చేయగలుగుతారు అయితే మిమ్మలను ప్రోత్సాహపరిచేవారు తక్కువ ముందుగా కనుపించిన ఆటంకాలు తొలగిపోయి డబ్బు చేతికివస్తుంది సాధారణంగా ధాన్యాలు, సుగంధద్రవ్యాలు మొదలయిన వ్యాపారస్తులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది డబ్బు ఇతరులకు అప్పుగా ఈయటంవల్ల ముందుముందు కలహాలు రాకుండా చూచుకొనటం అవసరం. మీ ఆరోగ్యం సరిగా ఉండకపోవచ్చు సంఘంలో మీ అంతస్తు బాగా పెరుగుతుంది విలువగల వస్తువులు కొంటారు వ్యవహారరంగంలో పరిస్థితులు విషమించేటట్లు తోచినా చివరకు అనుకూలం అవుతవి. ప్రయాణాలు శ్రమకరంగా కనుపిస్తవి. కాని, ఫలితం బాగుంటుంది. 29, 30 లలో ధనవ్యయం. పరోపకారం, ఆందోళన

> **గ్రహస్థితి**
>
> కర్కాటకంలో రాహువు, ధనుస్సులో సూర్య, అంగారక, బుధ, శుక్రులు—మకరంలో గురు, శని, కేతువులు, కన్య తుల వృశ్చికాలలో చంద్రుడు

*   *   *

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

మీరు మాట్లాడేది న్యాయసమ్మతంగా ఉన్నా ఎదుటివారు బెదిరిపోకుండా చూచుకొనటం అవసరం. మీరు చేసే పనులలో తరచు స్పర్థలు వచ్చి సర్దుబాటు అవుతూ ఉంటవి అధికారులతో మంచితనంగా ఉండి వ్యవహారాలు పరిష్కరించుకోగలుగుతారు. ధనవ్యయం మాత్రం అధికంగా ఉంటుంది. క్రమంగా పోటీ తగ్గుతుంది. సంగీతము మొదలయిన లలితకళలయందు ఉన్నవారికి ప్రోత్సాహము, ధనలాభము బాగుంటుంది. కుటుంబంలో ఖర్చులు అధికంగా ఉన్నా తలచిన పనులు సకాలంలో జరుగుతవి. సంతోషకరమైన సమయం బంధుమిత్రులవల్ల ఖర్చులు పెరిగినా మనస్సుకు బాధ తోచదు. ముందు వచ్చిన అవకాశాన్ని వదులుకుని అందనిదానికి ఆశపడవద్దు. ఆడంబరంకోసం అప్పులు చేయవలసిన అవసరం కలుగవచ్చు జాగ్రత్తగా ఉండండి.

*   *   *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

కొన్ని సమయాలలో ఆదాయం అధికంగా ఉన్నట్లు కనుపిస్తుంది. కాని, మీ బాధ్యతలను వెరవేర్చుకుని చివరకు లెక్కచూస్తే యథా స్థితిలోనే ఉంటారు. ఎదటివారి ప్రశ్నలకు చక్కని సమాధానం చెప్పగలుగుతారు. శుభవార్తలు తెలుస్తవి. ధనసంబంధమైన బాధ్యతలు క్రమంగా తగ్గిపోయి మనశ్శాంతి లభిస్తుంది ఇనుము, ఇనుముతో సంబంధించిన వస్తువులు, మందుల వర్తకం చేయువారికి ఈ వారం చాలా బాగుంటుంది ఇతరులమీద విడచిన పనులలో పొరపాట్లు వచ్చి కష్టపడవలసివస్తుంది. వారం రెండవభాగంలో నిష్కారణంగా కలహాలు వస్తవి. పిల్లల ఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండండి ఏవిషయంలోను పట్టుదలలకు, పందెములకు దిగవద్దు 3, 4 తేదులలో సంఘంలో గౌరవం, ధనలాభం

*   *   *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఇంతకుముందు సాధ్యంకాదని ఊరుకొన్న ప్రస్నలలో మాటపట్టింపులు రావటంవల్ల కష్టనష్టాలను లెక్కచేయకుండా కార్యరంగంలో దిగగలుగుతారు సమయంలో మీకు రావలసిన ధనం వస్తుంది. వృత్తి, వ్యాపారాలలో ఏర్పడే పోటీని ఎదుర్కొని నిలబడగలుగుతారు మీవల్ల సహాయంపొందిన

వారు మిమ్మలను నిర్లక్ష్యంగా చూడటంవల్ల కలహప్రసంగాలు వస్తవి ఆదాయము, ఖర్చులు కూడా కొంచెం అధికంగా ఉంటవి. మీ క్షేమం విచారిస్తున్నట్లు నటిస్తూ మిమ్మలనుగురించి ఇతరులవద్ద చులకనగా మాట్లాడేవారు ఉంటారు కుటుంబంలో అన్నివిధాలా సంతృప్తికరంగా ఉంటుంది. వ్యాపార వ్యవహారసంబంధమైన లెక్కలలో పొరపాట్లు రాగల సమయం. 31, 1 తేదులలో అపవాదులు రాగల సూచనలు ఉన్నవి. ఆదాయ వృద్ధి, కష్టవార్తలు

* * *

కన్య:

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

గ్రహస్థితి కొంతవరకు అనుకూలంగానే ఉంటుంది. ధనకన్నా గౌరవం సంపాదించుకొంటారు. అవతలివారి లోపాలను మృదువుగా సర్దుబాటుచేయవలసినఅవసరం ఏర్పడుతుంది ధనసహాయం చేస్తామన్నవారు సకాలంలో చేయక పోయినా మరొకవిధంగా మీ పనులను పూర్తి చేసుకోగలుగుతారు. తరచూ ప్రయాణాలు చేయవలసి రావచ్చు. వృత్తిఉద్యోగాలలో దేహశ్రమ ఉంటుంది పైవారివల్ల మాట వస్తుందేమో నని అనుకుంటున్న వ్యవహారాలు సులభంగా తీరిపోతవి స్థిరాస్తివృద్ధి ప్రయత్నాలు మొదలయినవి ఆలస్యం కావచ్చు దైవకార్యాలలో పాల్గొంటారు 29, 30 తేదులలో ఇష్టవస్తు ప్రాప్తి, రాజకీయాలలో అనుకూలత.

* * * *

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

దైవబలం బాగున్నది ధనసంబంధమైన చిక్కులు చాలవరకు తీరిపోతవి క్రొత్తపద్ధతులలో మీ పనులను సాగించుకొని కార్యబాధ్యతల నుంచి సులభంగా బయటపడగలుగుతారు. కుటుంబంలోనివారు మీ మాటను అనుసరించి మీకు గౌరవాన్ని యిస్తారు శుభకార్యప్రయత్నాలలో సందేహాలు అధికం అవుతవి మీరు వృత్తిలో వినియోగించిన ధనానికి తగిన ఉపయోగం ఉంటుంది. మిమ్మలనుగురించి అసూయాభావంతో మాట్లాడే వారినిగురించి పట్టించుకొనకుండా ఉండటం మంచిది భాగస్తులతో కలిసి చేయుపనులలో ఫలితం తక్కువ. అతిగా స్నేహం కల్పించుకొన తగినసమయం కాదు. బంధువులు మిమ్మలను చులకనగా చూస్తారు జాగ్రత్తగా ఉండండి 3, 4 తేదులలో దండగ ఖర్చులు మాటలతో ఉబ్బించి పని సాధించుకొనేవారు తటస్థపడతారు

* * *

వృశ్చికం:

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

చాలాకాలంగా పడిన చిక్కులను మరచిపోగలుగుతారు. అధికారము, అన్నివిధాలా స్వతంత్రము లభిస్తవి. మీ వాక్చాతుర్యంతో సంఘంలో విలువ సంపాదించుకొంటారు. మీకు తెలియకుండానే మీ మాటలతోను, పనులతోనూ పదిమందినీ ఆకర్షించగలుగుతారు. బంధువులను నమ్మి ఏ పనీ చేయవద్దు. నూనెల రకాలు, పప్పు దినుసుల వ్యాపారస్తులకు లాభం బాగుంటుంది మీ పెట్టుబడులకు తగినంత ప్రయోజనం పొందగలుగుతారు. ధనసంబంధమైన లావాదేవీలలో నిర్మొహమాటంగా ప్రవర్తించవలసివస్తుంది. కాంట్రాక్టు వ్యాపారాలలో ఫలితం పెద్దగా ఉండదు కాని, మాటను కాపాడుకోగలుగుతారు. 31, 1, 2 తేదులలో కష్టవార్తలు, కార్యభంగము.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

మీ ధర్మాన్ని మీరు నెరవేర్చుకొంటున్నా ప్రక్కన ఉండి విమర్శించేవారు ఎక్కువ దైవానుగ్రహం వల్ల మీ సంకల్పాన్ని వదలకుండా చివరవరకూ సాధించితీరగలుగుతారు. డబ్బుకొరత అనేది ఉండదు. అయితే మాటలతో కాలక్షేపం చేసే వారిని తప్పించుకొని చల్లగా ముందుకుపోతూ ఉండటం అవసరం బంధువులనుంచి ధన సహాయం లభిస్తుంది. పై అధికారుల ఆదరాభిమానాలు పొందగలుగుతారు గొప్పవారితో స్నేహం లభిస్తుంది అయితే అన్ని విషయాలలో వారిని అనుసరించటంవల్ల చిక్కున పడవలసివస్తుంది. మీ ఆరోగ్యం సరిగా ఉండదు రక్తలోపము, నరములయందు బాధ, శరీరశ్రమతో కూడిన పనులయందు అలసట కనుపిస్తవి ముందు జాగ్రత్త అవసరం 1, 2 తేదులలో సాహస కార్యాలు, గౌరవలాభం

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

వీలుంటే ఈ సమయంలో ఏ కార్యంలోనూ ప్రవేశించకుండా ఉండటం మంచిది. ఒకరికి సలహా చెప్పబోయిన చోట కలహాలు వస్తవి. "పండు వలిచి చేతిలో పెట్టినట్లు" మాట్లాడుతారు కాని, ప్రయోజనం శూన్యం పదిమందికీ నచ్చచెప్పి స్వశక్తితో నిలబడవలసి రావటంవల్ల మానసికంగానూ, శారీరకంగానూ శ్రమపడవలసి వస్తుంది వ్యాపారసంబంధమైన ఉత్తర ప్రత్యుత్తరాలు అనుకూలమార్గంలో నడుస్తవి. ముఖ్య అవసరాలను గురించి యోచించకుండా చేతిలో ఉన్న డబ్బును వినియోగించవద్దు అవకాశాన్ని బట్టి కార్యం సాధించుకొనే మార్గం చూడటం మంచిది. ఏ సందర్భంలోను ముందుగా మాట మిగలవద్దు అధికారులను పరిచయం చేసుకో తగిన సమయం వారాంతంలో లాభవార్తలు తెలుస్తవి 29, 30 లలో కారణంలేని భయము, శుభవార్తలు, స్వల్ప ఆదాయం

* * *

ఈ వారము ధరలు

బంగారుధర వారం ఆరంభంలో తగ్గి 2 నుంచి బాగా పెరుగుతుంది. వెండిధర తేజీలోనే నిలుస్తుంది. నూలు, ప్రత్తి ధరలు కొద్దిగా మందీలోకి రాగలవు. నూవులధర సాధారణంగా ఉంటుంది. నూవులనూనె ధర కొద్దిగా మందీలోకిరాగలవు నూవుల ధర సాధారణంగా ఉంటుంది. నూవుల నూనె ధర కొద్దిగా పెరిగి నిలుస్తుంది. వేరుశనగ పప్పు ధర మందీ అవుతుంది పెసలకు కొంత గిరాకీరాగల అవకాశా లున్నవి ధనియాలకు తేజీ వస్తుంది. మిర్చి ధరలో కొద్ది మందీ వచ్చి నిలుస్తుంది. శనగలకు గిరాకీ రాగల సూచన లున్నవి. శిల్కువస్త్రాలకు ధరలు పెరుగుతవి.

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

మనస్సులో క్రొత్త క్రొత్త ఊహలు కలుగుతూ ఉంటవి. అవకాశం నిమిత్తం కొంచెం నిదానించక తప్పదు. ముఖ్యంగా ధనసహాయం చేయుగలవారు లభిస్తారు. వృత్తిలో మిమ్మలను ప్రోత్సహించి మంచి సలహా ఈయగలవారు లభిస్తారు. కుటుంబంలోనివారివల్ల మీ ప్రయత్నాలకు తగిన ప్రోత్సాహం దొరకకపోవచ్చు ఉత్తరదిక్కునుంచి అనుకూల వార్తలు తెలుస్తవి. ఏపని చేస్తే నష్టం వస్తుందో అనే ఆందోళన పోతుంది శ్రమను గురించి సందేహించవద్దు. ప్రయాణాలు మీరు అనుకున్న పద్ధతిలో సాగకపోవచ్చు ఆదాయము మామూలుగా ఉంటుంది గ్రంథపఠనము, మంచి విషయాలు తెలుసుకొనటము—వీటికి మంచి అవకాశం లభిస్తుంది సంగీత, సాహిత్యాది ప్రసంగాలలో పాల్గొనగల అవకాశాలున్నవి 29, 30 లలో శ్రమకు తగిన ఫలితం, పరోపకారం.

* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)


ఎవరు ఎన్ని రకాలుగా ప్రయత్నించినా మీ అభిప్రాయం మాత్రం స్థిరంగా ఉంటుంది. సుఖము, ధనము దక్కుతవి బంధువుల సహాయంతో మీ సమస్యలు సులభంగా పరిష్కారం అవుతవి మీ సుఖానికి, వినోదాలకు తగినంత ధనం లభిస్తుంది. ఉద్యోగకార్యకలాపాలలో శ్రమ ఉన్నా, మీ మాట ముందు చలామణీ అవుతుంది రకరకాల గాలి వార్తలు తరచూ మీ చెవికి వస్తూఉంటవి ఏ సందర్భంలోనూ వాటిని లక్ష్యపెట్టవలసిన అవసరం ఉండదు. త్రిప్పట విశేషంగా ఉన్నా, కార్యం ఫలిస్తుంది. కుటుంబంలో ప్రశాంతమైన కాలం. మీ క్రింద పని చేసేవారిని ఒక ప్రక్క కనిపెట్టి ఉండవలసిన సమయం పుణ్యకాలక్షేపాలు, యోగ్యమైనవారి మైత్రి లభిస్తవి 31, 1, 2 లలో నమ్మినవారివల్ల మోసం, దుబారా ఖర్చులు, స్నేహితులవద్దనుంచి శుభవార్తలు. ★

డాక్టర్ రాజు

బొమ్మల కథ

దేవిక 5





మత్కుణోపాఖ్యానము

ఒక ఊళ్ళో ఒక నల్లి కాపురముండెను. దానికి ఆశ ఎక్కువ. ఎంత ఆహారము దొరకిననూ సంతృప్తి నొందెడిదికాదు. ఒకనాడు దానిగృహము (మంచము) నకు ఒక అతిథివచ్చి విశ్రమించెను. అతడు చొక్కానుధరించియుండెను. నల్లి అదిచూచి ఆహా! నేను నా నివాసమిటనుండీతని చొక్కాలోనికి మార్చికొనినచో రక్తము కావలసినపుడల్లా త్రాగవచ్చునని దూరదృష్టితో ఆలోచించకయే నివాసము మార్చుకొనెను. ఆమరునాడే ఆయింటి చాకలివచ్చి ఆచొక్కాను తీసికొనివెళ్ళి కుళ్లుపోవుటకై ఉడకపెట్టగా అందు నల్లి ఉడికి చనిపోయెను.

నీతి—దురాశ దుఃఖానికి చేటు.

యలమంచిలి వెంకట సూర్యసుబ్రహ్మణ్యం (పుట్టకొండ)

* * *

అనుకొన్నది - అయినదీ

నేను ఒక "వ్యాసం" వ్రాద్దామని కూచుంటే ఒక "కథ" తయారయింది. అది నేను పత్రిక "బాలసాహితి"కి పంపించాను. ముందర ఎందుకైనా మంచిదని దానిమీద "వనితావాణి" అని వ్రాశా. చేరాసింది "కథకానికథ"కి పంపితే బావుంటుందా లేక "యువప్రపంచం"కి పంపితే బావుంటుందా అని ఆలోచించి చివరికి "పొట్టికథల"కి పంపిద్దామనుకున్నా. ఇంతకీ అది "ఉత్తరాలు" శీర్షికలో పడింది. "ఎప్పుడూ ఇంతే" అయినా "మనమూ మన దేహస్థితి" చూసుకుని పంపాలి. "గళ్ళనుడికట్టు"లా అర్థం కాకుండా ఉంటే తప్పు, అది కనీసం "హమేషా తమాషా"లో అయినా పడాల్సింది. మన "వారఫలాలు" బాగులేకపోతే దానికి ఎవరేంచేస్తారు. ఎందుకు చెప్పేనా బాబూ నా గోడంతావిని "కార్టూన్" చూసి నవ్వినట్టు నవ్వుతారేమో. "సీరియల్"గా నవ్వరుగా.

కొసరబాద లలిత (గుంటూరు)

* * *

వచ్చిన రాముళ్లు!

దొంగరాముడు, అగ్గిరాముడు, భలేరాముడు, బండరాముడు, శభాష్ రాముడు, టాక్సీరాముడు, బికారి రాముడు!

* * *

రానున్న రాముళ్లు!

చాకలి రాముడు, మంగలి రాముడు, రౌడీ రాముడు, బీడీ రాముడు, ఎండురాముడు, దండగ రాముడు, కరువురాముడు, గుడ్డి రాముడు.

—కె. అన్నపూర్ణాదేవి (మద్రాసు)


* * *

ప్రకటన

కళ్ళులేని కబోదుల్లారా! చెవుడున్న చెవిటోల్లారా!...మూడుకాళ్ళ ముసలమ్మలారా!...నాను చెప్పేదంతా ఈ చెవితో విని, ఆ చెవితో వదలివేయాలని నామనవి... అయ్యల్లారా!, వాడవాడల మారుమ్రోగి "శెబాష్" అని పీపులు చదును చేయించుకొన్న మా "డామా" కంపినీవారు, మీ ఊరి కొలువకుండా ఇంజనులేని పొగబండలో వచ్చారు...కనుక ఈ రోజు రాత్రి, 12గంటలకు మీ ఊరి ఎండిపోయిన చెరువులో మా పెద్ద డామా వేస్తారు. కాబట్టి మీమీ చాపలతో వచ్చి, మా "డామా" చూచి, కన్నీరు కార్చి, కొలువగట్టించి, మాకు తగిన బహుమతులు ఇవ్వవలసిందిగా మా డామా కంపెనీ వారు విడ్చుచున్నారు...హో-హో...

పెండు రాంబాబు (బందరు)

★





వాళ్ళ పాపాయి పుట్టిన రోజు వాళ్ళకు పండుగ. తమ పండుగను తలాకొంచెం పంచి పెట్టి పంచుకోడం విశాలా రామారావుల మంచితనానికి నిదర్శనం.

పాపాయి పుట్టిన రోజు పండుగను పురస్కరించుకొని వెన్నెల్లో విందు ఏర్పాటు చేశాడు రామారావు.

వెన్నెల భగవంతుడిచ్చేది.

విందు మానవుడు తయారు చేసేది.

మానవుడి ప్రయత్నానికి భగవంతుడి అనుగ్రహం కూడా తోడైతే బ్రతుకు బ్రతుకంతా వెన్నెల్లో విందులాగా పరిణమించగలదని దానికి ప్రత్యక్ష తార్కాణం విశాలా రామారావుల దాంపత్యజీవితం.

ఆ రోజు రాత్రి వెన్నెల జరీ అంచువచ్చిన పసిమి నిగ్గుల పట్టు చీర కట్టుకుని వాహ్యాళికి బయల్దేరిన దొరసానిలా వచ్చింది. విశాల అంతరంగంలా చల్లటిదీ రామారావు ఆతిథ్యంలా తీయటిదీ అయిన వెన్నెల తోటలో అడుగు పెట్టిన ప్రతి అతిథిని ముమ్మందుగా పలకరించింది. నవ్వుతూ ఎదురుగా వచ్చి అతిథులను పేరుపేరునా పలకరించి స్వాగత సత్కారాలు నెరపింది విశాల. విందు కేర్పాటు చేస్తూ ఎక్కడా తానై విహరిస్తున్నాడు రామారావు.

సాధారణంగా మంచితనమనేది అదృష్టదేవత చిన్నచూపుకు లోనుగావడం లోకంలో పరిపాటి. అపరిపాటికి మినహాయింపుగా కనిపించే అదృష్టవంతులు విశాలా రామారావు దంపతులు. విశాల హైస్కూల్లో పంతులమ్మ. రామారావు రివెన్యూ డిపార్టుమెంటులో ఉన్నతోద్యోగి. రకరకాల గందరగోళాలకు ఆటపట్టైన మహానగరంలో తరంగసంక్షుభితమైన కడలి నడుమ నెలకొన్న ప్రశాంతమైన దీవిలాంటిది వాళ్ళ మేడ. ఆ మేడలో అదొక ప్రత్యేక దాంపత్యసామ్రాజ్యం వాళ్ళది. అక్కడ అనునయాలే గాని ఆత్మాధిక్యతా ప్రదర్శనాలు లేవు. మన్ననలే గానీ మండి పడడాలు లేవు. అనురాగాలేగానీ అలిగి కూర్చోడాలు లేవు. 'పాలూ నీరూ' అనీ 'పూవూ తావీ' అని ఆదాంపత్యంలో భార్యాభర్తల స్థానాన్ని వింగడించి చెప్పడం హాస్యాస్పదంగా వుంటుంది. ఎవరు పాలు, ఎవరు నీరు? 'ఎవరు పూవు, ఎవరు తావి? పాలలో కలసిన తర్వాత నీరు కంటికి కనిపించదు. పూవు లేకపోతే తావికి అస్కారమేలేదు. భార్యాభర్తల్లో ఒకరిని కించపరచి, మరొకరిని మిదికెత్తే యిలాంటి ఉపమానాలు విశాలారామారావుల దాంపత్యంతో పోల్చుకోడానికి ససేమిరా పనికిరావు. కానీ ఏమాటకామాటే చెప్పుకోవాలి. అలా మగలస్న తర్వాత వాళ్ళల్లో ఒకరి వ్యక్తిత్వం బలీయం కావడంవల్ల రెండో వ్యక్తిత్వం మొదటి వ్యక్తిని అనుసరించుకుంటూ బ్రతుకు బాట, వెంట పయనించడం లోకంలో ఎక్కడ బడితే అక్కడ మనకు గోచరించే పరమసత్యం! అలాగైతే విశాలారామారావు దంపతుల్లో బలీయమైన వ్యక్తిత్వం ఎవరిది?

ఒక పట్టాన సమాధానం స్ఫురించని చిక్కు ప్రశ్న అదే! సాల్వుకాని క్రాస్‌వర్డ్ పజిల్‌లా నన్ను ఆశ్చర్యం పరిచే చిదంబర రహస్యం గూడా అదే!


"అదేమిటండీ మేష్టారూ! ఇక్కడేం చేస్తూ ఉన్నారు మీరు?"—హఠాత్తుగా ఊడి పడ్డాడు రామారావు. "ఎంతకూ మీరు కనిపించక పోయే సరికి ఒకవేళ ఫంక్షను సంగతి మరచి పోయారేమో ననుకున్నాను . . . . "

"అలాగైతే నా జ్ఞాపకశక్తిపట్ల మీకు బొత్తిగా నమ్మకం లేదన్నమాట!" దెబ్బతిన్నట్టుగా నొచ్చుకున్నాను నేను.

"అబ్బే, అదేం కాదండీ మేష్టారూ! అరవయ్యేళ్ళు వచ్చాయి కదా మీకు! అరులో మరులో అంటారు మరి! . . . ."

నాకు అరవయ్యేళ్ళు వచ్చిన మాట నిజమే! కానీ అలాగని ఓ యువకుడి చేతిలో వక్కి కొట్టడానికి మాత్రం మనస్కరించింది కాదు.

"నాజీవితంలో ప్రొద్దు పడమటికి వాలిపోయిం దన్న వాస్తవాన్ని నేనెందుకు కాదంటాను రామం!


రాంతకం రాజారాం

కానీ వయస్సు పైబడిన కొద్దీ మానవుడికి మళ్ళీ పసితనం వస్తుందంటారు. పసివాళ్ళకు డిటోగా ముసలివాళ్ళలోను జిహ్వాచాపల్యం కాస్త ఎక్కువన్న సంగతి నీకు తెలియంది కాదు మీరు మీ అమ్మాయికి పుట్టిన రోజు పండుగ చేసుకుంటున్నారనుకో! కానీ మమ్మల్ని ఆహ్వానించడం విందు భోజనానికే గదా!''

గొల్లున నవ్వేశాడు రామారావు. ''భలేవారండీ మీరు! ఇలాగే మరింకొంత సేపు వాదాన్ని కొన సాగిస్తే యిక్కడికి వచ్చిన అతిథులందరూ మా విందు భోజనాల మూలంగానే బ్రతుకుతున్నారని చెప్పినా చెప్పేయగలరు మీరు! రండి, రండి, మనకోసం వాళ్ళందరూ వేచి చూస్తుంటారు .'' గుత్తులు గుత్తులుగా విరగబూచిన మాని మల్లెపువుల మధుర సౌరభాల్లోనుంచీ నడిపించుకుని వెళ్ళినన్ను అతిథుల ఎదుట నిలబెట్టేశాడు రామారావు.

అక్కడ ఆడా మగా అందరూ కలిసి నలభై యాభై మందికి తక్కువగా లేరు. అంతస్తుల తారతమ్యాలు, వయోవిభేదాలు విస్మరించి అందరూ ఒక కుటుంబానికి చెందిన వ్యక్తుల్లాగా, సమవయస్కుల్లాగా కలిసి మెలిసి యిష్టాగోష్ఠిగా కాలక్షేపం చేస్తున్న ఆ అతిథులు, వాళ్ళచుట్టూ విశాలంగా నిల్చునివున్న పూలమొక్కల్లో పువ్వులతో బాటుగా పూచివున్న రంగురంగుల విద్యుద్దీపాల వింత సొబగులు, వాళ్ళ గుండెల్లో పండుగను పలికిస్తూ మింటికీ మంటికీ సరిగపోగులు జారవిడిచినట్టున్న పండు వెన్నెల—కన్నులకు విందుగా వున్న అదృశ్యాన్ని చూస్తూ నాలుగైదుక్షణాలపాటు అవశుడినై నిల్చుండి పోయాను.

''నమస్కార మండీ మేష్టారూ!''

కలకంఠి కూజితంలాంటి ఆమాటలు నాలో ముద్దుబారిపోయిన బాహ్యస్మృతికి గిలిగింతలు పెట్టాయి. అప్పటికిగానీ ఈపండువ కంతటికీ కారణభూతురాలైన పసిపాపను గురించి నేనించు మించుగా మరచిపోయానన్న సంగతి నాకు జ్ఞప్తికి రాలేదు. ఏదీ, ఎక్కడుందా అమ్మాయి? చుట్టూరా కలయ పరికించాను. దేవగన్నేరు చెట్టు చాటున ఎత్తయిన పీట మీద ఆణిముత్యంలా పొందికగా కూర్చుని ముద్దుగా చేతులు జోడించి నావైపు చూస్తోంది పద్మప్రియ.

పద్మ ప్రియ—అదే ఆ పాపాయి పేరు!

విశాల వేంకటేశ్వరస్వామి భక్తురాలు. అయిదారేళ్ళు అనపత్యురాలుగా వుండిపోయిన తర్వాత లేకలేక వరప్రసాదంలా కలిగిన తనపాపకు ఆమె పద్మావతి అనినామకరణం చేయడంలో విపరీత మేమీలేదు. అలాగే భక్తికంటే రక్తికే ప్రాధాన్యమిచ్చే రామారావుకు ఆపేరు అంతగా నచ్చకపోవడం గూడా సహజమే! కొంత మార్పుతో అతడు 'పద్మాప్రియదర్శిని' అన్నాడు.

''ఒద్దొద్దు. పద్మావతి అనడమే బాగుంటుంది'' అంది విశాల.

''ఏం — 'పద్మాప్రియదర్శిని' మాత్రం బాగుండదా ఏమిటి?'' అంటూ మరాం చేశాడు రామారావు.

అక్కడొకరి మధ్యవర్తిత్వం కావలసి వచ్చింది. ఆపనికి నేను సాహసించాను. తల్లిపెట్టిన పేరుకూ,

సబల

తండ్రి సూచించిన నామధేయానికి మధ్య నేను సాధించిన సామరస్యమే—పద్మప్రియ!

''రావలసిన ఆఖరు అతిథి గూడా వచ్చేశారు. ఇక విందు ప్రారంభం కావడానికి చెప్పుకో దగిన అభ్యంతరమేమీ లేనట్టే!'' బాకా వూదినట్టుగా విజ్ఞాపనం చేసుకున్నాడు రామారావు.

వడ్డనకోసం సిద్ధంగా వున్న వంటమనిషి నిమిషాల్లో ఆకులు వేశాడు. చూస్తుండగానే ఫలహారాలు ఆకుల్లోకి వచ్చేశాయి.

''అంతా బాగానేవుంది కానీండి రామారావు గారూ . . . .'' అందరూ ఉలికిపడ్డారు. నవ్వెన్ను

పేరయ్యగారు రామయ్యగారి కూతురు పెళ్ళి కుదర్చలేక బాధ పడుతున్నాడని విని ఆయనింటికి వెళ్ళాడు. రామయ్యగారు కట్నం ఇచ్చుకోలేడు. "రామయ్యగారూ, మీ కూతురికి కట్నం పుచ్చుకోనివాడూ, ఆస్తి బాగా ఉన్నవాడూ, అందగాడూ, చదువుకున్నవాడూ, గుణవంతుడూ, మంచి ఉద్యోగం చేస్తున్నవాడూ అయిన వరుడు కావాలి. అంతేనా?" అన్నాడు.

"అంతే బాబూ మీ దృష్టిలో ఎవరైనా ఉన్నారా?" అని అడిగాడు రామయ్యగారు.

"అబ్బేలేదు. మీ ఉద్దేశం తెలుసుకుని మరీ వెతుకుదామని."

బి. సి. రావు (కర్నూలు)

పొడిగించడాని కన్నట్టుగా వాక్యాన్ని మధ్యలో త్రుంచేసింది. డాక్టరు ధర్మవేణి.

''బాగాలేని దేమిటండీ?'' నలుగు రైదుగురు అతిథులు ఒక్కుమ్మడిగా ప్రశ్నించారు.

''ఏమాశ్చర్యం! బాగా లేనిదేమిటో నేనుచెబితే గానీ వూహించుకోలేరా మీరు? ఇంటి యిల్లాలేది?''

అందరి కళ్ళూ విశాల కోసం వెదికాయి.

''గేటు దగ్గర కనిపించడమే కనిపించడం! ఆతరువాత నామట్టుకు నాకు కనిపించనేలేదు విశాల. ఏమైనట్టు?'' మళ్ళీ ప్రశ్నిస్తూ రామారావు వైపు చూచింది ధర్మవేణి.

రామారావు మేడవైపు చూచాడు. మళ్ళీ అతిథుల వైపు చూచాడు. కాసేపు నీళ్ళునమిలి "బహుశా ఏదైనా కావలిసి వచ్చి యింటిలోపలికి వెళ్ళివుంటుంది. ఇప్పుడే వచ్చేస్తుంది'' అన్నాడు.

''అదేమిటో గానీ ధర్మవేణిగారూ! ఈ రోజు విశాల వాలక మంతా అదో రకంగా వుంది. నవ్వుతూ ఎదురొచ్చిం దనుకోండి. కానీ నిజం చెప్పొద్దూ! అది ఆవిడ మామూలు నవ్వుకాదు . . . .'' అంటూ హెడ్ మిస్ట్రస్ శాంతా దేవి సరిక్రొత్త వ్యాఖ్యానంతో ప్రసంగ రంగంలోకి ప్రవేశించింది.

''అబ్బే, ఉత్తపుణ్యానికి అవేం లేనిపోని సందేహాలమ్మా మీరు?'' వారించినట్టుగా అడ్డు తగిలింది. పెద్ద ముత్తయిదువ. ''ఇంట్లో సంబరమాయె! అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూచుకోవాలాయె! సాయంత్రానికల్లా అమ్మాయికి కాస్త నుస్తీ చేసి వుంటుంది. ఐనా అదేం చేస్తుంది?''

పెద్ద ముత్తయిదువ పుణ్యమా అని కాస్త వూపిరి తిప్పుకోగలిగాడు రామారావు. ''అవునండీ అవును. ఈరెండుమూడు రోజులుగా విశాలకొక క్షణం తీరిక లేదంటే నమ్మండి! అసలే అబ్బనా కారపు మనిషి . . . .''

''ఇంకా నయం! చంటిపిల్ల అన్నారుకారు...'' మయూరి క్రేంకరించినట్టుగా కిలారున నవ్వ సాగింది శాంతాదేవి.

అప్పటికి విశాలను గురించి తనకన్నా ఎక్కువగా తెలిసినట్టు తనను వేళాకోళం పట్టిస్తున్న శాంతాదేవి కేసి చురచుర చూడబోయాడు రామారావు. కానీ సభ్యతగా ఉండ దనుకున్నాడేమో, ఎంతో ప్రయత్నం మీద తనను తాను సంయమించుకొంటూ ముఖాన్ని మరో వైపుకు త్రిప్పుకున్నాడు. మరికొంతసేపు విశాల కనిపించకపోతే రామారావేం చేసేవాడో వూహించడం కష్టం! ఆయిబ్బందిలోనుంచీ హఠాత్తుగా అతనికి విముక్తి ప్రసాదిస్తూ అల్లంత దూరంలో ఆపద్బాంధవిలా ప్రత్యక్షమైంది విశాల.

''రక్షించావమ్మా విశాలా! నువ్వు లేని విందు మందులా వుంది మాపాలిటికి!'' అంటూ యిది వరకు చెలరేగిన ఊహాపోహలన్నింటిని రద్దుచేసి ఆ అతిథుల ధ్యాసనంతా ఆకులపైకి మళ్ళించింది డాక్టర్ ధర్మవేణి.

విందు జరుగుతుండగా నేనొకటి రెండు సార్లు విశాలవైపు పరకాయించి చూచాను. చూచినకొద్దీ హెడ్‌మిస్ట్రెస్ శాంతాదేవి అనుమానంలో ఎంతో కొంత నిజం లేకపోలేదనిపించింది. అందరినీ పరామర్శిస్తూ ఎవరెవరికి ఏంకావాలో అడిగితెలుసుకుంటూ విశాల ఉత్సాహంతో అటూ ఇటూ తిరుగుతున్న మాట నిజమే! కానీ ఆ ఉత్సాహం ఆమె ముఖంలోనుంచి ఉండి ఉండి అదృశ్యమైపోయి దాని స్థానంలో పరధ్యానం తాలూకు నీడలుదట్టంగా క్రమ్ముకుంటున్నాయి. అలా పరధ్యానం ఆవరించుకున్నప్పుడల్లా ఒకపని చేయబోయి మరొక పని చేస్తోంది విశాల.

అపరాధిని పట్టుకున్న రక్షకభటుడిలా ఒకసారి డాక్టరు ధర్మవేణి తన స్నేహితురాలి పరధ్యానాన్ని పసిగట్టేసింది గూడా!

''అదేమిటి విశాలా! ఒంట్లో బాగా లేదా ఏమిటి? చెప్పమ్మా తల్లీ! ఇక్కడ నువ్వు నీ మామూలు నవ్వులు నవ్వడం లేదని పుకారుగా

గూడా వుంది . . . ." అంటూ ఆమె జనాంతి కంగా విశాలను నిలదీసి అడిగింది.

"నాకేం ధర్మవేణీ! బాగానే వున్నానే! లేదండీ కాస్త తలనొప్పిగా వుంది. అందుకనేయిందాకాయింటిలోపలికి వెళ్ళి యింత అమృతాంజనం పట్టించుకునివచ్చాను" అంది విశాల.

విందు పూర్తి అయ్యేసరికి గంట పదికావచ్చింది. అతిథు లొక్కరొక్కరే సెలవు తీసుకుని యిళ్ళకు వెళ్ళిపోయారు. "ఈవేళప్పు డిక మీరింటి కెక్కడ వెళ్తారుగానీ, యిక్కడే పడుకోండి మేష్టారూ!" అన్నాడు రామారావు. భర్త ప్రతిపాదనను భార్య బలపరిచింది. హాయిగా వుంటుందని రామారావు మంచాన్ని వరండాలో వేయించాడు. వేయించి తానూ వాలుకుర్చీలో మేనువాల్చాడు.

పై అధికారుల జబర్దస్తీ, క్రింది ఉద్యోగుల అలసత్వం, ఎలాగైనా కట్టుబాట్లను ఉల్లంఘించ డానికే ప్రయత్నించే ప్రజల మనస్తత్వం మున్నగు విషయాల్లో కొంతసేపు లోకాలోకనంగావించి ప్రసంగంలో భార్యప్రసక్తిరాగానే "జనా మా విశాల వుంది చూచారా మేష్టారూ!" అంటూ నిటారుగా కూర్చున్నాడు రామారావు. "నేనొక్కణ్ణే వుండ బట్టే సరిపోయిందిగానీ, లేకుంటే ఈవిడ ఏమై పోయి వుండేదా అన్నదే నా దిగులు! ఈ చీరైతే బాగుంటుంది—అని నేనే ఎన్నిక చేయాలి. తల్లో పువ్వులుంచుకోరాదూ—అని నేనే సలహా చెప్పాలి. కాఫీ తీసుకున్నట్టు లేదే—అని నేనే జ్ఞాపకంచేయాలి. అంతెందుకు, ఆవిడ కెప్పుడైనా జబ్బుచేస్తే ఆ విషయం నా అంతట నేనై తెలుసుకొనేదాక తాను నోరు విడిచి చెప్పదు. ఇప్పటి కిప్పుడు గుప్పుమని అమృతాంజనం వాసనవస్తే తాకిచూచాను. తలనొప్పి మాటకేం గానీ, ఒళ్ళు కాలిపోతోంది. . . ."

"అలాగా రామం! ఏదైనా ఔషధం యివ్వలేక పోయావా?" అన్నాను.

"ఔషధాలకేం కొదవ మేష్టారూ! మా యింట్లో ఓ అలమారా నిండుకూ ఔషధాలే వున్నాయి. డాక్టర్ చదువుకోవాలన్న కోరికుండేది నాకు! పెళ్ళయ్యాక ఆ చదువు చదవకపోయినా ఆ పరిజ్ఞానం మాత్రం దానంత టదే లభ్యమౌతోంది" లేచి విల్చున్నాడు రామారావు. "నిద్రొస్తోంది. వెళ్ళి పడుకుంటాను మేష్టారూ! తెల్లవారుజామున చలివేస్తుందేమో, తలగడ క్రింద శాలువావుంటుంది తీసుకోండి" అంటూ అతడు లోపలికి వెళ్ళిపోయాడు.

రామారావు కుర్చీని ఖాళీచేశాడు గానీ అతడికి సంబంధించిన తలపులు నా మనసును ఖాళీ చేయ డములేదు. భగవంతు డొక పుత్తడిబొమ్మను తయారు చేసి, ప్రాణాలు పోసి, "ఇదిగో రామా రావ్! ఈ కానుకను స్వీకరించు" అంటూ విశాలను తనకు ప్రసాదించినట్టుగా భావిస్తాడు రామారావు. ఒక విధంగా చూస్తే అత డలా భావించడం సమం జసమే ననిపిస్తుంది. నిజానికి రామారావుకు దేవుడిచ్చిన భార్య విశాల! విశాల మందస్మితాలన్న నందనారామవనంత శోభల్లో తన బ్రతుకు నొక తీయని పాటగా వెలయించుకున్న రామా రావు ఒకప్పుడు మాయింట్లో వీధివైపు గదిలో వుండి కాలేజీలో చదువుకునేవాడు. శ్రీమంత కలిగిన కుటుంబంలో పుట్టినవాడు కాడు రామారావు. చిన్నప్పుడే తల్లిదండ్రులు గతించారు. శ్రీమంతు లయిన దూరపు బంధువుల ఔదార్య మొక్కటి మాత్రమే ఆసరాగా అతడు కాలేజీలో చేరాడు. చేరిన తర్వాత రెండు మూడేళ్ళు గడచిపోయాయి నాలుగో సంవత్సరం జరుగుతోంది. మార్చిలో అతడు చివరి పరీక్షలు వ్రాయబోతున్నాడనగా డిసెంబరులో ఓ విచిత్ర సంఘటన జరిగింది. ఆసంవత్సరం కుంభీపాతంగా వర్షాలు కురిశాయి. నదిలో వరదలొచ్చాయి. హేమంతం ప్రారంభ మైనా నదీజలంలో ఎరుపుదనమింకా విరిగి పోలేదు. ఒకనాటి సాయంకాలం షికారుగా వంతెనపైకి వెళ్ళాడు రామారావు సూర్యు డస్త మించినా యింకా చీకటి పడలేదు. ఉన్నట్టుండి వంతెనపైన గగ్గోలు చెలరేగింది. పడిపోయింది, పడిపోయిందీ అంటూ పదిమంది కలిసి ఏక కంఠంతో పెట్టిన కేకలు ఏక్షణాన్నయితే తనకు వినిపించాయో ఆక్షణాన వెనుకా ముందు చూడకుండా ప్రవాహం లోకి దూకేశాడు రామారావు. ప్రమాదవశాత్తుగా కాలుజారి ప్రవాహంలో పడిపోయిన ఓ అమ్మాయిని ఒకానొక యువకుడు రక్షించాడన్న వార్త నగర మంతటా వ్యాపించింది. ఆ యువకు డెవరంటే ఎవరని

18 పేజీలో

స్వయంవరం

దేవిక

ప్రశ్నించుకొని, రామారావని తెలుసుకుని ఉపన్యాస కులు, ఆచార్యులు, యింకా పురప్రముఖులు స్వయంగా అతణ్ణి వెదుక్కుంటూ వచ్చి అభినంద నలు అంద జేశారు. స్థానిక వారపత్రికలు అతడి ఫోటోను ప్రచురించి, ఆఫోటోక్రింద అతడి సాహ సాన్ని వేనోళ్ళ ప్రస్తుతించాయి.

ఐతే ఆ సన్మానాలన్నీ ఒక ఎత్తు. ఏ అమ్మాయి ప్రాణాలనైతే రక్షించాడో, ఆ అమ్మాయి తనజీవి తాన్ని అతనికే కైంకర్యంగా వినియోగించడానికి పూనుకోడం మాత్రమే ఒక ఎత్తు!

అవును. ఆ అమ్మాయే విశాల!

వేణుగోపాలస్వామి సన్నిధిలో నిరాడంబరంగా జరిగి పోయింది వివాహం.

చదువు పూర్తిగాకముందే పెళ్ళి. పెళ్ళి కాగానే కొత్తకాపురం. పరీక్షలో కృతార్థత, ఉద్యోగం. అందులో ప్రమోషన్ తరువాత కొన్నాళ్ళకు సంతానప్రాప్తి. దానిమ్మమొగ్గల్లాంటి బుగ్గలతో యింతింతలేసి చిలిపి కళ్ళతో అందాలు చిందే చిట్టిపాప . . ఒక్కమాటలో చెప్పాలంటే రామా రావు సంసారనౌక శరత్కాల పూర్ణిమా నిశీథంలో నిండుగా ప్రవహిస్తున్న నదీజలాలపైన చల్లగా జారిపోతున్నపూలతెప్పలా సాగిపోతోంది. కానీ ఎంతటి శిక్షావహమైన పడవ ప్రయాణమైనా ఒక్కొక్క చోట సుడిగుండం,ఒక్కొక్కప్పుడు ఎదురుగాలిలాంటి చిన్నచిన్న ఉపద్రవాలుండకపోవు. సరిగ్గా అలాగే రామా రావు సంసారంలో సైతం అప్పుడప్పుడూ ఏవో కొన్ని అవాంతరాలు చెలరేగడం కద్దు! చెప్పకుండా పెట్టకుండా నేరుగానట్టింటిలోకి వచ్చికూర్చున్నబంధుసత్తముడిలా ఒకప్పుడు విశాలకు తలనొప్పి వచ్చేస్తుంది. తెల్లవారు జామున నిశాసుందరి పమిట చెరగు విసురులా వచ్చి పోయిన ఒకానొక మంచుసోనతాకిడికి కందిపోయిన తమ్మిపూవులా మరొకప్పుడు ఆమెముఖం యించుక ముకుళించుకపోతుంది. వేరొకప్పుడు అనా రోగ్యపు చిన్నెలేమి లేకపోయినా ఆమె అదొక మాదిరిగా దిగులుముఖం పెట్టి "ఎందుకోగానీ మనసేమీ బాగుండటం లేదండీ" అనేస్తుంది.

రామారావుకు సంబంధించిన తలపులన్నీ ఒక ముగింపుకు వచ్చేశాయి. ఇక నిద్రపోవడమే తరువాయి! నాకూ నిద్రకూ మధ్య వెన్నెల విరగ బడి కాస్తోంది. వెన్నలంతా మేసి ఏరు నెమరు వేసే మాట నిజమౌనో కాదోగానీ, వయసు ఉడిగిన ముదిమి రోజుల్లో గతస్మృతులను నెమరు వేసుకోడ మొక్కటే మానవుడికి ముఖ్యమైన కాలక్షేపంగా పరిణమిస్తుంది.

తాలూకాఫీసులో టంగుమని గంట మ్రోగింది. ఒక్కటే గంట. కుంభకర్ణుడి మహోదరంలో పడిన చాక్‌లెట్ ముక్కలా ఆ ఘంటారావం నీరవ నిశ్శబ్దంలో కలిసి మటుమాయమైపోయింది.

మళ్ళీ అయిదు నిముషాలు గడచి పోయాయి. నాకోసం నిద్రాదుర్గ సింహద్వారాలు విచ్చుకుంటూ విచ్చుకుంటూవున్నాయి. అంతలోబాహ్యజగత్తునుంచీ ఏదో అలికిడి వినరావడంతో అవి తటాలున మూసు కున్నాయి. వినిపించింది తలుపుతెరచిన సవ్వడి. కళ్ళు తెరచాను. "నిద్రపట్టలేదా రామం?" అన్న ప్రశ్న నాలుక చివరిదాకా వచ్చి అక్కడే ఆగిపోయింది. బయటకు వచ్చిన వ్యక్తి రామారావుగాదు. విశాల!

"ఏమిటమ్మా విశాలా! శిరోభారానికి శీతల పవనం దివ్యౌషధ మనుకున్నావా ఏమిటి? జబ్బుగా వున్నప్పుడు యిలా అర్ధరాత్రి సమయంలో బయ టికి రావచ్చునటమ్మా! తప్పుకాదూ! వెళ్ళిపడుకో తల్లీ!" అన్నాను.

"ఏం చేయమంటారు మేష్టరు గారూ! నిద్ర పోవాలనే ప్రయత్నించాను. కానీ ప్రయత్నం ఫలిం చింది గాదు. ఈ రాత్రి కిక నిద్రపట్టే సూచనలు గూడా లేవు . . . ." అంది విశాల.

"అదేమిటమ్మా! నీమాటల ధోరణిని బట్టి చూస్తే నా కేమిటో అనుమానంగా ఉంది. నిద్ర పట్టక పోవడానికి అనారోగ్యంగాకుండా మరేదైనా కారణం వుందా ఏమిటి?" ప్రశ్నిస్తూ విశాలవైపు చూస్తున్నాను. వెన్నెల కేసి చూస్తున్న విశాల కళ్ళలో కన్నీళ్ళు గిర్రున తిరుగుతున్నాయి.

వాలుకుర్చీ కానుకుని నిల్చుంది విశాల. ఆక్షణాన ఆమె మూర్తీభవించిన శోకంలా వుంది.

"చెప్పమ్మా చెప్పు. ఒక రిద్దరితో చెప్పుకుంటే గానీ విచారం తగ్గదు. చింతలకూ వంతలకూ చోటు లేని ఆనందలోకాలే నీ విహారభూములని నే నింత వరకూ అనుకునేవాణ్ణి. ఈ రోజిదేమిటో విపరీతంగా ఉంది . . . "

సంల

"మీరేకాదండి మేష్టరుగారూ! మావారు గూడా అలాగే అనుకుంటారు ఈ విశాల జీవితంలో ఆంతరంగికమైన ఆవేదనలు కొన్ని అంతర్లీనంగా దాగి వున్నాయన్న విషయం ఎవ్వరికీ తెలియదు .. "

రామారావు ఖాళీ చేసి వెళ్ళిన కుర్చీలో కూర్చుంది విశాల. మానసికోద్వేగం కాస్త చల్లబడటం కోసమన్నట్టుగా ఆమె ఒకటిరెండు నిముషాలు మౌనంగా కూర్చుండి పోయిన తర్వాత, గద్గదికమైన కంఠంతో మెల్లగా ఉపక్రమించింది —"ఈరోజు నాకొక దుర్వార్త అందిందండీ మేష్టరుగారూ! మా నాన్న గారు చనిపోయారు . . ."

"చనిపోయారా! చనిపోతే కన్న కూతురివి నువ్వు చివరిచూపుకోసం వెళ్ళలేకపోయావటమ్మా !" విస్మయంతో ప్రశ్నించాను

"ఈ మందభాగ్యురాలికి అంతటి అదృష్టం గూడానా మేష్టరుగారూ ! నాన్నగారు చనిపోవడం రెండు వారాల క్రిందట! ఆ మాట నాకు చెప్పి పంపాలన్నధ్యాస గూడా అక్కడెవరికీ లేకపోయింది "

విచార సమయంలో వివరాలను ఏకరువుపెట్ట వలసిందని అడిగేపాటి తెగువ నాకు లేదు. నా తటపటాయింపును యిట్టే కనిపెట్టగలిగింది విశాల.

"తల్లి చనిపోతే తండ్రి దాయాది—అంటారు. నా పట్ల ఆమాట అక్షరాలా సార్థకమైంది. మా పిన్నమ్మను గయ్యాళిగంప అంటే వాస్తవాన్ని కించపరిచి చెప్పినట్టవుతుంది. ఆమె తలలోంచి ఎగిరిపోయే వాళ్ళు ఆమె పిల్లలు. ఐనా వాళ్ళే నాన్నగారికి ఆత్మీయులుగా కనిపించారు. ఆయన నన్ను శత్రువుగా భావించారు. కానీ ఆయనకు నిజం తెలిసి వస్తుందనే, అనుకున్నాను ఏనాటికైనా ఆయన నన్ను వెదుక్కొంటూ వచ్చి నాయింట కాలుమోపగలరనే అనుకున్నాను. ఆ ఆశ గూడా అడియాసే అయిపోయింది . . . ."

మళ్ళీ ఒకటి రెండు నిమిషాల నిశ్శబ్దం.

"పిన్నమ్మ పాలిటికి నేను పానకంలో పుడకలా కనిపించేదాన్ని. ఈ పీడ ఎప్పుడెప్పుడు విరగడవుతుందా అని ఆమె కాచుక కూర్చుంది ఆమె ఉద్దేశానికి అనుగుణ్యంగా ఈడు రాకమునుపే నాకు పెళ్ళయిపోయింది. మా చుట్టాల్లో వెంకటనరసయ్యగారని ఒకాయన వుండేవారు. ఆస్తిపాస్తుల్లోగానీ, దర్జాలోగానీ ఆయ నొక పిల్లజమీందారులాంటివాడు నన్ను తన యింటి కోడల్నిగా చేసుకోడానికి ఆయన ముందుకొచ్చాడు. . . . "

ఇక్కడ కాసేపాగి, నిశ్చలంగా నావైపు చూచింది విశాల— "ఆయనలా ముందుకు రావడానికి కారణమేమిటో చెప్పమంటారా మేష్టరుగారూ! ఈ భూ ప్రపంచకంలో తన కుమారుడికి పిల్ల నివ్వడానికి సాహసించే తల్లిదండ్రు లెవరూ వుండరేమోనన్న సందేహమే అందుకు కారణం! ఆ కుమారుడి కప్పటికే ముప్ఫయియేళ్ళు మొదటి భార్య చనిపోయింది. ఆ వయసుకే అతడిలో వృద్ధాప్యపు లక్షణాలు పొడసూపుతున్నాయి. మనిషి కంకాళంకంటే మెరుగ్గా

లేడు కొని తెచ్చుకున్న జబ్బుల మూలంగా అతడు కృంగి కృశించిపోయాడు నా అదృష్టమనండి, దుర దృష్టమనండి—పెళ్ళయిన తర్వాత ఆరు మాసాలకే అతడు చనిపోయాడు . . ''

అదొక స్వగతంలా ఆత్మకథా కథనాన్ని కొన సాగిస్తోంది విశాల—

విశాల తండ్రిపేరు నరసింహంగారు అల్లుడి మరణవార్త చెవిలో పడగానే ఆయన బుర్ర చురుగ్గా పని చేసింది. వెంకట నరసయ్యగారి ఆస్తిలో ఎంతో కొంత విశాలకు సంక్రమించకపోదు. శారదా చట్టాన్ని భంగపరచడమైతే జరిగిందిగానీ, కోర్టు కెక్కించ డానికి తగిన వయస్సింకా విశాలకు రాలేదు. అందాకా ఆమె నేం చేయాలన్న ఆలోచనతో ఆయన కొంత కాలం కొట్టుమిట్టాడిపోయాడు. ఆ ఆలోచనకు పర్యవసానంగా అర్థాంతరంగా ఆగిపోయివుండిన విశాల హైస్కూలు చదువు మళ్ళీ కొనసాగింది. జీవితపు వైకుంఠపాళీలో పాములను తప్పించుకుంటూ విశాల ఒక్కొక్కటిగా నిచ్చెనలను అందుకోడం గూడా అప్పుడే ప్రారంభమైంది. స్కూలు ఫైనల్లో పాఠ శాలకంతా ప్రథమస్థానంలో ఉత్తీర్ణురాలుగావడంతో కాలేజీలో చేరడానికి ఆమెకు స్కాలర్‌షిప్ లభిం చింది

''ఇంటిదగ్గర పడుండక ఆడదానికి చదువులెందు కండీ! అంతంత పెద్ద చదువులు చదివాక దాని కళ్ళింక నేలవైపు చూస్తాయా'' అంటూ అడ్డు తగిలింది పినతల్లి.

''నేలవైపు చూడకుండా వుండటమే మనకు కావలసింది. ఆ ఆస్తి సంగతి తేలేదాకా మనం దాని యిష్టానికి వ్యతిరేకంగా నడవగూడదు. . . .'' అంటూ భార్యకు నచ్చజెప్పుకున్నారు నరసింహం గారు

వీలైనంతలో సంపాదించడ మొక్కటి తప్పితే నరసింహంగారికి మరొక పని చేతగాదు పొదుపుగా వాడుకుంటే ఆయన సంపాదన ఆ కుటుంబానికి చాలకపోయేటంత తక్కువ గూడా కాదు. కానీ ఆ యింటి యిల్లాలి కోరికలు అగ్నిగుండంలోనుంచీ పైకిలేచే జ్వాలాజిహ్వల్లాంటివి అజ్యంపోసినకొద్దీ అవి విజృంభించేవేగానీ, ఉపశమించేవిగావు తానూ, తన బిడ్డలు, తన చుట్టాలు మినహాగా మిగిలిన ప్రపంచం ఏమైపోయినా పట్టించుకోని స్వభావం ఆమెది. ఆమె నరసింహంగారిని తన కోరికలుతీర్చే సాధనంగా మాత్రమే చూచింది ఆమె పెంపకంలో బిడ్డలకు గూడా అలాంటి భావమే ఏర్పడింది వేళకు వంట గాదు పిల్లలు బడికి వెళ్ళరు బద్ధకించినప్పుడల్లా హోటల్లోనుంచీ, కారియర్‌తో భోజనం తెప్పించు కుంటారు పిల్లలకు చదువు చెప్పడాని కొక టీచరు యింటికే వస్తాడు హోటల్ భోజనం ఆరోగ్యా నికి సరిపడదు భయభక్తులు లేకపోవడంవల్ల ప్రయివేట్ మాష్టారిదగ్గర పిల్లలకు చదువురాదు కలుపు బలిసిపోతున్న పంట పొలంలా అపమార్గాలు విచ్చలవిడిగా చెలరేగుతున్న ఆ సంసారంలో ఏమీ చేయలేని నిస్సహాయకరమైన పరిస్థితుల మధ్య విలవిలలాడిపోసాగారు నరసింహంగారు ఎవరికోస మైతే తాను అహరహమూ శ్రమిస్తున్నాడో, వాళ్ళ దృష్టిలో పూచిక పుల్లకన్నా హీనంగాపరిగ ణింపబడుతున్న మానవు డెవడైతే వున్నాడో వాడు భగవత్సృష్టిలోని నికృష్ట ప్రాణుల్లో ప్రథమంగా లెక్కింపదగినవాడు. ఆ చీకటి బ్రతుకులో నర సింహంగారి కొక్క ఆశాకిరణం మాత్రమే మిగి లింది. విశాలమూలంగా వో అయిదంకెల పెద్ద మొత్తం తన చేతిలో వూడి పడుతుందనీ, అంత టితో తన కుటుంబంలో నవజీవనం ప్రారంభమవు తుందనీ ఆయన భావింపసాగారు!

కానీ ఆ మొత్తం ఎంతవరకూ సద్వినియోగం కాగలదని యోచించే వోపిక మాత్రం ఆయనకు బొత్తిగా లేకపోయింది.

సదరు నరసింహంగారికి నగరంలో రామేశంగారని ఓ అడ్వొకేటు మిత్రుడు దొరికాడు. చేబట్టిన ప్రతి కేసునూ, తన కొక శాశ్వతభృతిగా మలచు కోడంలో సిద్ధహస్తుడైన రామేశంగారు వెంకట

మా పాప

యం. యల్. నారాయణస్వామి

మా పాప రూపం
అనురాగదీపం,
మా పాప మాటలు
ముత్యాల మూటలు!
మా పాప పాటలు
పండిన పంటలు,
మా పాప ఆటలు
మల్లియల తోటలు,
మా పాప రాగము
రతనాల హారము,
మా పాప వేడుకలు
చూడ ముచ్చటలు.

నరసయ్యగారి ఆస్తిలో విశాల కొక పెద్ద వాటా లభించేదాకా తనకు నిద్రపట్టదని తలగడగా విని యోగించుకోదగిన తనా న్యాయ శాస్త్ర గ్రంథం మీదుగా శపథం చేశారు దుర్భర పరిస్థితుల్లో తల మునకలైవున్న క్లైయింట్ల దగ్గర ఫీజు పుచ్చుకోడం తన పాలిసీకి విరుద్ధం గనుక ఈ కేసును తాను ఉచి తంగానే నిర్వహింపగలనని అభయం గూడాయిచ్చారు.

అంతటితో వూరుకున్నారుగారు రామేశంగారు!

నగరంలో జరిగే సభల్లోనూ, సమావేశా ల్లోనూ తరచుగా గంభీరోపన్యాసాలివ్వడం రామేశం గారి వివిధ వ్యాసంగాల్లో ఒక్కటి ఆ ప్రసంగాల్ని విన డానికి అలవాటు పడిన శ్రోతలు ఆయన ఉపన్యాస ధోరణిలో ఓ అపూర్వమైన విశేషాన్ని గమనించి ఆశ్చర్యచకితులైపోయారు అగ్గిపెట్టెల కంపెనీ వార్షికోత్సవంలో మాట్లాడమన్నాసరే, ఆడవాళ్ళను గురించి విధిగా ఓ అరగంటసేపు దూషించడం రామేశంగారి అలవాటు లోకంలోని అన్ని అనర్థా లకూ స్త్రీవిద్యే మూల కారణమనీ, ఆ అనర్థాల నుంచీ బయట పడడానికి ఘోషా పద్ధతి ఒక్కటే తరణోపాయమనీ ఎలుగెత్తి చెబుతూ వచ్చిన రామేశం గారు ఉన్నట్టుండి ఓ శుభ ముహూర్తాన వితంతు వివాహం ధర్మసమ్మతమేనని ఓ సరిక్రొత్త గ్రామ ఫోను రికార్డుకు ప్రారంభోత్సవం చేసేశారు. ఆనాటినుంచీ వితంతు వివాహావశ్యకత ఆయన ఉప న్యాసాల్లో ఒక ముఖ్యాంశమైపోయింది

రామేశంగారి ఈ విచిత్ర ప్రవర్తనకు వెనుక నిక్షి ప్తమైవున్న దూరాలోచన చాలామందికి తెలిసింది గాదు. ఆయనగారికి బి యల్. పట్టం పుచ్చుకుని కొత్తగా బోర్డు కట్టిన కుమారుడున్నాడు. ఆ జూనియర్ లాయరుకు విశాలను ముడిపెడితే వృత్తి ప్రారంభించిన క్రొత్తలో అంతగా ప్రాక్టీసు రాకపోయినా అతడు సర్దుకోగలడని రామేశంగారు తలపోశారు!

ఆనాటికింకా కాలేజీలో చదువుకుంటూవుంది విశాల తన చుట్టూరా క్రమ్ముకుంటున్న విష వాతావరణాన్ని ఆమె సులభంగానే పసిగట్ట గలిగింది. అందులోనుంచీ బయట పడకపోతే తన జీవితానికి కాంతిగానీ, తన మనసుకు శాంతిగానీ వుండబోవని గూడా ఆమె గ్రహించింది ఆదినుంచీ ఆమెను ఆదు కుంటూ వచ్చిన అదృష్టరేఖ యిక్కడ గూడా తన ప్రభావాన్ని చూపించింది. ఓ రోజు సాయంకాలం హాస్టలుకు తిరిగి వచ్చేసరికి గది ఎదుట బెంచీపై కూర్చుని విశాలకోసం వేచి చూస్తున్నారు వెంకట నరసయ్యగారు ముసలిముప్పులో తనను కోర్టు కీడవడం న్యాయం కాదనీ, ఏదో ఒక రాజీ సద్ధతికి ఒడబడవలసిందనీ ఆయన విశాలను దీనంగా అర్థిం చారు. వ్యాపారధోరణి ప్రదర్శించి ఆ వయోవృద్ధుడి మనసుకు నొప్పి కలిగించలేకపోయింది విశాల. చెక్కుమీద తనకు తోచిన సంఖ్యవేసి, మడిచి విశాల చేతిలోపెట్టి వెంకట నరసయ్యగారు తిరిగి చూడ కుండా వెళ్ళిపోయారు

విశాల కోర్టులో జరుగుతున్న కేసును ఉపసంహ రించుకున్నదన్నవార్త నరసింహంగారికి కాస్త ఆల స్యంగా చేరింది. ఆరోజు టపాలోనే ఆయనకు విశాల దగ్గరనుంచీ ఎంతో కొంత పైకం గూడా ముట్టింది. ఐతే ఆ ముట్టిన పైకానికీ, విశాల మూలంగా లాభా శించిన మొత్తానికీ ఎందునా పొంతన లేకపోవడంతో నరసింహంగారు అగ్గిమీద గుగ్గిలమైపోయారు విశాల పినతల్లి నిర్విరామంగా కారాలు, మిరియాలు నూర సాగింది దూషణ భాషణాలు వర్షించి, వికట తాండ వాలు సలిపిన తర్వాత ఆ భార్యా భర్తలిద్దరూ కలిసి కట్టుగా తమ కిక విశాలతో సంబంధ బాంధవ్యాలు లేవని, తమకు తామే తెగతెంపులు చేసుకున్నారు

నగరంలో రామేశంగారు స్థైరం అలాంటి ఎదురుదెబ్బే ఒకటి తినక తప్పిందిగాదు వట్టి మాటల కృతజ్ఞతతో సరిపెట్టకుండా కేసును నడిపించి నందుకు ఆయనకు యథోచితమైన ప్రతిఫలం చెల్లించేసింది విశాల. తనపట్ల విశేషమైన ఆద రాన్ని ప్రకటిస్తూ, మాటి మాటికీ నోట్సులిచ్చి విచ్చేసి తన యోగక్షేమాలు కనుక్కుంటున్న ఆ తండ్రీ కొడుకుల సౌజన్యానికి కృతజ్ఞతను వెలిబుచ్చి

సబల

వాళ్ళావిధంగా తనకోసం తమకు శ్రమ కలిగించుకోడం భావ్యంకాదని కూడా విశాల విన్నవించుకుంది

అంతటితో చిక్కులన్నీ పరిష్కారమైనట్టే కనిపించాయి. కానీ, మానవ జీవితంలో చిక్కులనబడేవి ఒక స్థలానికీ, ఒక కాలానికీ పరిమితమైనవిగావు. అవి ఎప్పుడంటే అప్పుడు, ఎక్కడబడితే అక్కడ ప్రత్యక్షమవుతుంటాయి. విశాల జీవితంలో సైతం కొత్త చిక్కులు కొన్ని ఉత్పన్నమయ్యాయి.

అందచందాలకుకొలబద్దలులేవు.ఎవరిఅందంవాళ్ళది. కానీఅందరినీ మైమరపింపుకు గురిచేసే అందచందాలు ఏ ఒక్క వ్యక్తినైనా ఆశ్రయిస్తే ఆ వ్యక్తి రక రకాల యిబ్బందులకు లోనుగావలసి వుంటుంది. అయాచితంగా 'అందాలరాణి' బిరుదానికి పాత్రురాలైన విశాల విషయంలో అలాంటి యిబ్బందులే ప్రారంభమయ్యాయి.

ప్రారంభం కావడం అందువల్లనే అయినా అవి పెచ్చుపెరిగి పోవడానికి వేరొక కారణం తోడైంది. అందాకా వట్టి పూవే విశాల! సంపన్నురాలు గావడంతో ఆ పూవుకు తావి గూడా సమకూరినట్టయింది.

భృంగకుమారుల్లాంటి విద్యార్థులు విశాలను కథా నాయికగా వరించి తమ ప్రేమాయణాలకు శ్రీకారాలు చుట్టేశారు.

ఒక విద్యార్థి రెప్ప లల్లార్చకుండా తదేకదృష్టితో విశాలవైపు చూస్తూ కూర్చునేవాడు మరొకతను స్వవిరచిత విరహ గీతికలు ఆలపించేవాడు వేరొక యువకుడు ఏదో ఒక వ్యాజంతో విశాలతో మాట్లాడడానికి ప్రయత్నించేవాడు. తద్విధంగా ఆ ప్రేమసమాజంలో పది పన్నెండు మంది సభ్యత్వం స్వీకరించారు. పార్టీల్లో, వర్గాల్లాగా ఆ సమాజంలో మళ్ళీ రెండు చీలికలు. పైకి బుద్ధిమంతుల్లా కవిపిస్తూ, రోజు కొక్క ప్రేమలేఖ వ్రాసిపడేసే మిత వాదులు కొందరైతే, ప్రేమ లేఖలతోబాటు ఖయస్లా క్రాఫింగ్ చెరుపుకుని, దేవదాసులా దిగులు ముఖంపెట్టి, నిరాశతో, నిట్టూర్పులతో అలమటించి పోయే అతివాదులు కొందరు.

జీవితంలో ఎన్నడూ యిలాంటి విపత్కర పరిస్థితిని ఎదుర్కోలేదు విశాల. ఇందరు మగరాయళ్లలో ఎవరినో ఒకరిని తన జీవిత నౌకకు కర్ణధారిగా ఎన్నుకుంటేనేగాని వీళ్ళు తనను బ్రతకనిచ్చేటట్టులేదు. కానీ ఎలా ఎన్నుకోడం? శివధనస్సును విరిచినవాడే నాకు పతి—అంది సీత. మత్స్య యంత్రాన్ని త్రుంచినవాడే నాకు భర్త—అంది ద్రౌపది. ఆవిధంగా తనేం పరీక్ష పెట్టగలదు విశాల ?—

ఇంతవరకూ తన ఆత్మకథను చెబుతూ వచ్చిన విశాల, "మిగిలిన కథ మీకు తెలిసిందే" నంటూ ముక్తసరిగా ముగించింది.

నేను విభ్రాంతపోయాను.

"హిమముంచులో సూర్యబింబంలా వాస్తవం నాకేమంత స్పష్టంగా భాసించడంలేదమ్మా. విశాలా! అలాగైతే నువ్వు గూడా ఆ ప్రేమాకుల చిత్తులకందరికీ ఓ పరీక్ష పెట్టదలచుకున్నావన్నమాట! కొంపదీసి నువ్వు తలపెట్టిన పరీక్ష నదిలో పడిపోవడం కాదుగదా!"

విశాల నిరుత్తర. అవనతముఖి. ఆమె వాలకం చెప్పకనే చెబుతోంది—నా వూహ అక్షరాలా సత్యమని!

రాత్రి రెండు గంటలవేళ. పుచ్చపువ్వులాంటి వెన్నెల. వెన్నెల్లో విరిసి నవ్వుతున్న పువ్వులు. మంద పవనంతో కలిసి వస్తున్న సుమపరిమళాలు. ఎట్ట యెదుట తన జీవిత సహచరుణ్ణి ఎన్నుకోడంకోసం మరెవ్వరూ కలలోనైనా వూహించడానికి వీల్లేని సాహసానికి పూనుకున్న విశాల! ఆక్షణాన అనిర్వచనీయమైన అలౌకికానుభూతి ఒకటి నా మానసాకాశమంతటా తెరలు తెరలుగా వ్యాపిస్తోంది.

"వివాహం లాటరీలాంటిదంటారు గదండీ మేష్టరుగారూ! నా పట్ల ఆ సూక్తి నిజంకాలేదని తెలుపుకోడానికి నేను సంతోషిస్తాను. నా సాహసానికి తగిన మూల్యం లభించింది. నీడలా నన్ను వెన్నంటిన వాళ్ళు, పీడలా ఒక పట్టాన వదిలిపెట్టనివాళ్ళు, వంతెనపైన మట్టిబొమ్మల్లా నిలబడివుండగా ఎవరి పేరైతే నా కంతవరకూ తెలియదో, ఎవరి జీవితమైతే నాకు అపరిచితమో అట్టి వ్యక్తి ఒకరు నన్ను రక్షించడంకోసం నదిలో దూకడం జరిగింది. విచిత్రంగా లేదా మేష్టరుగారూ!"

విచిత్రం మాట దేవుడెరుగు! ఒకానొక అమంగళం స్ఫురించడంతో నా ఒళ్ళు గగుర్పొడిచింది.

"చూడమ్మా విశాలా! నువ్వింతదూరం నీ కథ చెప్పుకొచ్చాక నేను నిన్ను మందలించడానికి పూనుకుంటున్నానని మాత్రం అనుకోవద్దు. ఎట్టి పరిస్థితిలోనూ, ప్రాణాలతో చెలగాటం భావ్యంగాదు. ఎవరో ఒకరు నిన్ను కాపాడడంకోసం నదిలో దుముకుతారన్న నమ్మకం నీకుండవచ్చు కానీ కీడెంచి మేలెంచడం ఎప్పుడూ మంచిది. . . ."

"ఆంతరంగికమైన ఆవేదనల్లాగానే ప్రతి వ్యక్తికీ ఆంతరంగికమైన రహస్యాలు గూడా కొన్ని వుంటాయంటే మీ రొప్పుకుంటారా మేష్టరుగారూ!'

"రహస్యమా! ఏమిటమ్మా అది?" నా ఉత్కంఠకు ఎల్లలే లేవు.

"ఎవరితోనూ చెప్పబోవడంలేదని హామీ యివ్వగలరా మేష్టరుగారూ?"

అలాగేనని హామీ యిచ్చాను.

"చివరికి మా వారితోనైనాసరే!"

ఈ షరతుకు సైతం అసందిగ్ధంగా అంగీకారం ప్రకటించాను.

"నాకు ఈత బాగా వచ్చు" అంది విశాల ★

భూగర్భంలోనికి సాహసయాత్ర

25-వ పేజీ తరువాయి

"ఆర్నెసాక్నుస్సెమ్! పెద్ద శాస్త్రజ్ఞుడూ, సిద్ధుడూ, యాత్రికుడూ అయిన పదహారవ శతాబ్దపు పండితుడేనా మీరనేది?"

"అంతే"

"ఐస్‌లాండ్ సాహిత్యశాస్త్ర రత్నాలలో ఒకడు?"

"అవును."

"ప్రపంచ ఖ్యాతి కలవాడు?"

"ఆయనే."

"ధైర్యంతో సమానంగా ప్రతిభ కలవాడు?"

"మీకు ఆయన సంగతి బాగా తెలిసినట్లుంది"

మా పెదనాన్న సంతోషం పట్టలేకపోయాడు. హెర్ ఫ్రిడరిక్సన్ వైపు ఆశతో చూశాడు.

"ఏవీ, ఆయన రచనలు?"

"ఆయన రచనలేనా! ఐస్‌లాండ్‌లో ఒక్కటి కూడా లేదు!"

"ఏమిటీ! ఐస్‌లాండ్‌లో ఒక్కటి కూడా లేదా?"

"ఐస్‌లాండ్‌లోనే కాదు—మరెక్కడా లేదు."

"ఎందుచేత?"

"1573 లో ఆర్నెసాక్నుస్సెమ్‌ను మతాధికారులు దండించి ఆయన పుస్తకాలన్నీ తగల బెట్టారు కాబట్టి."

"మంచిది! బాగుంది!" అని అరిచాడు మా పెదనాన్న, ప్రొఫెసర్ ఫ్రిడరిక్సన్ ఆశ్చర్య పడేట్లుగా.

"అదేమిటి?" అన్నారు.

"అవును! అంతా అర్థమయి పోయింది. సాక్నుస్సెమ్ తన రహస్యం 'క్రిప్టోగ్రామ్' లో ఎందుకు దాచాడో అర్థమయింది.

"రహస్యమా?" అని అరిచారు హెర్ ఫ్రిడరిక్సన్ కుతూహలంతో.

"రహస్యమే—రహస్యం—అంటే—" అని తడబడ్డాడు మా పెదనాన్న.

"మీ కేదైనా వ్రాత ప్రతి దొరికిందా?" అని అడిగారు హెర్ ఫ్రిడరిక్సన్.

"లేదు .... నేను .... ఏదో వూహించాను."

"సరేలెండి" అన్నారు హెర్ ఫ్రిడరిక్సన్, తన అతిథి ఏమిటో చెప్పడానికి సందేహిస్తున్నాడని గ్రహించి. "మా ద్వీపంలోని ఖనిజాలు పరీక్షించకుండా వెళ్లిపోతారా?"

"అబ్బే అదేమీలేదు కాని నాకన్నా ముందే ఎందరో ఇక్కడికి వచ్చి వెళ్లి ఉంటారు" అన్నాడు మా పెదనాన్న.

"అవును. ఓలాఫ్‌సన్, పోఫెల్సన్‌లు, ట్రాయిల్, గైమార్డ్ రాబర్ట్‌లు ఇంకా ఎందరో వచ్చారు. పరిశోధనలు జరిపారు కాని, జరపవలసినది ఎంతో ఉంది"

"అలాగా?" అని మా పెదనాన్న నెమ్మదిగా అడిగాడు, తన ఉత్సాహాన్ని కప్పిపెట్టాలని ప్రయత్నిస్తూ.

"అవును. ఎన్నో పర్వతాలూ, అగ్నిపర్వతాలూ, మంచుగడ్డ ప్రవాహాలూ ఉన్నవి! అదిగో దూరంగా కనిపిస్తున్న ఆ పర్వతమే స్నాఫెల్స్."

"స్నాఫెల్స్ అలాగా!" అన్నాడు మా పెదనాన్న.

"అదొక విచిత్రమయిన అగ్నిపర్వతం. కాని దాని ముఖద్వార పరిశోధన అంతగా జరగలేదు."

"ఆరిపోయిన అగ్నిపర్వతమా?"

"అయిదు వందల సంవత్సరాల క్రితమే."

"అయితే నా పరిశోధనలు ఈసాఫెల్—ఫాస్సెల్—పేరేమి టన్నారు?—దానితో ప్రారంభిస్తాను" అన్నాడు మా పెదనాన్న. ఆవేశం, ఉత్సాహం కష్టం మీద నిగ్రహించుకుంటున్నాడు.

"స్నాఫెల్స్" అన్నారు పాపం, హెర్ ఫ్రిడరిక్సన్.

పై సంభాషణ లాటిన్‌లో జరిగినందువల్ల

కాంగో రగడ మంచి స్థాయిలో ఉండగా శ్రీ॥ శ్రీ॥ హామర్ షెల్డ్ ఆడెన్ అనే ఆంగ్ల భాషాకవికి టెలిఫోన్ చేసి, ఆ సంవత్సరం సాహిత్యానికి నోబెల్ బహుమతి సందర్భానికి ఏదైనా వ్రాసి ఇవ్వమని కోరారుట. ఆడెన్ తమకు చాలా పనిగా ఉండటవల్ల సాధ్యమవుతుందా అని సందేహించగా, "నాకూ చాలాపనిగానేఉంది. కాని బహుమతి పొందిన పద్యాలు ఇంత క్రితమే స్వీడిష్‌లోకి అనువదించా"నని చప్పున అనేశారుట!

(ఎన్‌కౌంటర్ పత్రికనుంచి)

నాకు పూర్తిగా అర్థం అయింది. మా పెదనాన్న తన సంతోషం దాచుకొనటానికి ప్రయత్నించడం చూసి కష్టంమీద నవ్వు ఆపుకున్నాను. అమాయకంగా చిరునవ్వు నవ్వపోయి ముసలి మేక పోలికలు వచ్చాయి.

"అవును, మీ మాటలు నా నిశ్చయాన్ని దృఢపరిచాయి. ఈ స్నాఫెల్స్ పర్వతం ఎక్కి తీరాలి—వీలైతే ముఖద్వారం పరిశీలించాలి!" అన్నాడు.

"నాకు ఇక్కడ పనిగా ఉన్నది కాబట్టి రాలేనని చెప్పడానికి చింతిస్తున్నాను. మీతో రాగలిగి ఉంటే ఎంతో బాగుండేది" అన్నారు హెర్ ఫ్రిడరిక్సన్.

"'అబ్బే, అక్కర్లేదు! ఒద్దు!" అన్నాడు మా పెదనాన్న చప్పున. "ఎవరికీ ఇబ్బంది కలిగించదలుచుకోలేదు హెర్ ఫ్రిడ్రిక్సన్! కాని మీకు హృదయపూర్వకంగా కృతజ్ఞత తెలుపుతున్నాను. మీవంటి పండితులు మాతో వచ్చినట్లయితే చాలా సహాయంగా ఉండి ఉండేది."

మమ్ము సత్కరిస్తున్న ఈ ఐస్‌లాండ్ ప్రొఫెసర్‌గారు మా పెదనాన్న నటన తెలిసికోలేదని నమ్మవలసి వస్తున్నది.

"ఈ అగ్నిపర్వతంతో ప్రారంభించటం మంచి పనే ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్. మీకు తగిన ఫలం లభించకపోదు. కాని స్నాఫెల్స్ ద్వీపకల్పం మీదికి ఎల్లా వెళ్దామనుకుంటున్నారు?" అని అడిగారు.

"నీటిమీదే. త్వరగా వెళ్లవచ్చు."

"అవుననుకోండిగాని వీల్లేదు."

"ఎందుచేత?"

"ఇప్పుడు రైక్‌యావిక్‌లో ఒక్క పడవ కూడా లేదు."

"చంపేశారు!"

"నేలమీదనే ప్రయాణం చెయ్యాలి. సముద్రతీరం వెంబడే వెళ్లినట్లయితే సరి. కొంచెం ఆలస్యమయినా ప్రయాణం బాగుంటుంది."

"సరే. మావెంటవచ్చేందుకు ఒక 'గైడ్' (Guide) కోసం వెతుకుతాను."

"కాళీగా ఉన్న మనిషి ఒకడు నాకు తెలుసు."

"తెలివితేటలు కలవాడేనా? నమ్మకస్థుడేనా?"

"ఆ! అతను ద్వీపకల్ప నివాసి. ఐడర్ పక్షులు వేటాడి జీవిస్తాడు. చాలా గట్టివాడు. మీకు సంతృప్తికరంగానే ఉంటాడు. డానిశ్ బాగా మాట్లాడ్తాడు."

"ఇతన్ని ఎప్పుడు కలుసుకోవచ్చు?"

"రేపే."

"ఇవాళ ఎందుకు వీలుపడదు?"

"రేపటివరకు రాడు కనుక."

"అయితే రేపే" అన్నాడు మా పెద్దనాన్న నిట్టూరుస్తూ.

ఈ సంభాషణ మరికొన్ని నిమిషాలలో పూర్తి అయింది. జర్మన్ ప్రొఫెసర్‌గారు ఐస్‌లాండిక్ ప్రొఫెసర్‌గారికి తన కృతజ్ఞతలు తెలుపుకున్నారు. భోజనం జరుగుతూ ఉండగా చాలా ముఖ్య విషయాలు తెలిశాయి మా పెదనాన్నకి. సాక్నుస్సెమ్ చరిత్ర: అతని 'క్రిప్టోగ్రామ్', మరునాటి దినం గైడ్ రాక.


11

సాయంత్రం రైక్‌యావిక్ హార్బర్ వైపుకి షికారు వెళ్లానుకాని ఆలస్యం చెయ్యకుండా త్వరగానే మేము ఉన్న ఇంటికి తిరిగి వచ్చేశాను. మా 'పక్కలు' ఉట్టి చెక్కపలకలు అయినా మంచి నిద్ర పట్టింది.

మెళకువ వచ్చేసరికి ప్రక్కగదిలో మా పెదనాన్న మాటలు వినిపించాయి. ఆవసరంగా నేనూ అక్కడికి వెళ్లాను.

డానిష్ భాషలో మంచి ఒడ్డూ పొడువూఉన్న ఒక వ్యక్తితో మాట్లాడుతున్నాడు. ముఖం అమాయకంగానేఉన్నా, లోతైన కళ్లు తెలివిగానే కనిపించాయి. నీలంగా ఉన్నాయి. ఎర్రటి జుట్టు భుజాల

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రకటనలు
మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి



దాకా కిడుతున్నది. మనిషిచూస్తే, బద్ధకిష్ఠుడు లాగ లేడు. కాని మాట్లాడేటప్పుడు చేతులతో ఏవిధమయిన సంజ్ఞలూ చేసేవాడుకాదు. నెమ్మది వానిలా కనిపించాడు — సోమరితనంకాదు, శాంత స్వభావం అనిపించింది. ఎవరినీ, ఏదీ అడగడనీ, ఇష్టం వచ్చినప్పుడే పని చేస్తాడనీ, అతన్ని ఈ ప్రపంచంలో ఏదీ గాభరా పెట్టలేదనీ గ్రహించాను.

సూక్ష్మమైన ఈ విషయాలు అతను తనని ప్రశ్నించే వ్యక్తి మాటలు వినే వాలకంబట్టే కనిపెట్టాను. చేతులు కట్టుకుని మా పెదనాన్న అభినయాలకు చలించకుండా అలాగే ఉండిపోయాడు. కాదంటే తల—ఎడమ వైపునుంచి కుడివైపుకి—అడ్డంగా ఆడించేవాడు. అవును అనడానికి ముందుకి కొద్దిగా వంచేవాడు. పొడుగాటి జుట్టు కొంచెం కూడా కదిలేదికాదు. అసలు కదలికల విషయంలో అతి జాగ్రత్త పడుతున్నాడా అనిపించకతప్పదు.

నిజానికి ఇతన్ని చూసిన వారెవరూ వేటగాడు, అనుకోరు. మృగాలను ఎలాగూ భయపెట్టలేడు. వాటిని అసలు పట్టుకొనగలడా?

ఈ వ్యక్తి 'ఐడర్' అనే పక్షిని వేటాడుతాడని హిర్ ఫ్రిడిక్సన్ చెప్పగానే నా అనుమానం తీరిపోయింది. ఈ 'ఐడర్' పక్షి ఈకలు ఐస్‌లాండ్ నుంచి ఎగుమతి అవుతాయి. వాటిని సేకరించటం ఏమంత కష్టమయిన పనికాదు.

ఎండాకాలం ప్రారంభమవుతున్నదనగా ఆడ ఐడర్ పక్షి — బాతు జాతికి సంబంధించినది— సముద్ర తీరంవద్ద గూటిలో గుడ్లు పెడ్తుంది. ఈ గూటిలో తన మెత్తటి ఈకలు అమరుస్తుంది. వేటగాడు (వర్తకుడు అనడం మంచిది!) ఆ ఈకల గూడు తీసుకుపోతాడు. పక్షి మళ్ళీ మొదటినుంచి గూడు కట్టుకుని వస్తుంది. ఈవిధంగా ఆడపక్షి ఈకలన్నీ అయిపోయేవరకూ గూళ్ళు దొంగలిస్తూ ఉంటారు. ఆ తర్వాత మొగపక్షి తన ఈకలు ఉపయోగిస్తుందికాని ఇవి మెత్తగా ఉండవు కనుక వీటికి విలువలేదు. గుడ్లు పొదిగిన తర్వాత మరుసటి సంవత్సరానికి కావలసినన్ని పక్షులు సిద్ధంగా ఉంటాయి.

ఈ ఐడర్ పక్షులు సముద్రం పక్కనఉండే రాళ్ళమధ్య తమ గూళ్ళు కట్టుకుంటాయి. అందుచేత వీటికోసం 'వేటాడటం' అంత కష్టమయిన పనికాదు.

ఇతనిపేరు హాన్స్‌బ్యెల్క్. హిర్ ఫ్రిడిక్సన్ ఇతన్ని సిఫార్సు చేశారు. ఇతనే మాకు దారి చూపే 'గైడ్' మా పెదనాన్న స్వభావానికీ, అతని స్వభావానికీ మధ్యన ఉండే తేడా స్పష్టంగా తెలిసిపోతుంది.

అయినా వారిమధ్య పొత్తు కుదిరింది. డబ్బు విషయంలో ఏవిధమయిన పేచీలేదు. ఎంత ఇస్తే అంత పుచ్చుకొనటానికి ఒకతను సిద్ధంగా ఉన్నాడు; రెండవ వ్యక్తి అడిగినంతా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాడు. వ్యవహారం అతి శీఘ్రంగా ముగిసింది.

'స్టాపీ' అనే గ్రామం వరకూ తీసుకుపోయే బాధ్యత హాన్స్‌దని నిశ్చయించారు. ఇది స్నాఫెల్స్ ద్వీపకల్పానికి దక్షిణంగా, సరిగ్గా అగ్ని పర్వతం ప్రక్కనే ఉన్నది. ఇరవై రెండు మైళ్ళదూరం అని

భూగర్భంలోనికి సాహసయాత్ర

తెలియగానే మా పెదనాన్న రెండు రోజుల్లో చేరుకొనవచ్చునన్నాడు.

కాని, హాన్స్ లెక్కలు డానిష్ మైళ్ళలో చెప్పాడు.

ఒక్కొక్క డానిష్ మైలుకి ఇరవై నాలుగు వేల అడుగులు! (అంటే కొంచెం తక్కువగా అయిదు మైళ్ళతో సమానమన్నమాట) సరియైన రోడ్లు లేవు కాబట్టి ప్రయాణం ఏడెనిమిది రోజులదాకా పట్టవచ్చునని తిరిగి మరొక అంచనా వేశాడు. నాలుగు గుర్రాలు మాట్లాడుకోవాలి. రెండు స్వారీకి, మిగిలినవి రెండూ మా సామాను మొయ్యటానికీ. హాన్స్ తన అలవాటు ప్రకారం కాలి నడక మీదనే వస్తాడు. ఈ తీర ప్రాంతం అతనికి బాగా తెలుసు. వీలైనంత దగ్గిర దారిమీద తీసుకు వెళ్తానని చెప్పాడు.

'స్టాపీ' చేరినంతమాత్రాన అతని 'ఉద్యోగం' అయిపోదు. మాకు అవసరమయినంతకాలం మా వెంటనే ఉంటాడు. అతని వేతనం, వారానికి ఆరు 'రిక్స్‌డాలర్లు (అప్పటి కాలానికి సుమారు ఆరు అమెరికన్ డాలర్లతో సమానం.) ప్రతి శనివారం సాయంత్రానికి ఈ మొత్తం అతనికి ఇచ్చి తీరాలనే షరతు వీరి మధ్య 'ఒప్పందంలో' స్పష్టంగా ఉంచేశారు.

జూన్ పదహారు బయలుదేరాలని మా పెదనాన్న నిశ్చయించాడు. 'వేటగా'నికి ముందుగానే కొంత మొత్తంగా "డిపాజిట్" ఇవ్వబోయాడుకాని అతను ఒక్కటే మాటతో నిరాకరించాడు.

'ఎఫ్టర్' అన్నాడు.

"తర్వాత" అని నా కోసం తర్జుమా చేశాడు మా పెదనాన్న.

ఒప్పందం అయిపోయిందేమో, హాన్స్ తన మామూలు పద్ధతిలో నిష్క్రమించాడు.

"బలేవాడు" అని అరిచాడు మా పెదనాన్న. "కాని, తను ఒక అద్భుత పాత్ర వెయ్యబోతున్నాడని గ్రహించటంలేదు."

"అయితే మనతోబాటే—

"భూగర్భంలోనికి వస్తాడన్నమాట అక్సెల్."


ఇంకా రెండు రోజులు ఇక్కడే గడపాలన్న మాట. మా సామానంతా సర్దటానికి ఇవి సరిపోతాయని తెలుసుకుని గతుక్కుమన్నాను. 'యంత్రాలు' పరికరాలు, ఆయుధాలు మొదలైనవి వేరు చెయ్యవలసి వచ్చింది. వీటి జాబితా—

1. రెండు వందల డిగ్రీలు సెంటిగ్రేడ్ చూపే ఒక 'అయిట్జెల్' థర్మామీటర్. ఇది నాకు నచ్చలేదు. రెండు వందల డిగ్రీలు వేడి నిజంగాఉంటే మాడిపోతాము కాని లోపల మసలుతున్న నీటి వూటలుకాని, ద్రవపదార్థాలుకానిఉంటే వాటి ఉష్ణోగ్రస్థితి తెలుసుకొనేందుకు చాలదు!

2. వాయుపీడనం కొలవటానికి 'మానోమీటర్' సాధారణంగా భూతలంపైన వాడే 'బరోమీటర్'మాకు సరిపోయేదికాదని వేరే చెప్పనక్కరలేదు.

3. జెనీవాలోని 'చిన్న బ్యోసాన్సాన్' తయారు చేసిన ఒక మంచి గడియారం.

4. రెండుచుక్కలు దిక్సూచకయంత్రాలు. ఒకటి అడ్డంగా వాడేందుకు, రెండవది నిలువుగా వాడేందుకు.



భూగర్భంలోనికి సాహసయాత్ర

5. రాత్రివేళలవాడే దూరదర్శిని.

6. 'బాటరీ' లైట్లు, వాటికి కావలసిన సామగ్రి.

7. రెండు తుపాకులు, రెండు రివాల్వర్లు. ఆయుధాలు దేనికి? క్రూరజంతువులు, అడవిజాతి వారు మామీదపడే అవకాశంలేదుగదా! కాని మా పెదనాన్న ఇవి చాలా అవసరంగా భావించినట్లున్నది.

8 రెండు పారలు, ఒక సిల్కు త్రాడు నిచ్చెన, గొడ్డలి, సుత్తి వగైరా.

9. ఆరు నెలలకు సరిపోయే బిస్కట్లు, ఎండ బెట్టిన మాంసం, త్రాగేందుకు జిన్. నీరు అవసరమని మా పెదనాన్న: (కొన్ని ఖాళీసీసాలు మాత్రం తీసుకువెళ్ళాము. ఒకవేళ భూగర్భంలో నీటి వూటలు ఉన్నా వేడిగా ఉంటాయా త్రాగటానికి పనికి పోతాయా లేదా, అని నేను అడిగినా ఆయన విని పించుకొనలేదు.)

10. అవసరాలకు ఒక 'వైద్యపేటిక' లేక 'మందుల పెట్టె'. ఇందులో మందులు తలుచుకుంటే కష్టంగా ఉంటుంది!

11. ముక్కుపొడి, తుపాకిమందు, చెకుముకి రాయి వగైరా. ఇంకా కావలసినంత డబ్బు, ఆరు జతల బూట్లు.

"ఈ పరికరంతో, దుస్తులతో కొంతదూరం వెళ్లకుండా ఉండటానికి అవకాశమేలేదు" అన్నాడు మా పెదనాన్న.

జూన్ 14 వ తేదీ పగలంతా వీటిని సర్దటంతో సరిపోయింది. రాత్రి 'కొంట్‌ట్రాంప్' ఇంట్లో భోజనం చేశాము. విందుకి మాతోబాటు రైక్‌యావిక్ మేయర్, ఆ దేశానికల్లా గొప్ప వైద్యుడు డాక్టర్ హయాల్టలిన్ వచ్చారు. హెర్ ఫ్రిడరిక్సన్ రాలేదు. (ఆయనకూ, గవర్నరుకూ మధ్య పరిపాలనా విధానాలవిషయమై అభిప్రాయ భేదాలు ఏర్పడ్డాయనీ, ఒకరితో ఒకరు మాట్లాడుకొనటమే మాని వేశారనీ తర్వాత తెలుసుకున్నాను) ఈ విందులో జరిగిన సంభాషణ నాకు ఒక ముక్క కూడా అర్థం కాలేదు. కాని ఎంతసేపూ మా పెదనాన్నే మాట్లాడుతూ ఉండటం గమనించాను.

మరునాడు పది హేనవ తారీఖున మా ప్రయాణ సన్నాహాలు పూర్తి అయినాయి. హెర్ ఫ్రిడరిక్సన్ మా పెదనాన్నకి ఒక చక్కటి ఐస్‌లాండ్ 'మాప్' బహూకరించి చాలా ఆనందం కలిగించారు. ఇది ఆయన దగ్గరనున్న హెండర్‌సన్ 'మాప్' కన్నా చాలా విశిష్టమయినది. దానిని వేసినవారు హెర్ బలాఫ్ నికోలస్ వోల్సెన్. ధాతు, ఖనిజ శాస్త్రజ్ఞులకు అమూల్యమయినది.

చివరి సాయంత్రం హెర్ ఫ్రిడరిక్సన్‌తో గడిపాము ఆయన అంటే నాకు మంచి గౌరవం ఏర్పడింది. రాత్రి నాకు సరిగ్గా నిద్ర పట్టలేదు

ప్రొద్దున అయిదు గంటలకు బయట గుర్రాల సకిలింపులకు మెలకువవచ్చింది. నా గది కిటికీ క్రిందనే డెక్కలతో నేల దువ్వుతున్నాయి. దుస్తులు ధరించి బయటకు వెళ్ళాను. శరీరంలో ఒక కండరమయినా కదుల్తున్నట్లు లేకపోయినప్పటికీ, హాన్స్ వాటిని నడిపించుకుని వెడుతున్నాడు. అసామాన్యమైన నేర్పరితనం ప్రదర్శిస్తున్నాడనటంలో సందేహంలేదు. మా పెదనాన్న కూడా అక్కడే ఉన్నాడుకాని, పని కన్నా చప్పుడు ఎక్కువ చేస్తున్నాడు. మా 'గైడ్' ఆయన మాట వినిపించుకుంటున్నట్లులేడు.

ఆరు గంటలకు అంతా సిద్ధంగా ఉన్నది. హెర్ ఫ్రిడరిక్సన్‌తో కరచాలనంచేసి, ఆయన ఆదరణకు కృతజ్ఞత తెలిపాము. నేను నాకువచ్చిన లాటిన్‌లో సెలవు పుచ్చుకున్నాను. గుర్రాలు ఎక్కాము. హెర్ ఫ్రిడిక్సన్ అశువుగా లాటిన్ భాషలో ఒక చరణం చదివారు. వర్జిల్ (ఒక ప్రాచీన కవి) కూడా ఇదేమాట పలికాడా అనిపించేట్లు ఉన్నది. దాని అర్థం. 'ఏదారి దొరికినా అనుసరిస్తాము' అని. (సశేషం)

ఆరియన్ కథ

27-వ పేజీ తరువాయి

నావికులు భయపడిపోయారు. ఆరియన్ దెయ్యమై వచ్చాడనుకున్నారు.

"మామీద దయ ఉంచండి!" అని వేడుకున్నారు.

"గొడవపెట్టకుండా నా డబ్బు నగలూ తిరిగి ఇచ్చెయ్యండి! మీ కేహానీ రానివ్వను." అన్నాడు ఆరియన్.

అసలు ఆరియన్ సముద్రంలోకి దూకగానే మునిగిపోతాననుకున్నాడు. అతనికి ఈతకూడా బాగా రాదు. కాని అతని సంగీతం విని సముద్రంలో చేపలన్నీ నావవెంటనే వస్తున్నాయి. వాటిలో 'డాల్ఫిన్' (Dolphin) చేప ఒకటి అతన్ని తన వీపుమీద ఎక్కించుకుని ఒడ్డు చేర్చింది!

ఆరియన్ ఎంత గొప్పసంగీత విద్వాంసుడో అంత దయామయుడు కూడా. అతనికీర్తి ప్రపంచమంతటా వ్యాపించింది.

[కొరింత్ ఏథెన్సు సమీపంలో ఉన్న ఒక గ్రీక్ పట్టణం.]

★

కవిసార్వభౌముడు

23-వ పేజీ తరువాయి

తమ శ్రీ హస్తములతో శ్రీ చక్రరాజపూజ కావించుచుండిరి. ఆ శ్రీ చక్రరాజమును శ్రీ విద్యారణ్యులు శ్రీ విద్యానగరశంకు స్థాపన ముహూర్తముననే పోతపోయించి, తమ పీఠాచార్యులే అర్చింపవలెనని శాసించియుండిరి. అది కూర్మపృష్ఠమున అష్టనాగేభ సంయుతముగా మేరుప్రస్థమై యుండు నపూర్వమగు శ్రీ చక్రరాజము. శ్రీ విద్యారణ్యుల యనంతరమున వరుసగా వారి శిష్యులు శ్రీ నృసింహభారతులును, వారి శిష్యులు శ్రీ సురేంద్ర భారతులును, వారి శిష్యులగు శ్రీ శంకరానందభారతస్వాములును, శ్రీపీఠాధిపత్యమునకు అభిషిక్తులై, శ్రీ విద్యారణ్యుల యాదేశమును మన్నించి, శ్రీ పీఠాధిపతులే సాయంకాల పూజయు, ప్రాతఃకాలపూజయు నితరుల కప్పగింపక, స్వయముగా నిర్వర్తించుచుండిరి. ఈ కథాకాలమునకు ఐదేండ్ల క్రిందటనే శ్రీ శంకరానంద భారతులు శ్రీ శృంగేరి శ్రీ విరూపాక్ష పీఠమున నభిషిక్తులైరి.

ఈ శ్రీచక్రరాజపూజ జరుపునది ఏకాంత మందిరమే యైనను, శ్రీ మద్రాజాధిరాజ మహారాజ గురు భూమండలాచార్యులైనందున, వారి గౌరవ స్థానమునకు ఉచితమైనట్లు ఆ మందిరము సువిశాలమై, శతసంఖ్యాకులగు స్త్రీ పురుష భక్తజనులు సుఖముగా కూర్చుండి దర్శించుటకు అనువుగా నుండెను. అధిక శ్రద్ధాసక్తులుకల భక్తులకు మాత్రమే అందులో ప్రవేశముండెను. శ్రీ దేవి కక్కడ మొదటినుండియు ప్రవేశముండుటచే, నిత్యము రెండువేళల నందులకేగి తీర్థ ప్రసాదములు గ్రహించి వచ్చుచుండెను.

చిత్రముగా నరుణగిరినాథులపత్నియగు గౌరీ దేవియు నక్కడికి తరుచుగా వచ్చుచుండెను. ఆ వండు ముత్తైదువు గౌరీదేవికిని, శ్రీదేవికిని ప్రథమమునుండియు నొండొరులపై గౌరవాదరము లుదయించి ప్రవృద్ధములొందజొచ్చెను. ఒకరికి ఆంధ్రమును ఒకరికి ఓఢ్రమును రానందున, వారిద్దరును పూజాత్పూర్వమును పూజానంతరమును ఆప్యాయముగా సంస్కృతభాషలో పలుకరించుకొనుచుండిరి. శ్రీగురువులు పూజాంతమందొసంగు తీర్థములో క్రమ మొకటి పాటించుచుండిరి. అందుచే పెద్ద ముత్తైదువయగు గౌరీదేవికి ముందును, పిమ్మట చిన్నదగు శ్రీ దేవికిని తీర్థము లభించుచుండెను.

శ్రీ దేవి పుట్టింట ననూచానముగా శ్రీ చక్రార్చనముండెను. ఈ యాత్రకుముందామె శ్రీనాథుని తనకు శ్రీ విద్యామంత్ర ముపదేశింపుడని వేడుకొనెను. శ్రీనాథుడు నవ్వుచు, "మన కల్యాణ ముహూర్తవేళ నేను నీకు హస్త మస్తక సంయోగము చేసినప్పుడే నన్ననుగ్రహించిన వేదమాత సంపూర్ణముగా నిన్నును ఆవహించి ధ్రువమై (ధ్రువ శబ్ద మాద్యంతమందుగల వేదమంత్రము ప్రయోగింతురు.) యున్నది. మనము శ్రీ విద్యానగరయాత్ర చేయబోవుచున్నాము గదా! అక్కడ శ్రీ పీఠస్వాములకడ నీవు శ్రీ మంత్రోపదేశము పొందవలెనని నా వాంఛ. జగదాచార్యుల కటాక్షము మన కిద్దరికి శ్రేయఃకారణము కాగలదు" అనెను. అప్పటినుండియు శ్రీ దేవి ఆ శుభ ముహూర్తమునకై ఎదురుచూచుచుండెను.

ఆమె కోరిక కనుగుణముగనే శ్రీ గురువుల పాదపూజ కావించిననాడే, గురువుల యనుగ్రహదృష్టి ఆ దంపతులయెడ ప్రసరించినది. వారు చూతఫల ప్రసాదమిచ్చి ఆశీర్వదించిననాటినుండియు, ఆమె సర్వాంగకములలో ఒకానొక అననుభూతపూర్వమైన ఆనంద మావిర్భవించినది. ఆ యానంద మామెకు ఒక్కొక్కమారు హృదయములోనుండియు, ఒక్కొక్కతరి గర్భాంతరాళమునుండియు, మరొకవేళ సర్వాంగకములనుండియు భాసించుచుండెను. అంతరంగమందెల్లెడ శ్రీనాథుడు సూక్ష్మరూపమున ప్రవేశించి, పరిపూర్ణుడై యున్నట్లు చిత్రమగు ననుభూతి యామెకు కలుగుచు, మాటిమాటికి శరీరము పులకించుచుండెను.

శ్రీ దేవితో సర్వసాధారణముగా దుగ్గనయు, పోతనయు శ్రీ గురువుల యాశ్రమమునకు వెళ్ళుచుండిరి. శాంతాదేవి వెంట నరుగు రామ లక్ష్మణుల వలె వారు కనిపించుచుండిరి. శ్రీ గురువులయు, ఆశ్రమవాసులగు పెద్దలయు దృష్టి వారిద్దరిపై కరుణార్ద్రమై ప్రసరించుచుండెను. ఆశ్రమములోని

ఎగ్జామినర్ :- అబ్బాయ్! ఏమిటా వెధవచేష్టలు కొంచం కొంచం ప్రక్కకుజరిగి నీ స్నేహితుని వద్దకు చేరుకుంటు న్నావ్?

అబ్బాయి:- ఒకేసారి జరిగేయమంటారా?

జి. వి. శ్రీధర్ (మద్రాస్)

పుష్పములు, బిల్వదళములు, తులసీదళములు వారు కోసి, పూజ కందించుచుందురు. దుగ్గన చేతులలో బిల్వదళములును, పోతనయొద్ద తులసీ దళములును తరుచుగా కనబడుచుండును. అందుచే నాశ్రమవాసులు ప్రీతితో దుగ్గనను బిల్వా యనియు, పోతనను తులసీ యనియు సంబోధించుట పరిపాటియైనది. వారిలో నొకడు కనబడకున్న తులసియేడి, బిల్వయేడి యని యడుగుచుండిరి

పూజామందిర సమీపమున పెద్ద పగడ్రమాను కలదు. దాని నీడను చంద్రకాంత శిలావేదికయున్నది. శ్రీ గురువులు పూజావసానమున నా శిలావేదికపై గడియపాటు విశ్రాంతిగా కూర్చుందురు. అప్పుడు భక్తులును, భక్తురాండ్రును వందనమాచరించి విన్నపములు చేసికొనుటయు, వారలను శ్రీ గురువులు కుశలప్రశ్నాదికములొనరించుటయుపరిపాటి.

ఫాల్గుణ బహుళ దశమినాడు, వారట్లు కూర్చుండియుండగా, శ్రీదేవి, దుగ్గన, పోతనలు వెంటనుండగా వచ్చి, శ్రీ గురువులకు వందన మాచరించి, ఏదో విన్నవింపదలచినదానివలె ఓరగా నిలుచుండెను. స్వామివారు, "అమ్మాయీ, శ్రీనాథభట్టు కనిపించుటలేదేమి? కుశలమేనా?" అని పలుకరించిరి.

"స్వామీ, తమ యనుగ్రహముచే కుశలమే. శ్రీ లింగన సోమయాజుల యాజ్ఞచే, వారి నయనములో రాత్రింబవళ్ళు నిమగ్నులై తీరిక లేకున్నారు. వారు నిత్యము తమ పాదధ్యానమే చేయుచున్నారు."

"వీ రిద్దరు నీ తమ్ములేనా, తల్లీ? గోత్రమేమి?"

ఆ ప్రశ్నకు శ్రీదేవి ముఖము వికసించెను. సూటిగా నుత్తర మెట్లీయవలెనో తోపక, క్షణకాలమాగి ఇట్లనెను. "చిత్తము స్వామీ. నా తమ్ములే. మా పుట్టింటివారిది శాండిల్య గోత్రము. వీడు నా కడగొట్టు తమ్ముడు దుగ్గన—"

"దుగ్గనా?—మా దుర్గే?—మీ తండ్రి పేరు?"

"తిప్పన, స్వామీ!"

"తిప్పనా? సాక్షాత్తుగా మా త్రిపురా? మీ యింటిలో అనూచానముగా శ్రీ విద్యోపాసనమున్నదా?"

"చిత్తము. తమరు సర్వజ్ఞులు. మా ముత్తాతగారు శ్రీ విద్యారణ్య భారతీస్వాముల పాదములాశ్రయించి, పాదుకాంతదీక్ష పొందినారు. అప్పటినుండి మా యింట శ్రీదేవి యర్చనమున్నది."

"ఓహో! నీ వందువల్లనే సాక్షాత్తు శ్రీ దేవి నామముతో వారి యింట వెలసినావా?"

"నామమాత్రమునకే, స్వామి!"

"ఏమి, మీ తండ్రిగాని, శ్రీనాథుడుగాని నీకు శ్రీ మంత్రోపదేశము చేయలేదా?"

"చిత్తము. వారి నర్థింపగా తమపాదములాశ్రయించి శ్రీవిద్యాగ్రహణము చేయుట మా యిద్దరికి శ్రేయస్కరమని సెలవిచ్చిరి. తమ్ము ప్రార్థించుటకే నేడిటు వచ్చితిని."

"సరి. భర్తయే ప్రథమాచార్యుడని సంప్రదాయవేత్తయైన మీ తండ్రి ఉపదేశింపలేదు— ప్రథమాచార్యుడు ఆదేశించి జగద్గురువులయొద్దకు పంపినాడా? మరి మాకు తప్పునా? సౌభాగ్యవతివి నీకే మంత్రదీక్ష కావలెనని యున్నది?"

"చిత్తము. తమరు సెలవిచ్చినట్లు సౌభాగ్య విద్యయే."

శ్రీ గురువు లెంతయు ప్రీతులై "వసంతనవరాత్రములు త్వరలో రానున్నవి. కలశస్థాపన మొదలు ముహూర్తము. విదియనాడు కటాక్ష దీక్షగా శ్రీ మంత్రోపదేశము చేసెదము. మంచిది" అనిరి. శ్రీదేవి వందన మాచరింపగా శ్రీగురువులు నారాయణస్మరణము కావించిరి

అప్పుడు దుగ్గనయు, పోతనయు వందనములు చేసి, మాకును మంత్రోపదేశము చేయుడని యర్థించిరి. వారి సాహసమునకు స్వాములకు ప్రీతి యుదయించినది. "బిల్వా, నీకు దుర్గామంత్ర మువదేశింతుము—తులసీ!—అమ్మాయీ ఈ తమ్ముని సంగతి చెప్పితివికాదు" అనిరి.

"ఈ తమ్మునిది కౌండిన్యగోత్రము. అన్నగారితో రాచకొండనుండి కొండవీడువచ్చి, మాతో శ్రీవిద్యానగర యాత్రకు బయలుదేరినాడు"

"ఓహో, అయితే వీడు నీ పెంపుడు తమ్ముడా? మీ తండ్రి పేరేమిరా?"

"కేసన్న, స్వామీ!"

"మీ అన్నయ్య పేరు?"

"తిప్పన, స్వామీ!"

"ఓరి తులసీ, నీ కేమంత్రము అభిమతమురా?"

పోతనకు తండ్రియు, నన్నయు స్మరణకురాగా ఆవేశపూరితుడై, "గోపాలసుందరి, స్వామీ!" అనెను.

కవిసార్వభౌముడు

"ఓరి పిడుగా!" అని శ్రీ గురువు లాతని నగ్గించుచు, "పంచాక్షరీ జపపరా నితరాం తథాపి, చేతో మదీయ మతసీకుసుమావభాసమ్, స్మేరాననం స్మరతి గోపవతీ కిశోరమ్" అనిరి.

శ్రీ గురువులు శార్వరి చైత్రశుద్ధ విదియనాడు వారల ముప్పురకు మంత్రదీక్ష నొసంగిరి. వసంతనవరాత్రములలో శ్రీ గురువులు మహావైభవముగా రెండువేళల శ్రీ చక్ర రాజార్చనము చేయుచుండిరి. శ్రీమంత్ర దీక్షితురాలైన శ్రీదేవి కిపుడు పూర్వమువలెగాక, విధివిధానముగా అమృతపాత్ర ప్రసాదించుచుండిరి ఒక్కసారిగా నిట్లు శ్రీనాథుని పత్నియగు శ్రీదేవి, గౌడడిండిముల పత్నియైన గౌరీదేవికంటె శ్రీపీఠసన్నిధిని ఎంతో ముందైనది

ఇందులోతప్ప మరి దేనిలోను శ్రీనాథుని ప్రయత్నములు చైత్రశుద్ధముతోగాని, బహుళారంభముతోగాని కలసి రాలేదు. అప్పటికి శ్రీనాథుని యాత్రోద్దేశ్యము నగరమంతట తెలిసిపోయినందున, దాక్షిణాత్యులను తృణీకరించు నౌత్తరాహపండితులందరు కూడుకొని, గౌడడిండిములకు అండగా నుండుటకాయత్తపడుచుండిరి. వారు డిండిముని పాండిత్యాతిశయమును కవిత్వ మహత్వమును నగర మందెల్లెడల శ్లాఘించుచు, తరచుగా నాయనను దర్శింప నేగుచుండిరి. డిండిమభట్టు జీవితములో తన యుత్కర్ష ఇంత యతిశయముగా పండితముఖమున నెన్నడు వినియుండలేదు.

ఒకవంక నౌత్తరాహ పండితు లిట్లు డిండిముని పై నభిమానము ప్రకటించుచుండ, మరియొకవంక దాక్షిణాత్యులును సభలు చేయుచుండిరి. వారిలో పెక్కుమందికి శ్రీనాథుడు జయింపవలెనను నభిలాషయున్నది, ఔత్తరాహులు పొందుచున్న గౌరవాతిశయము నరికట్టవలెననియే యున్నది. ఐనను వారిలో జంకుతో కలసిన గుసగుస లారంభమైనవి. ఈమధ్య నాతడు మానసోల్లాసమను చిన్న స్తుతికావ్యము కవితాగోష్ఠిలో వినిపించినాడట దానికి పండితుల నెవ్వరిని పిలువక ఉత్సాహశాలురగు ఉల్బణ యువ కవులనే సమావేశపరచినాడట. వారే అది విని అందలి వ్యాకరణదోషములకు ముక్కులపై వ్రేళ్ళు పెట్టుకొని అబ్బురపడుచున్నారట విన్న ముమ్మకవి మూతి విరుచుచున్నాడు. వ్యాకరణశాస్త్ర మధ్యయనముచేయని శ్రీనాథుడేమికవి! ఇట్టివాడు ఎంత వేదము పఠించినను, శ్రౌత ప్రక్రియ ఎంత నేర్చినను, శబ్దశాస్త్రమందును, అలంకార శాస్త్రమందును సిద్ధియైన డిండిముని ఎట్లు జయింపగలుగును! అట్టి యపండితుని పక్షము వహించినచో, మనకును తల వంపులగును నవ్వుబాట్ల పాలగుదుము—ఈవిధముగా ననుకొనుచుండిరి.

అన్నిటికి తోడు రాజపురుషు లాతనిని కొండవీటి గూఢచారి కావచ్చునని బహువిధముల సందేహించుచుండిరి. మహాసేన తీసికొని, పెద్ద అట్టహాసముగా నారివాగుకడకు రాగా, వినుకొండ దుర్గాధిపతి ఇతని కుబుసమూడ్పించి తలకొట్టి పంపించినాడట. ఈ కొండవీటి విద్యాధికారి మన మహాసామ్రాజ్యం విద్యాధికారిపై విజయయాత్ర సాగింప సాహసించుట మనము సహింతుమా!

చైత్ర బహుళ మీ విధముగా శ్రీనాథునకు కష్టనష్ట బహుళమై యారంభమైనది.

(సశేషం)

మధ్యతరగతి మహిళ...

19-వ పేజీ తరువాయి

కొంచం చదువు వుండివుంటే నేను చచ్చినా పెళ్ళి చేయకపోదును" అంటాడు. మెట్రిక్ పాసయి, కాలేజీలో చదువుతున్న తన రెండో అమ్మాయికి కట్నంతో కూడ పెళ్ళి ప్రయత్నం చేస్తున్న పెద్ద మనిషి. దాంతో ఈ అమ్మాయి తండ్రికి అవతల చదివించాలని ఉండదు. ఇవతల పెళ్ళి చేయాలని ఉండదు.

కొంతమంది ఇళ్ళలో ఆడపిల్లలను ఉద్యోగాలలో పెట్టి మా అమ్మ, మా తల్లి అంటు కూతురు తెచ్చినది తింటున్న తలితండ్రులు ఆమె పెళ్ళి విషయమే మరచిపోయి, మా పిల్లకన్న పెద్ద పెద్ద పెళ్ళి కూతుర్లవద్ద మా అమ్మాయి చిన్నదేకదా అని మురిసిపోతూ ఉంటారు. కొందరు చదివిస్తే పెళ్ళి చేయమంటారు ఎంతచదివినా ఏ స్త్రీ తన జీవితాన్ని ఒంటరిగా గడపి ఎడారి చేసుకోగలదు? ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో తలి తండ్రులు పెళ్ళి ప్రయత్నము చేయనపుడు అమ్మాయి తన మనసుకి నచ్చిన భాగస్వామిని ఎన్నుకొని తన మనసిచ్చినా అతనితో ఏమని చెప్పగలదు. తలితండ్రులతో ఫలానా అబ్బాయిని మాటాడమని ఎలా చెప్పగలదు. ఒకవేళ వారు మరొక రీతిగ తీసుకొని కఠినంగా కాదంటే! ఇటువంటి విషయములలో ఫలానా అమ్మాయి నాకు కావాలని పురుషుడు తల్లితో ధీమాగా చెప్పగలడు. పురుషుడు స్త్రీని మర్యాదగా ఏ విషయమడిగినా ఆమె కోపించదు సరికదా ఇష్టం లేనట్లయితే మర్యాదగ కాదంటుంది.

పై విధంగా ఆధునిక పరిస్థితులలో మధ్యతరగతులలో మహిళలు అంటే పెళ్ళికాని పిల్లలు ఏపని చేసినా తప్పు, నిల్చుంటే తప్పు, కూర్చుంటే తప్పు అన్న మాదిరిగ ఉంది. ఇంకా వ్రాయాలంటే ఇలాటి విషయాలెన్నో వున్నాయి 'అరిటాకుమీద ముల్లుపడ్డా ముళ్ళుమీద అరిటాకుపడ్డా అరిటాకే చిరిగినట్లు' ఎటుసుండి ఏది వచ్చినా, ఆడువారికే మాట. అందుచేతనే "అరిటాకువంటిది ఆడజన్మ" అన్నారు

అనేక రంగాలలో ఎదురవుతున్న సమస్యలను ఎదురుకోలేక, ఇతరులయొక్క పురుషులయొక్క మనస్సును మెప్పింపలేక మధ్య తరగతి మహిళలు మగ్గిపోతున్నారు చదువుకుంటున్న మధ్య తరగతి మహిళల చుట్టుఉన్న సంఘమే వారి శత్రువు. వారు ముందుకు పోతున్న త్రోవంత చీకటి. ఎచ్చట మణి దొరుకునో ఎక్కడ పాముకాటువేస్తుందో తెలియని బాటలో ప్రయాణ మవుతున్నారీ మధ్యతరగతి మహిళలు. నేను కేవలం విద్యార్థినుల సంగతి అనుభవాలే ఎందుకు వ్రాసేనంటే నాకు వీరి సంగతే బాగా తెలుసు. నేను మధ్యతరగతి మహిళను కాబట్టి!

★

చిత్రమైన కామెడీ

17-వ పేజీ తరువాయి

అత్యంత ప్రీతిపాత్రులైన తన తల్లీ, తండ్రీ మరణించాక జీవించి లాభమేమిటనుకున్నాడు ఆత్మ హత్య చేసుకోవా లనుకున్నాడు. కానీ, దాన్ని ఆచరణలో పెట్టేంత ధైర్యం తనకులేదు. "కష్టాలను గుండెనిబ్బరంతో సహించి, ధైర్యంగా ఎదుర్కునే వాడి జీవితం తప్పక సుఖాంతం అవుతుందని" తన తండ్రి చెప్పిన మాటలు తనకు జ్ఞాపకం వచ్చాయి. తప్పకుండా యెప్పటికైనా మంచిరోజులు వస్తాయనీ, శాంతీ, సుఖం తప్పకుండా తనకు లభిస్తాయనీ, అంతరాత్మ ప్రబోధించినట్టయింది.

ఫలితంగా మర్నాడే వుద్యోగంలో చేరిపోయాడు. అప్పటినుంచీ తన జీవితంలో కొత్త మార్పు వచ్చింది. 'ఆఫీసు'కు వెళ్ళడం, యంత్రంలా పనిచేయడం, హోటల్లో భోజనం చేయడం సాయంత్రం పార్కుకువెళ్ళి కూర్చుని ఆడుకుంటున్న చిన్న చిన్న పిల్లల్నీ, సువాసనల్ని వెదజల్లుతూ, రకరకాల రంగులతో మెరిసిపోయే పువ్వుల్నిచూస్తూ, కాస్సేపు గడిపి యింటికి వెళ్ళిపోవడం, యేదైనా చదువుతూ కొంతకాలం గడిపి, తరువాత నిద్ర పోవడం—యిది తన దినచర్య అయింది. ఇలా రెండు సంవత్సరాలు యే మార్పు లేకుండా దొర్లిపోయాయి. తరువాత తన జీవితం మరో కొత్త మలుపు తిరిగింది.

ఈ రెండేళ్ళలోనూ, ఒక్కరోజూ తను పార్కుకు వెళ్ళడం, మానివేసినరోజు లేదు. పార్కులో ఒక ముసలాయనతో పరిచయం అయింది. ఈ రెండేళ్ళ లోనూ తనసాన్నిహిత్యం బాగా యెక్కువైంది ఆయన కూడా యేదో ఆఫీసులో గుమాస్తాగాచేసి 'రిటైర్' రయినవారు' ఆయనకు ఆరుగురు ఆడపిల్లలు. ఐదుగురికి యెలాగో కష్టపడి పెళ్ళిచేసి భారం తీర్చుకున్నాడు. ఇక ఒక అమ్మాయి మిగిలిపోయింది. అడిగినంతకట్నం యిచ్చుకోలేక ఆపిల్ల కాయన పెళ్ళి చేయలేదు. "ఆ అమ్మాయి నా గుండెలమీద కుంపటిలా తయారయింది బాబూ : మీకు తెలిసిన సంబంధాలు యేవైనావుంటే చూడండి" అన్నాడాయన ఒకసారి ఆయన దిగులుచూసి తను చలించిపోయాడు. 'అలాగే'నని మాట యిచ్చాడు. ఒకసారి ఆయనింటికివెళ్ళి ఆ పిల్లను చూడడం తటస్థించింది ఆమె వినయాన్ని, సౌందర్యాన్నీ చూడగానే "నేనే ఆమె నెందుకు వివాహం చేసుకోగూడ దనిపించింది. రెండురోజులు ఆలోచించి తన నిర్ణయం సరిఅయినదేనని నిశ్చయించుకుని మర్నాడాయనకు తననిర్ణయాన్ని తెలియజేశాడు. ఆయన చాలా ఆనందించాడు. ఆ సంవత్సరమే వేసవిలో శారద తన భార్యయిపోయింది.

"జీవితంలో కష్టసుఖాలు సమానమైనవి. రెండింటినీ భరించగల్గినప్పుడే మానవజన్మ సార్థక మవుతుంది. ఇప్పటిదాకా కష్టాలనుభవించిన నేను యికనుంచి సుఖపడాలని రాసివున్నదేమో" అనుకునేవాడు అప్పుడప్పుడూ శారదతో జీవితం చాలా ఆనందంగా గడిచింది తన కెందులోనూ లోటు కలగకుండా చూసుకునేది ఆమె ఆమె సాన్నిధ్యంలో గతజీవితంలో తా ననుభవించిన కష్టాలన్నీ మరిచి పోగలిగేవాడు

తన అంచనా తప్పని మరో రెండు సంవత్సరాల తర్వాతగానీ తెలియలేదు.

నవ మాసాలు నిండిన శారదను తను హాస్పిటల్లో చేర్పించాడు

శారద ప్రసవించేరోజు దగ్గిరపడేకొలదీ మనస్సులో ఆందోళన యెక్కువ కాసాగింది. 'ప్రసవం స్త్రీకి పునర్జన్మలాంటి'దనే సంగతి గుర్తుకొచ్చి తన గుండెలు తల్లడిల్లిపోయేవి. ఆవేళ తనకు ఉద్యోగంలో 'ప్రమోషను' వచ్చిందని తెలిసింది. ఆ సంతోషవార్తను వినిపించాలన్న వుద్దేశంతోనూ, శారద కెలావుందోనన్న ఆదుర్దాతోనూ ఆఫీసు వదలగానే గబగబా ఆసుపత్రికి వెళ్ళాడు. హాస్పిటలుకు వెళ్లేటప్పటికి శారదకు 'సీరియస్'గావుందని తెలిసింది. మరి కాస్సేపటికి మగపిల్లవాడిని ప్రసవించి శారద మృత్యువువాత పడిందని నర్సువచ్చి చెబు

ఒక ఏనుగు అడవిలో నడుస్తూ వెడుతున్నది. పైన కొమ్మలలో ఒక కోతి మామిడికాయ తిని టెంక ఏనుగుమీదకి విసిరింది. సరిగ్గా అదే సమయంలో ఏనుగు ముల్లు మీద కాలు వేసి, బాధతో, "అబ్బా!" అని మూలిగింది.

"బాధగా ఉందా? తేలిక వేశానులే!" అన్నది కోతి వెటకారంగా.

కె. వి. రావు (మైసూరు)

తుంటే కళ్ళముందు ప్రపంచమే గిర్రున తిరిగి నట్టయింది నిశ్చేష్టుడై, అలాగే నిలబడిపోయాడు - అది విధి తన జీవితంలో పెట్టిన మూడవ గొడ్డలి పెట్టు. . . .

ఉద్యోగంలో ప్రమోషను వచ్చినందుకు సంతోషించాలో, శారదను మరణించినందుకు దుఃఖించాలో, చివరికి కుర్రాడైనా దక్కినందుకు సంతృప్తిపడి వూరుకోవాలో తెలియలేదు తనకు చితిలో కాలిపోతున్న శారదను చూస్తూవుంటే చటుక్కున ఒక అనుమానం మనసులో మెదిలింది. తను బి. ఏ. పాసయ్యాక తండ్రి మరణించడానికి, ఉద్యోగం వచ్చాక తల్లి యీ లోకాన్ని వదలడానికీ, ఉద్యోగంలో ప్రమోషను వచ్చాక శారద కన్నుమూయడానికీ యేదైనా సంబంధం వున్నదేమో ననిపించింది

అందంగా, శారదపోలికలతోనేవున్న ఆ పసివాడి పోషణలో ఆనందం లభించేది తనకు తన జీవితం పూర్తిగా మారిపోయింది వాడికి 'గోపీ' అని పేరుపెట్టి కంటికి రెప్పలా చూసుకుంటూ వచ్చాడు.

వాడిని పెంచడంకోసం రెండోపెళ్ళి చేసుకోమని కొంతమంది సలహా లిచ్చినా, గోపీ శ్రేయస్సు కోరి ఆ ఆలోచనల్ని తన దగ్గరకు రానీయలేదు. గోపీని తన ఆరవ ప్రాణంగా పెంచాడు. చీకట్లైపోయిన తన జీవితానికి వాడు వెలుగురేఖలాంటి వాడు. ఆ ఒక్క కాంతికిరణమూ ఆరిపోతే తన జీవితమే చీకటైపోతుంది. గోపీ పెరిగి పెద్దవాడై వున్నతమైన స్థానాన్నిపొంది గౌరవంగా సుఖంగా జీవించాలి. అదొక్కటే తన లక్ష్యంగా పనిచేసేవాడు. ఇలా తొమ్మిదిసంవత్సరాలు నిరాటంకంగా నిశ్చింతగా గడచిపోయాయి మళ్ళీ యిన్నాళ్ళ తరువాత తన పాత జీవితాన్ని, అనుభవాల్నీ జ్ఞప్తికితెచ్చి, తన మనస్సులో అలజడి కలుగజేసి, భవిష్యత్తును శంకించేసే సంఘటన జరిగింది ఆవేళ ఉదయం తనకు మళ్ళీ ప్రమోషను వచ్చిందని తెలిసింది. మేనేజరు ప్రొద్దున తనను పిలిచి ఉద్యోగులందరిలోకీ బాగా శ్రద్ధగా పనిచేసి, ప్రమోషను సంపాదించినందుకు తనను అభినందించాడు. తనకు గుండె ఆగినంత పనయింది. తలనొప్పి సాకుతో ఆఫీసుకు శలవుపెట్టి యింటికి వెళ్ళిపోతున్న తనను చూచి సహోద్యోగులూ, మేనేజరు విస్తుపోయారు. తన జీవిత మెంత చిత్రమైనదీ వాళ్లకు తెలియదు. "

గోడ గడియారం టంగుమని గంట కొట్టింది. నరహరి ఆలోచన లాగిపోయాయి. తలెత్తి చూశాడు. పదిన్నర చూపిస్తోంది గడియారం. గడియారం చేసే శబ్దం తప్ప అంతా నిశ్శబ్దంగా వుంది.

నరహరి మళ్ళీ గోపీవైపు చూశాడు. వాడు నిశ్చింతగా నిద్రపోతూనేవున్నాడు. "తనకు బహిః ప్రాణమైన వీడూ తన్ను వదలిపెట్టి వెళ్ళిపోతే తానిక జీవించగలడా" అనిపించింది. కళ్ళు మూసుకుని, "భగవాన్! ఇప్పటికే యిన్నిసార్లు నన్ను కష్టాల్లో ముంచావు. ఇక నా జీవితంలో వీడొక్కడే నాకు దక్కేట్టు చూడు ఇప్పటివరకూ నిశ్చింతగా ఒక విధమైన శాంతితో వాడిని చూసుకుంటూ, పాత దుఃఖాలను మరచిపోయి, భవిష్యత్తుమీద కొన్ని ఆశలు పెట్టుకుని జీవితం గడుపుతున్న నన్ను మళ్ళీ దుఃఖ సముద్రంలో విసిరివేయకు తండ్రీ! నాకు జీవితంలో మిగిలిన ఈ ఒక్క ఆశాదీపాన్ని ఆర్పివేయకు" అనుకుంటూ పడుకున్నాడు మరుక్షణంలో అతడికి గాఢమైన నిద్ర పట్టింది.

* * *

మర్నాడు ప్రొద్దున నరహరి లేచేటప్పటికి బాగా తెల్లవారిపోయింది. ప్రక్కన గోపీలేడు రోజూ తెల్లవారుజామునే లేవడం అలవాటు వాడికి. నరహరి మంచంమీంచి లేవలేకపోయాడు వంట్లో నీరసంగా వుంది కొద్దిగా జ్వరం తగిలిన లక్షణాలు కన్పడ్డాయి నిస్సహాయంగా మంచంమీదే కాస్సేపు కూర్చుని, తరువాత కష్టపడిలేచి మొహం కడుక్కోవడానికి దొడ్లోకి వెళ్లాడు. గోపీ వంటింట్లో కూర్చుని కాఫీ కాస్తున్నాడు వాడప్పుడే స్నానం చేసి క్రొత్త బట్టలు వేసుకున్నాడు

నరహరి మొహం కడుక్కుని వచ్చేటప్పటికి గోపీ కాఫీ తీసుకు వచ్చేశాడు. నరహరి తాగుతున్నంత

సేపూ వాడు ప్రక్కనే నిలబడ్డాడు. వాడేదో అడగబోతున్నాడని నరహరి అర్థం చేసుకున్నాడు. కాఫీ తాగగానే, "నాన్నగారూ! యివాళ ప్రొద్దున్న ఎనిమిదిగంటలకి మాస్టరు స్కూలుకి రమ్మన్నారండీ. ఇవాళ ఆదివారం కాబట్టి బడికి సెలవైనా రేపు స్కూలు వార్షికోత్సవంలో మేమంతా 'డ్రామా' ఒకటి వేస్తున్నాము కాబట్టి యివాళ ఆఖరి 'రిహార్సలు'కు రమ్మన్నారండీ "వెళ్లనాండీ" అన్నాడు వాడు. నరహరి యిరుకున పడ్డాడు. 'వాడిని వెళ్లనివ్వకపోతే నిరుత్సాహపడిపోతాడు. వెళ్ళనిస్తే తప్పక యేదో ప్రమాదం సంభవిస్తుందని తన కనిపిస్తోంది. ఏం చెయ్యాలి' కాస్సేపు సందిగ్ధంలో పడ్డాడు. ఏదో జరుగుతుందని తెలిసివుండీ, వాడిని వెళ్ళనివ్వడం మూర్ఖత్వమేననిపించింది. "ఇవ్వాళ వెళ్లకురా. ఇక్కడే యింటి దగ్గరే వుండు' అన్నాడు చివరికి. గోపీ నిరుత్సాహపడిపోయాడు. "అది కాదండీ నాన్నగారూ, మా మేష్టరూ......" యేదో చెప్పబోయాడు గోపీ. కాని తండ్రి మొహంలోకి చూసి ఆగిపోయాడు. "గుమ్మం కదిలావంటే తంతాను. కదలకుండా యిక్కడే కూర్చో" అనరిచాడు నరహరి. తన గొంతులో ధ్వనించిన కర్కశత్వాని కతడికే ఆశ్చర్యం వేసింది. 'ఎప్పుడూ ఒక్క మాట కూడా అనని తనీవేళ యిలా మారిపోయాడేమిటి' అనుకున్నాడు తనలో తనే. గోపీకి తండ్రి మాటలు కొత్తగా కన్పించాయి. 'ఇవాళ నాన్న యిలా మారిపోయారేమిటి?" అనిపించింది వాడికి. తన తండ్రి యెందుకు బడికి వెళ్ళవద్దంటున్నారో వాడి కర్థం కాలేదు. 'రిహార్సల్సుకు రాకపోతే మాష్టారేం చేస్తారో' అన్న భయం వాడి నావహించింది. వాడి కళ్లల్లో నీళ్ల నిండాయి. నిరుత్సాహంతో బొమ్మలా కూర్చుండిపోయాడు.

పది నిముషాలు గదిలో నిశ్శబ్దం రాజ్యం చేసింది. నరహరి ఆలోచిస్తూ కూర్చున్నాడు. గోపీని వెళ్లనివ్వడం భావ్యమేనా అని. పోనీ తను వెంటవుండి తీసుకువెళదామంటే జ్వరంవచ్చి పడింది. ఈ జ్వరంతో బయటకు వెళ్ళడం అసాధ్యం.

"గోపీ". . . .బయటనుంచి కేక వినపడింది. గోపీ లేచి వెళ్లాడు. బయట వాడి క్లాసు పిల్లలు నిలబడి వున్నారు. "మాస్టారు నిన్ను వెంటనే తీసుకు రమ్మన్నారు. అందరూ వచ్చారు. నువ్వొక్కడివే రాలేదని మాస్టారికికోపంగావుంది. వెంటనే మాతోరా" అన్నారు వాళ్ళు. "మా నాన్నగారు వెళ్ళవద్దన్నారు. మీరు వెళ్ళండి. నేను రాను" అన్నాడుగోపీ. "రాకపోతే నీ పని రేపు వుందిలే. పేంబెత్తంతో పెళ్ళి చేస్తానన్నారు మేష్టారు" కుర్రాళ్ళ హెచ్చరించి వెనక్కు తిరిగారు. గోపీకి కన్నీళ్లాగలేదు. పొంగి వస్తున్న యేడుపు నెలాగో దిగమింగి కళ్ళు తుడుచుకున్నాడు. ఇది చూసిన నరహరి చలించిపోయాడు. కొడుకు మీది ప్రేమ, వాత్సల్యం అతడిలో కట్టలు తెంచుకున్నాయి. లేచివెళ్ళి వంకీకి తగిలించిన చొక్కా తీశాడు. జేబులోంచి పర్సుతీసి అందులోంచి ఒక రూపాయితీసి గడప దగ్గరకు వెళ్లాడు. ఆ రూపాయను గోపీ జేబులోపెట్టి, "గోపీ, స్కూలుకు వెళ్లరా. కానీ త్వరగా వచ్చేసెయ్యి. వచ్చేటప్పుడు యీ డబ్బుపెట్టి మిఠాయి కొనుక్కో" అన్నాడు. గోపీ మొహం సంతోషంతో విప్పారింది. "ఒరేయ్ గోపీ!" నరహరి పిల్చాడు. "వెళ్లేటప్పుడూ, వచ్చేటప్పుడూ రోడ్డు ప్రక్కనే నడు. అడ్డంగా పరిగెట్టకు. రిహార్సలయిపోగానే వచ్చేసెయ్యి. బస్సులూ, లారీలు తెగ తిరుగుతుంటాయి జాగ్రత్త". "అలాగే నాన్నా" గోపీ కనుచూపుమేర దాటిపోయేవరకూ నరహరి చూస్తూ నిలుచుండిపోయాడు.

గోపీ దృష్టిపథంలోంచి తప్పుకున్నాక నరహరి లోపలికివచ్చి, "యీజీచైర్"లో కూలబడిపోయాడు ఇప్పు డతడిని ఓ ప్రశ్న వేధించసాగింది. 'గోపీని బడికి వెళ్ళమని తాను చేజేతులా వాడిని తనకు దూరం చేసుకుంటున్నాడా?' బెల్లంచుట్టూ మూగే ఈగల్లా ఆలోచన లతడిని చుట్టుముట్టాయి. వాడిని పంపడం మూర్ఖత్వమేనేమో ననిపించింది. 'వాడిని నిరుత్సాహపరచడం యిష్టంలేక, వాడి కళ్ల నీరు చూడలేక నేనలా చేశాను' అని సమాధానం చెప్పుకున్నాడు. కాని ఆ సమాధానం అతడికి సంతృప్తి నివ్వలేదు. అది తను చేసిన తప్పునూ, పొరబాటునూ కప్పి పుచ్చుకోవడంకోసం చెప్పుకున్న సాకులా తోచింది. 'అయితే వాడిని పంపించడంలో తను తప్పే చేశాడా?" 'అవు'నవునని లక్ష గొంతులు హెూరెత్తినట్లనిపించింది నరహరి మనస్సులో. గతంలో తనకు బి. ఏ. లో ఫస్టు క్లాసులో ఉత్తీర్ణుడైనట్లు తెలియగానే, మర్నాడే తండ్రి మరణించడం, ఉద్యోగం వచ్చిన మర్నాడు తల్లీ, ప్రమోషను వచ్చిన మర్నాడే భార్యా ఈ లోకాన్ని వదలడం మనస్సులో మెదిలింది నరహరికి. ఈసారి మళ్ళీ తనకు 'ప్రమోషను' వచ్చింది. ఇది తన గోపీని బలితీసుకుంటుందా?" .... నరహరి నిలువెల్లా వణికిపోయాడు.

"సార్" . . . . నరహరి ఆలోచనాప్రవాహాని కానకట్ట పడింది. గుమ్మందగ్గరే 'పేప'రిచ్చే కుర్రాడు నిలబడివున్నాడు నరహరి లేచివెళ్ళి పేపరందుకున్నాడు పేపరు కుర్రాడు వెళ్ళిపోయాక నరహరి వచ్చి 'యీజీచైర్'లో కూర్చున్నాడు. పేపరు తెరవ బుద్ధవకపోయినా, మనస్సును అనేక కోణాల నుండి చుట్టుముట్టి బాధపెడుతున్న వికృతమైన ఆలోచనలనుండి తప్పించుకోవడానికి దానిని తెరిచి ముఖ్యమైన శీర్షికలు చూడడం మొదలుపెట్టాడు. రెండవ పేజీ తిరగవెయ్యగానే నరహరి గుండె స్తంభించినంత పనయింది. అందులో ఒక 'ఫోటో' ముద్రించబడివున్నది. ఆ ఫోటోలో లారీక్రింద పడి రక్తంలో నిర్జీవంగా పడివున్న పసివాడొకడు స్పష్టంగా కన్పిస్తున్నాడు.

ఆ 'ఫోటో' క్రింద ఒక పెద్ద వ్యాసం వున్నది: ఆ వ్యాసంలో లారీ ప్రమాదాలు, వాటి ఘోర ఫలితాలు, వాటిని తగ్గించడానికి 'లారీ డ్రైవర్లు' ప్రజలు చేయవలసిన కృషి, ముఖ్యంగా పన్నెండేళ్ళ లోపు పిల్లలను బళ్ళకు పంపేటప్పుడు తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలైన విషయాలు విపులంగా చర్చించబడ్డాయి. నరహరి మ్రాన్పడిపోయాడు. అతడి మనస్సులో ఆందోళన పదిరెట్లు పెరిగింది. 'తానేదైతే కాకూడదని భగవంతుని ప్రార్థిస్తున్నాడో అదే జరుగుతుందా?' రక్తపు ముద్దలా రోడ్డుమీద రక్తపు మడుగులో పడివున్న ఆ కుర్రాడి బొమ్మ నరహరిని కదిల్చివేసింది. 'తన గోపీని కూడా యిదే స్థితిలో చూస్తాడా తను?. . . .' ఒక విధమైన భయం, అనుమానం నరహరిని ఆవహించాయి. ఆతడు తలెత్తి చూశాడు. గడియారం పది గంటలు చూపిస్తోంది. గోపీ వెళ్ళి సుమారు రెండు గంటలయింది. ఈపాటికి 'రిహార్స'లయిపోయి వాడు యింటికి వచ్చేసివుండాలి. 'ఇంకా రాకపోడానికి కారణం?. . . .బహుశా యీ పాటికి వస్తుంటాడేమో. మరో అరగంటవేచి చూస్తే సరి.'

గడియారం పదిన్నర చూపిస్తోంది. ఇంకా గోపీ రాలేదు. 'తనిప్పుడేం చెయ్యాలి'. . . .నరహరి సందిగ్ధంలో పడ్డాడు. "తను స్కూలుకు వెళ్ళివస్తే? దారిలో యెదురైతే వాడిని తీసుకుని యింటికి వచ్చివేయవచ్చును. నరహరి స్కూలుకు వెళ్ళడానికి నిశ్చయించుకున్నాడు. తనకు జ్వరం వచ్చిన విషయం, వంట్లో నీరసం అతడికి జ్ఞాపకం రాలేదు. 'గోపికి యే విధమైన ప్రమాదమూ రాకుండా చూసుకోవాలి' అదొక్కటే అతడి ఆలోచన. నరహరి యింటికి తాళంవేసి మెట్లు దిగాడు. వంట్లో నిస్సత్తువగా వున్నట్లనిపించలేదు. గబగబా స్కూలుకు నడక ప్రారంభించాడు. స్కూలు అక్కడినుంచి మూడు ఫర్లాంగులుంటుంది. అర ఫర్లాంగు నడవగానే వంట్లో నీరసం తెలియ నారంభించింది నరహరికి. కళ్ళు తిరిగినట్టయి, పడబోయి, తమాయించుకున్నాడు. మనస్సులో పేపర్లో పడ్డ కుర్రవాడి బొమ్మ మెదులుతున్నది.

కళ్ళు తెరిచివున్నా, అతడి కళ్లకు, మనుష్యులూ, బళ్ళూ కన్పించటంలేదు. 'హాస్పిటల్లో' 'బెడ్డు'మీద ఆపాదమస్తకమూ తెల్లటి గుడ్డతో కప్పివేయబడ్డ తన తండ్రి భౌతికదేహం, నుదుటినుంచి కారుతున్న రక్తంవల్ల వికృతంగా చేయబడ్డ తల్లి మొహం, తన్ను చూడకుండానే చివరి శ్వాసను వదలి ఒక బాధ్యత నెత్తిమీద పెట్టి వెళ్ళిపోయిన శారద. . . .కదులుతున్నారు. గోపీ. . . .వీడొక్కడైనా తనకు దక్కాలి. వాడిని తాను రక్షించుకోవాలి !. . . .నరహరి రెక్క పట్టుకుని యెవరో ప్రక్కకు లాగారు. ఉలిక్కిపడ్డాడు. ప్రక్కనుంచి లారీ శరవేగంతో దూసుకుపోయింది. 'లేచినవేళ

ఒక గజదొంగని కొరత వేశారు. దారినే వెడుతున్న ఒకరు అతని వీపు నిమురటంతో దొంగ బాధగా, "అంత బాధగా లేదులెండి?" అన్నాడు.

"అబ్బే, అందుకు కాదు. ఇంకా కొరత ఇటువైపుకి పొడుచుకు రాలేదే అని చూస్తున్నా!" అన్నాడు బాటసారి.

యం. వెంకయ్య (మద్రాసు)

మంచిది. లేకపోతే చక్రాలకింద వుండేవాడు' అంటు న్నారెవరో.

ఎలాగో రెండు ఫర్లాంగులు నడిచాడు నరహరి కాళ్ళు తేలిపోతున్నా, తలనొప్పి విపరీతంగా బాధ పెడుతున్నా, నడక ఆపలేదు. ఒక ఫర్లాంగు నడిస్తే గోపీ స్కూలు వచ్చేస్తుంది. వాడే ప్రమాదం లోనూ, చిక్కుకోకుండా సజీవుడైవుంటే భగవంతుడు తన్ననుగ్రహించినట్లే. . . .' ఆలోచిస్తూ నడుస్తున్న నరహరి కళ్ళు మెరిశాయి. ఓ వంద గజాల దూరంలో రోడ్డు కటువైపువున్న 'పేవ్‌మెంట్' మీద గోపీ కన్పించాడు. వాడి వీపు తనవైపు త్రిప్పి వున్నది. బహుశా యేదైనా గారడీ జరుగుతూ వుండవచ్చును. తదేకంగా వాడటే చూస్తున్నాడు. వాడి ప్రక్కన యింకా చాలామంది చేరారు. పేవ్‌మెంటంతా గుంపుతో నిండిపోయింది. నరహరి అవతలి వైపుకు వెళ్ళి వాడిని కలుసుకోవాలనుకున్నాడు. కానీ లారీలూ, కార్లూ, బస్సులూ క్షణాని కొకటి చొప్పున యిటూ, అటూ హడావడిగా పరుగెడుతున్నాయి. 'రద్దీ తగ్గాక వెళ్ళవచ్చు'నని అక్కడే నిలబడ్డాడు. ఇంతలో ఆ గుంపులో తోసుకోవడం, తుమ్ముకోవడం యెక్కువయింది. పేవ్‌మెంటుమీద నుంచి క్రిందికి ఒకర్నొకరు తోసుకుంటున్నారు. 'గోపీని క్రిందికి తోసేస్తారేమో' ననుకున్నాడు నరహరి. అతడి ఆందోళన యెక్కువయింది. 'వాడినా గుంపులోనుంచి యివతలికి తీసుకు రావాలి' అనుకున్నాడు పేవ్‌మెంటుమీదనుంచి దిగుతూ.

ఇంతలో అతడి కళ్లను చెదరగొట్టి అతడి ఆందోళననూ, భయాన్నీ, అనుమానాన్నీ ద్విగుణీకృతంచేసే సంఘటన జరిగింది. ఎవరో గోపీని పేవ్‌మెంట్‌మీంచి కిందికి తోసేశారు. వాడు రోడ్డుమీద పడ్డాడు. తలకు గట్టి దెబ్బ తగిలి రక్తం కారుతున్నది. లేవలేకపోతున్నాడు. నరహరి ముందుకు పరిగెత్తాడు. 'లెక్కలేనన్ని కార్లూ, లారీలూ శరవేగంతో తిరుగుతున్న ఈ రోడ్డుమీద తను కాకపోతే మరి తన గోపీ నెవరు రక్షిస్తారు? వాడిని తనే రక్షించుకోవాలి. తన ప్రాణం పోయినా ఫరవా లేదు వాడి ప్రాణాలు దక్కితే తన కదే పదివేలు'....

మెరుపులా పరుగెత్తుకు వస్తున్న నరహరినీ, కింద రోడ్డు కడ్డంగా పడివున్న కుర్రవాడినీ చూచి, మహావేగంతో వస్తున్న రెండు లారీల డ్రైవర్లు తెల్లబోయారు. 'బ్రేక్' వేసినా ప్రయోజనం లేనంత దగ్గరగా వచ్చేశారు. వెనకాల రెండు మూడు బస్సులు కూడా వస్తున్నవి. కంగారులో యెటువైపుకు త్రిప్పాలో, యేమిచెయ్యాలో తెలియక లారీల వేగాన్ని తగ్గించి, వాటి నాపడానికి శాయశక్తులా ప్రయత్నించారు లారీ డ్రైవర్లు. . . .కానీ లాభంలేకపోయింది. కుర్రవాడి నెత్తుకుని పేవ్‌మెంటువైపు పరుగెత్తుతున్న నరహరిమీదికి అస్తవ్యస్తంగా తిరుగుతున్న లారీ ఒకటి వచ్చేసింది తలమీద సమ్మెటలతో కొట్టినంత బాధ, గుండెల్ని యినప హస్తాలతో నొక్కినంత బాధ, చెవుల దగ్గర సముద్రపు హోరు లాంటి శబ్దం... యివే నరహరికి జ్ఞాపకం వున్నాయి. తరువాత అతడికి స్పృహ తప్పిపోయింది.

"ఆంబులెన్సులో హాస్పిటలుకు తీసుకు వెళుతుండగా స్పృహ వచ్చింది నరహరికి. బలహీనంగా వుంది. ఒంట్లో చాలా నీరసంగా వుంది. నరహరి తలను భారంగా యిటూ అటూ కదిపాడు. అతడి కళ్ళకు తనకు కొద్దిదూరంలో బల్లమీద పడుకోబెట్టిన కుర్రాడు కన్పించాడు. అతడితలకు యేదో చిన్న కట్టు కట్టారు. తాత్కాలికంగా రక్తప్రవాహాన్నాపడానికై యుండవచ్చును. నరహరికి చటుక్కున మనస్సులో యేదో మెదిలింది : "అయితే తను రక్షించింది యీ కుర్రావాడినేనా ?"

మళ్ళీ ఆ అబ్బాయివంక చూశాడు. వాడూ గోపీలానే వున్నాడు. అదే యెత్తు, అదే ఆకారం. అయితే తనకళ్ళు తన్ను మోసగించాయన్నమాట. తను పొరబడ్డాడు. యీ అబ్బాయినే తను రక్షించింది. మరి గోపీ యేమయ్యాడు?' నరహరికి యేమీ అర్థం కాలేదు. మళ్ళీ భయానుమానాలు అతడి మనస్సులో స్వైరవిహారం ప్రారంభించాయి...


'హాస్పిటల్లో బెడ్'మీద కళ్ళు తెరిచిన నరహరికి యెదురుగా 'స్టెతస్కోపు' ధరించి, తనవంక ఆదుర్దాగా చూస్తున్న 'డాక్టరూ' అతడి ప్రక్కనే నిలబడి వున్న 'నర్సూ' కన్పించారు. 'డాక్టర్'. . . .నరహరి లేవబోయాడు. "అబ్బే, లేవకండి. మీకు తలకు చాలా గట్టి దెబ్బ తగిలింది. యింతకుముందు కట్టిన కట్టు అప్పుడే రక్తంతో తడిసిపోయింది. మళ్ళీ మరో కట్టు కట్టాలి' అన్నా డాయన. "నా విషయం మీరేమీ భయపడనక్కరలేదు డాక్టర్. మీరొక చిన్న సహాయం చేసిపెట్టగలరా' అన్నాడు నరహరి.

'అలాగే' నన్నాడు నరహరి మాటలకు తెల్లబోయిన ఆయన.

"మీరు సెంటర్లో దగ్గరేవున్న ఎలిమెంటరీ స్కూలుకు యెవరినైనా పంపి, నా కొడుకు గోపీ అక్కడ వున్నాడేమో కనుక్కోవాలి. అలా చేయగలరా?" అన్నాడు నరహరి. డాక్టర్ 'సరే'నని వెళ్ళిపోయాడు.

నరహరికి క్షణం యుగంలా గడుస్తున్నది. గోపీని రక్షించా ననుకొని తానెంతో సంతోషించాడు. కాని తాను కాపాడింది మరో కుర్రాడిని. అందుకు తనెంతో సంతోషించవచ్చును. కానీ తన గోపీ గురించిన అనుమానం తన్ను వేధిస్తోంది. వాడు సురక్షితంగావుంటే తన హృదయభారం తగ్గిపోతుంది. తనకు వెయ్యి ఏనుగుల బలం వస్తుంది 'డాక్టరు వెళ్ళి గంట గడిచివుంటుంది. యింకా యే విషయమూ తెలియలేదేమిటి ?" అనుకున్నాడు నరహరి. ఇంతలో గది బయట అడుగుల చప్పుడు వినిపించింది. తలెత్తి చూశాడు నరహరి. అతడి కళ్ళు ఆనందంతో చెమర్చాయి. గోపీ. . . .తనకు ప్రాణసమానుడైన గోపీని వెంటబెట్టుకుని యెవరో ఒకతను వస్తున్నాడు. బహుశా 'డాక్టరు' పంపిన వ్యక్తి కావచ్చును.

గోపీ కళ్ళనుండి నీళ్ళు కారుతున్నాయి. వాడు యేడుస్తున్నాడు. తండ్రిని చూడగానే వాడి దుఃఖం పొంగిపోయింది. వాడు వచ్చి మంచంమీద తండ్రి ప్రక్కన కూర్చున్నాడు. నరహరి హృదయం ద్రవించిపోయింది వాడి కన్నీరుచూసి. గోపీని గుండెల కదుముకున్నాడు. 'తన కంతకంటె తీవ్ర



శ్మైన దెబ్బలు యెన్ని తగిలినా ఫరవాలేదు. వీడు మటుకు తన్నేకాకిని చేసి వెళ్ళిపోగూడదు".... నరహరిలో కట్టలు తెంచుకున్న ప్రేమ, వాత్సల్యం, గది అంతా నిండిపోయింది.

"బాబూ" .... నరహరి తల ప్రక్కకు త్రిప్పాడు. మంచం ప్రక్కనే ఒకాయన నిలబడి వున్నాడు. ఆయన మొహంలో మంచితనం వుట్టి పడుతున్నది. ఆయన ప్రక్కనే తానింతకుముందు 'అంబులెన్సు'లో చూసిన కుర్రాడు నిలబడివున్నాడు. ఆ కుర్రాడితలకు కట్టుకట్టి వున్నది. నరహరికి విషయం కొంచెం అర్థమయింది. "బాబూ! మీరు మా అబ్బాయి ప్రాణాల్ని కాపాడారని తెలిసింది. 'పేవ్‌మెంటు'మించి కొందరు వెధవలు వాడిని క్రిందికి తోసేసినప్పుడు రోడ్డుమీద రాళ్లమీదపడి వృహతప్పిపోయిన వాడిని మీరు రక్షించకపోతే యేమయ్యేవాడో'నని అక్కడున్న వాళ్లంతా చెప్పారు. నాయింటి దీపాన్ని మీరు కాపాడారు. మీ ఋణం నేను తీర్చుకోలేను......" ఆయన వంగి నరహరి చేతులు తన చేతుల్లోకి తీసుకున్నాడు. ఆయన కళ్లలో నీళ్ళు మిలమిలలాడుతున్నాయి. "మీ కాళ్ళు పట్టుకున్నా తప్పులేదు. నా ఆస్తి కంతటికీ వారసుడు వీడే. వీడొక్కడే వంశాంకురం మిగిలాడు నాకు. వాళ్లమ్మ కూడా చనిపోయింది. వీడిని రక్షించి నా ఆశల్ని, వంశాన్ని నిలబెట్టారు. మీకు కృతజ్ఞుణ్ణి.....'

నరహరి తెల్లబోయాడు. 'ఇంతకీ ఆయనెవరు' 'మీ పేరేమిటండీ?' అడిగాడు : సుబ్బారాయుడంటారండి. 'సెంటరులో' మా వెండిబంగారాల కొట్టు మీరు చూసే వుంటారు. "నరహరికి జ్ఞాపకం వచ్చింది. ఈ ఊళ్లోకల్లా ధనవంతుడైన సుబ్బారాయుడు యీయనేనా? ఈయన కొడుకునా తాను రక్షించింది?' 'క్షమించాలి. మీరు పెద్దవారు. పనిగట్టుకుని యిక్కడకు రావడం అనవసరమనుకుంటాను. నరహరి అన్నాడు : "అలా అనకండి. మిమ్మల్ని ఓ చిన్న కోరిక కోరడానికి వచ్చాను. అది తప్పక నెరవేరుస్తానంటే అడుగుతాను. అడగమంటారా"? అన్నాడాయన. నరహరిలో ఆశ్చర్యం పెరిగింది. ఈయన కోరికల్ని తను తీర్చడమేమిటి?' కుతూహలంతో 'అడగండి' అన్నాడు. ఆయన కోరిన కోరిక మరీ ఆశ్చర్యాన్ని రేకెత్తించింది నరహరిలో. ఆయన కోరిక అతడిని దిగ్భ్రమలో ముంచివేసింది. "ఆ అబ్బాయి మీ వాడేననుకుంటాను. నాకు వీ డొక్కడే కొడుకు. వీడు చెడుస్నేహాలతో పాడవుతున్నాడు. వీళ్లిద్దరినీ దగ్గరవుంచి చదివించాలనిపిస్తున్నది. అలా చేస్తే మా వాడు తప్పకుండా బాగుపడతాడు. మీకూ ఈ కుర్రవాడొక్కడే అని విన్నాను. నేనూ, మీ తెగకే చెందుతాను. మన యిద్దరి ఆశలూ ఒకటే. కాబట్టి నా కోరికను కాదనకుండా మీరు నాతో మా యింటికి వచ్చివెయ్యాలి. వీళ్ళు ఇద్దరూ బాగా చదువుకుంటే పెద్ద పెద్ద చదువులు చదివించవచ్చును. ఏమంటారు?" అన్నాడాయన. నరహరి ఆలోచించాడు. "ప్రపంచంలో యింతటి మంచి వాళ్లుంటారా" అనుకున్నాడు. గోపీకి పెద్ద పెద్ద చదువులు చదువుకుని, గొప్ప పదవులను పొందే 'గీత' వుండవచ్చును. అందుకనే యీయన వచ్చి తన్నిలా కోరుతున్నాడు. గోపీ భావిలో సుఖపడే అదృష్టం వుంటే దాన్ని తానెందుకు కాదనాలి. ఆయన కోరిక ఒప్పుకోతగ్గదిగా వున్నది. భగవంతుడికి తనపైన యిప్పటికి అనుగ్రహం కలిగియుండవచ్చు. ఇక మంచి తనజీవితం సాఫీగా సాగిపోతోంది. జీవితంలో తనకున్న ఒక్క ఆశ—గోపీ గొప్ప ఉద్యోగం చేస్తూ హాయిగా జీవించడం—అది తప్పక తీరుతుంది: తన జీవితం సుఖాంతం అవుతుంది......"అలాగేనండీ" అన్నాడు. ఆయన మహాసంతోషపడిపోయాడు. నరహరి దగ్గర సెలవు పుచ్చుకుని కొడుకును తీసుకుని వెళ్ళిపోయాడు. "నాన్నా, నేనూ, ఆ అబ్బాయీ యిక్కడేవుండి ఆడుకుంటాము. తరువాత నేను వస్తాను. నువ్వు వెళ్ళు' అన్నాడు ఆ కుర్రాడు. ఆయన అప్పుడే వాళ్లిద్దరూ స్నేహితులైపోవడం చూసి, తేలికపడ్డ హృదయంతో వెళ్ళిపోయాడు.

రాత్రి సుమారు పదిగంటలయింది. ఏదో 'సీరియస్ కేసు'ను చూడడానికి 'వార్డు'లోకి వచ్చిన డాక్టరు రోగుల మంచాల ప్రక్కనుంచి నడుస్తూ, నడుస్తూ, నరహరి మంచం దగ్గర ఆగిపోయాడు. నరహరి ప్రశాంతంగా నిద్రపోతున్నాడు.

అతడి పెదవులమీద చిరునవ్వు లీలగా చిందులాడుతున్నది. డాక్టర్ క్షణకాలం నిశ్చేష్టుడై అలానే నిలబడిపోయాడు. "లారీకింద పడి మృత్యుసన్నిధికి వెళ్ళి, అదృష్టవశాత్తూ బయటపడి, రెండు మూడు నెలల వరకూ ఈ దెబ్బనుండి కోలుకోలేడని తా నుద్దేశించిన వ్యక్తి యితడేనా?"

ఆశ్చర్యంతో స్తబ్ధుడై నిలబడిపోయిన డాక్టరుకు గోడ గడియారం నిశ్చితంగా పదిగంటలు కొడుతున్నప్పుడుగాని స్పృహ రాలేదు. ★



భాగ్యశ్రీ ప్రొడక్షన్స్ వారి "మోహినీ రుక్మాంగద" లో కాంతారావు, జమున.

1 పద్మశ్రీ పిక్చర్స్ చిత్రం "సిరిసంపదలు" 2, 3 విజయా చిత్రం "గుండమ్మ కథ" (తెలుగు, తమిళం) 4 బాబా మూవీస్ వారి చిత్రం 5, 'నవశక్తి' వారి తాజా చిత్రం ఈ చిత్రాల షూటింగ్ ఇప్పుడు కొనసాగుతున్నది అనతికాలంలోనే షూటింగ్ ప్రారంభం కాగల చిత్రాలు 6 జయంతి పిక్చర్స్ వారు కె. వి రెడ్డి దర్శకత్వంతో తయారు చేసే చిత్రం 7 నాగార్జున సంస్థ, సి వి ఆర్ ప్రసాద్, తాపీ చాణక్యలసారధ్యంతో తయారు కాబోయే చిత్రం 8 ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ మూడవ చిత్రం 9 విక్రమ్ ప్రొడక్షన్స్ నిర్మాత బి ఎస్ రంగా 'కలర్' లో తయారు చేయనున్న "మహా శిల్పి జక్కన్న" 10 శ్రీ శంభూ ఫిలిమ్స్ వారు బి ఎన్ రెడ్డి దర్శకత్వంతో నిర్మించదలచుకున్న సాంఘిక చిత్రం

ఈ పది చిత్ర నిర్మాణాల్లోను నాగేశ్వరరావు హీరోగా నటించటానికి ఇదివరకే అగ్రిమెంట్లు కాకొడు అన్నపూర్ణా సంస్థ తదుపరి ఒక చిత్రంలో నటించడానికి చేసిన పాత కాంట్రాక్టు కూడా జాబితాలోనే చేరుతుంది

ఈ పై చిత్రాల నిర్మాణ కార్యక్రమంతో కొన్ని చిత్రాలషూటింగ్ 1962 సంవత్సరం ఆరంభంలో పూర్తి అయినప్పటికీ మరికొన్ని సెప్టెంబరులో పూర్తి కావచ్చు ననుకొంటాను.

సినీ విహారం

10-వ పేజీ తరువాయి

ఈ సందర్భంలో మరొక కొత్త వార్త ఏమి టంటే విజయాచిత్రం "గుండమ్మ కథ" హీరో నాగేశ్వరరావు నూరో చిత్రం అవుతున్నది

"గులేబకావళి కథ" వ్యాపార రంగంలో కొత్త పంథా


ఈవాళ అన్నీ కొత్త కొత్త సరికొత్త వార్తలే వినబడుతున్నవి ఆరోజు ఎన్ ఏ టి చిత్రం "గులేబకావళి కథ" షూటింగ్ సాగుతున్న ఫ్లోర్ లోకి అడుగు పెట్టాను ఆంధ్రా సిస్టర్స్ స్వర్ణ, మణి (సీతారామ కళ్యాణం చిత్రం ఫేమ్) అందంగా అలంకరించుకుని పురజనుల ఎదుట ఏదో పాట పాడుతూ ఆడుతూ వారిని ఉవ్విళ్ళూరిస్తున్నారు

నిర్మాత త్రివిక్రమరావును పలకరించి చిత్ర నిర్మాణ విశేషాలను చెప్పమని అడిగాను—ఏ కొత్త సెట్‌లో అడుగు పెట్టినా భారీ ఎత్తున అవి నిర్మించబడి ఉంటూండడం, అంతకు మించి అడుగడుగునా ప్రేక్షకుల్ని విస్మయపరిచే కనుకట్టు (ట్రిక్స్) దృశ్యాలను చిత్రీకరిస్తూండటం సెట్‌ను సందర్శించే నాకు ఈ అనుభూతి కలిగి నందువల్ల

కలల అలలలో అనే పాట చిత్రీకరణ పూర్తి ఐంది రష్షెస్ చూద్దురుగాని రండి అని నన్ను ఆహ్వానించారు విజయరూపంలో ఉన్న ఎన్ టి. రామారావు, త్రివిక్రమ రావులతో థియేటర్‌కి వెళ్లాను మూడు నిమిషాలపాటు వినబడే పాటకు ఎంతో అద్భుతమైన రూపాన్ని సృష్టించారు. మేఘాలలో సంచరించే యక్షలోకం దృశ్యాలు, ఎన్ టి ఆర్, నాగరత్న హీరో హీరోయిన్ల ప్రేమ కలాపాల ఫలంగా వారి మనో నేత్రాంలో ప్రతిబింబించే భావావేశాల రూపాలు సెల్యులాయిడ్ పై ఎలా చిత్రీకరించారా అనే ఆశ్చర్యం కలిగింది

చిత్రనిర్మాణ వైచిత్రి మాత్రమే కాకుండా ఎన్ ఎ టి వారు చిత్ర ప్రదర్శన వ్యాపారంలో కూడా కొత్త పంథాను సృష్టిస్తున్న వార్తల్ని నేను వింటూండడంవల్ల వాటిగురించి వివరించమని నిర్మాతను అడిగాను ఆయన ఆ వివరాలను అందించారు

ఈ చిత్ర ప్రదర్శనకు ప్రధాననగరాలలోని థియేటర్లవారు రంగా 10 వారాల నుంచి మూడు రోజుల వరకూ ఈ చిత్రాన్ని ప్రదర్శిస్తామనీ, అందుకు ఇంత సొమ్ము మినిమమ్ గ్యారంటీగా చెల్లిస్తామనీ ముందుకు వచ్చారు. హోల్డ్ ఓవర్



బిన్నీవారి కొత్తగుడ్డలు కట్టుకొని సంక్రాంతి పండుగ చేసుకోండి

సంక్రాంతి పండుగకు మీకూ మీ కుటుంబానికీ కావలసిన బిన్నీ గుడ్డలను కొనండి పిల్లలకు ఉల్లాసమైన రంగు రంగుల గుడ్డలు అందమైన కాటన్ షర్టింగులు (డ్రిల్సు, టస్సూర్సు, సూటింగులు, ఆకర్షణీయమైన అసలు సిల్కు చీరెలు, సిల్కు షర్టింగులు అవి ఎంత ఆకర్షణీయమైనవో అంత మన్నికగలవి వాటిని మీరు ఏండ్ల తరబడి తనివితీర వాడవచ్చు మీకు చేనేత వస్త్రాలంటే ఇష్టమా? అలాగైతే అందమైన రంగువెలవని, మన్నికైన బింటెక్స్ చేనేతవస్త్రాలు బిన్నీ వారిచే విక్రయించబడుచున్నవి చీరెలు, గళ్ల చొక్కాగుడ్డలు, ధోవతులు మొదలైనవన్నీ దొరకును

మీ కవసరమైన బిన్నీ గుడ్డలకు బింటెక్స్ వస్త్రాలను విక్రయించుటకు అర్హతగా యీ చిహ్నము గల బోర్డును ప్రదర్శించు బిన్నీ వ్యాపారస్తుల వద్దనే కంట్రోలు ధరలకు కొనండి

QUALITY FABRICS

BINNY & CO. (MADRAS) LTD.

బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్

బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ • బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి [illegible]

IWT/BY 1676

అనే ప్రదర్శన నిబంధనతో నిమిత్తం లేకుండా టి. ఎం. ఎర్ యజమానులు ఈ చిత్ర ప్రదర్శన వ్యాపారంలో ఎంతో ధైర్యం ఉండబట్టే పైషర తును నిర్మాతలకు అందించారు. అందుకు నిర్మాత అంగీకరించాలి. ఇంతవరకు ఏ ఒక్క తెలుగు వలన చిత్రం పట్ల ప్రదర్శకులు ఇంతగా ముందడుగు వేసినట్లు కనబడదు. "గులేబకావళి కథ" చిత్ర వ్యాపారంలో చరిత్రను సృష్టించిందని చెప్పవచ్చు. ఆంధ్ర పట్టణాలలో విడుదలకు ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూషన్‌కు తీసుకున్న సరికొత్త సంస్థ అపరాజిత పిలిమ్స్ సంస్థ పేరుకు తగిన విధంగా తొలి చిత్రంతో విజయం పొందింది.

మంచి వార్త అందిన ఆనందంలో నేను లేచి వెళ్లబోతూంటే ఆటపాటల వినోదం పరిశీలించి వెళ్లమని త్రివిక్రమరావు అనగానే దృష్టిని అటు వైపు మళ్లించాను.

నృత్యదర్శకుడు వెంపటి సత్యం పాటలోని చరణాలకి భంగిమలను, నడకను, స్వర్ణ, మణిలకు సూచిస్తున్నారు. ప్లేబాక్ యంత్రంనుంచి నారాయణరెడ్డి వ్రాసిన పాట, జానకి, వాసంతి కంఠస్వరాలు వినబడుతున్నాయి. వాటికి అను గుణంగా స్వర్ణ, మణి తమ పెదవులను కదు పుతూ ఆడుతున్నారు చుట్టూ మూగిన ప్రేక్షకు లను సంబోధిస్తూ ఏదో సందేశాన్ని కూడా అంది స్తున్నారు. కామెరామన్ రవికాంత్ నగాయిచ్ వెలుగు నీడల ప్రసారంతో నృత్యాన్ని తెరకు అందిస్తున్నాడు.

ఉన్నది చెబుతా వింటారా ?
నే నన్నది కాదని అంటారా ?
తండ్రుల కోసం త్యాగం చేసిన
తనయు లెందరో ఉన్నారా ?
తండ్రి బాస కాపాడి
తన రాచగద్దె విడనాడి
కానలకు తరలిపోయి
నా దశరథరాముడు ఓ!

ఓహో! పైన్న సీతాకోక చిలుకా !

ఆరోజున అన్నపూర్ణా పిక్చర్స్ 'ఇద్దరు మిత్రులు' చిత్రం ఆఖరి కాల్‌షీట్‌పై షూటింగ్ జరుగుతోం దని తెలియగానే స్టూడియోకి పరుగెత్తాను. విజయా స్టూడియో 3 వ ఫ్లోర్‌లో అడుగు పెట్ట గానే పదిమంది యువతీమణులు భారతదేశంలో వివిధజాతులకు చెందిన దుస్తులను ధరించి నృత్యం చేస్తున్నారు. అందులో ఒక అమ్మాయి మాత్రం అచ్చ తెలుగు బిడ్డగా, కట్టూ, బొట్టూ తెనుగుతనంతోబాటు మంచిలక్షణాలను స్ఫురింప జేస్తూ పాటపాడుతోంది. ఇతర మతాలవారి దుస్తులను అనుకరించే అమ్మాయిలను, నాగరిక తను భ్రమించి పెంచుకున్న వసలలను విమర్శి స్తూంది.

ఉన్నమాట అంటేనే ఇంత ఉలుకా ?
ఓహో ! పైన్న సీతాకోక చిలుకా !
నీకు గోళ్లపైన నీమరంగు మక్కువ
మన గోరింటాకు పేరంటేనే లోకువ !
ఎన్నో షోకులు చేస్తావు
పెదవికి లిప్‌స్టిక్ వేస్తావు
మన తాంబూలం—అయ్యో—
పరువు తక్కువ

ఈ విధంగా పద్మ తన చెలికత్తెల ఫేషన్ల దుస్సుల్ని దులిపింది. ఈ పాట చరణాలన్నిటిని చిత్రీకరించటంలో ఫేషన్ పెరేడ్‌లాగ ఇతర యువతు లందరూ జంపరు జాకెట్లు, నైలాన్ సిల్కు చీరలతో రకరకాల సిరోజాలంకారాలతో చూడ ముచ్చటగా నృత్యం చేశారు. ఒకవైపునుంచి నవ్వు, మరొక వైపునుంచి ఆ బొమ్మల పట్ల ఆకర్షణ జంటగా ఈ పాట చిత్రీకరణకు అందినవి.

★

జనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్ లిమిటెడ్ సంస్థ ఈ ఏడు రజితోత్సవం జరుపుకొంటున్నది పాతికేళ్లక్రితం ఎది ఫెర్‌ఫాయ్ లిమిటెడ్ అనే పేరుతో ఏర్పాటైంది. అప్పటినుండి ఈ సంస్థ శ్రేష్ఠమైన రేడియోలు, తదితర విద్యుత్పరిక రాలు దిగుమతి చేసుకొని పరిశ్రమలకు, వినియోగ దారులకు అందజేస్తున్నది. స్వాతంత్ర్యం లభించిన తరువాత దేశీయసంస్థలను ప్రోత్సహించి పలు రకాల పరికరాల తయారీకి తోడ్పడటమే కాక "క్లియర్‌టోన్" అనే వ్యాపారముద్రతో వాటి విక్రయ సదుపాయాలు కలిగించింది.



అన్నపూర్ణావారి 'ఇద్దరు మిత్రులు'లో శారద.

హరివంశం

13-వ పేజీ తరువాయి

చేతులలోనికి తీసికొన్నది భుజమున వేసుకొన్నది. ఇద్దరు వానలో తడిసిపోయినారు. వాన వారిని ముంచి యెత్తుచున్నది. మహానందునిభార్య నెమ్మదిగా ముందుకు నడచినది. దారి కన్పించుట లేదు. ఏ చెట్టో తగిలి పడుచున్నది. ఆచార్యాణికి అప్పుడుగూడ స్పృహవచ్చినది లేదు. ఆ చెట్టు క్రిందనే ఆమెను దింపి, నామె కూర్చున్నది. ఇంటిలో పిల్లకు ఒడలుతెలిసినవా! పిల్ల ఏమైనది? ఆచార్యాణి ఏమైపోవుచున్నది? రేపు అన్నగారికి ముఖమెట్లు చూపగలను? ఆమె దుఃఖించినది. ధైర్యము చెడలేదు. వాన కురియుచునే యున్నది. గాలి వీచుచునే యున్నది. ఉరుము లురుముచునే యున్నవి. మెరుపులు మెరయుచునే యున్నవి. మెరపు మెరపు ఆధారముగా ఆమె ఆచార్యాణిని భుజముపై వైచుకొని ముందుకు కదలుచున్నది. ఆమె అట్లెంతసేపు నడచినదో, ఎప్పటికి ఇల్లు చేరినదో! అంతలో వానయు హఠాత్తుగా నాగిపోయినది. వామాక్షి లేచి కూర్చున్నది. ఆశ్రమమృగము ఇంటిలో ఆనందముతో తారాడినది. ఆచార్యాణికి మెలకువ రాలేదు.

క్రమక్రమముగా మేఘములు విరిసిపోయినవి. ఆకాశము విశదమగుచున్నది. తెలతెలవారుచున్నట్లు పక్షిగణములు ఎల్లెడలను కలకలమని పల్కినవి. సాందీపని ఆశ్రమమే గాఢనిద్రనుంచి లేచినట్లున్నది. అంతలో దిక్కులలో మిలమిలమని ప్రొద్దుపొడిచినది. ధళధళమని మెరుగులు దిగ్వితానములలో నిండుచున్నవి. అంతలో వాకిటిలో వేదఘోషను పోలి సాందీపనికంఠము విన్పించినది. ఆశ్రమద్వారమున ఆయన అంశుమంతునివలె బొడిచినట్లయినది, ఆకాశముతో పాటు ఆశ్రమమును వెల్గులతో నిండినది.

"భగిని! దీక్షితాయణి ఎట్లున్నది ?" అనినాడు సాందీపని గుమ్మములో నిలిచి.

మహానందునిభార్యయు, వామాక్షి దుఃఖము కట్టలు తెగినాయి.

సాందీపని లోపలకు వచ్చినాడు. శిష్యులును వచ్చినారు. సాందీపని భార్యను చూచినాడు. శిష్యులు గురుపత్నిని చూచినారు.

శ్రీకృష్ణదేవుడు మందహాసముచేసినాడు. "తల్లీ! వచ్చినాను" అనినాడు.

ఆచార్యాణి కన్నులు తెరచినది.

"తండ్రి! వచ్చినావా!" అన్నది.

"అమ్మ! వచ్చినాను" అనినాడు శ్రీకృష్ణదేవుడు.

"అమ్మా! శిష్యులును, నేనును మణికర్ణికలో స్నానమాడి వచ్చినాము. నీవు ఇంకను ఇట్టులే ఉన్నావు" అనినాడు సాందీపని.

"స్వామి! క్షంతవ్యను. తెలియకపోయినాను" అన్నది దీక్షితాయణి

శ్రీకృష్ణదేవుడు గల్లున నవ్వినాడు. బలరాముని వంక చూచినాడు. అందరును అతనివంక చూచినారు. అతడును నవ్వినాడు. ఆనవ్వు వేయిశిరస్సులతోడి ఆదిశేషువు పూత్కారము చేసినట్లు లున్నది. ★

మనమూ - మనరాష్ట్రం

11-వ పేజీ తిరువాయి

కూడా మార్చవచ్చు. ఇదివరలో బి. ఏ, ఇంటర్ లలో మొదటి తరగతి, రెండవ తరగతి అంటూ ఉన్నప్పటికీ, విద్యార్థులు తమ మార్కులెన్నో తెలుసుకునే వీలున్నది. గ్రేడ్ ల నిర్ణయానికి కూడా కొంతమటుకు మార్కులే ఆధారం గనుక, గ్రేడ్‌ల పద్ధతి కొత్తగా ప్రయోగించడం మంచి దనుకొంటే, విద్యార్థులకు మార్కులు తెలియ జేసే వీలు ఏర్పాటు చేయడం ఉచితం పోతే విద్యార్థులు హ్యూమన్ ఎచీవ్‌మెంట్ అనే సబ్జెక్టను ఎత్తివేయాలని, జనరల్ ఎడ్యుకేషన్ అంశం కూడా తొలగించాలని అడగటం ఏమాత్రం సబబుగా లేదు. నేటి విద్యార్థులలో ఒక సబ్జెక్టు చదివే వారికి, మరో సబ్జక్టులో లేశమైనా పరిచయం లేకుండా, అంతా కంపార్ట్‌మెంటలైజ్ అయి ఉంటుంది. బి. ఏ ప్యాసైనా కొందరికి ఈషణ్మాత్రమైనా ప్రపంచ జ్ఞానం ఉండటంలేదని, సర్వీస్ కమీషన్ పరీక్షలలో వ్రాసే వింత జవాబులను బట్టి తెలుస్తూనే ఉన్నది.

విద్యార్థుల శ్రేయస్సు కోరి ఇందుకే ఈ సబ్జక్టులను ప్రవేశపెట్టడం జరిగింది అవి లేని చోట్ల కావాలని కోరాలేగాని ఉన్నచోట్ల ఎత్తివేయమనడం విద్యార్థులకే నష్టం. ఇక మాతృభాషలో విద్యాబోధన జరపాలన్న కోర్కె ఉంది ఇది సమంజసమైన కోర్కె కాని ఇందుకు తగిన అవకాశాలు, హంగులు యిప్పు డున్నాయా, ఎన్ని విశ్వవిద్యాలయాలలో ఈ రకంగా మాతృభాషలో విద్యాబోధన జరుగుతోంది, వెంటనే ఇది ప్రవేశపెట్టాలంటే అందుకు గల యిబ్బందులేమి, ఈ మొదలైన విషయాలను విద్యార్థులు గమనించాలి సరైన పారిభాషికపదజాలం దొరకక అనేక శాస్త్రీయ గ్రంథాలు, ప్రాంతీయ భాషలలోకి తర్జుమా కాలేదు దానికి తోడు మాతృభాషలో బోధించగల ఉపాధ్యాయులు కూడా లేరు ఇవన్నీ సమకూరాలంటే ఇంకా కొంతకాలం పట్టక తప్పదు కనుక ఈ కోర్కె విషయమై విద్యార్థులు పట్టుబట్టడంలో అర్థంలేదు

ఏదోవిధంగా ఈ సమ్మె వెంటనే ముగింప చేయుడం, విద్యార్థుల, విశ్వవిద్యాలయాధికారుల అవశ్య కర్తవ్యం సాధ్యంకాని కోర్కెలను విద్యార్థులు వదులుకోడం సమంజసం కొన్ని ఇబ్బందులున్నా, విద్యావిధానం తల్లక్రిందులైపోని, కొన్ని ఏర్పాట్లకు, కోర్కెల ... ధికారులు ఆమోదించడంలో దోషంలేదు. పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థుల చదువు, అమూల్యమైన వారి కాలం వృధా అయిపోకుండా యథాశక్తితో అందరూ తోడ్పడాలి ★



రచయితలకు విజ్ఞప్తి

రచయితలు తమ రచనలతోను, రేఖా చిత్రములతోను, తగినన్ని తపాలా బిళ్ళలు అంటించి, చిరునామా వ్రాసిన కవర్లు జతచేసి పంప గోరుతాము. అల్లా పంపితేనే నిరాకరించిన రచనలను మరి కొంత త్వరగా త్రిప్పి పంపటం సాధ్యమవుతుంది.

వాడిన పూలు వికసించాయి

9వ పేజీ తరువాయి

క్రితం రెండు రోజుల్లోనూ అతను పెరట్లోకి వెళ్లే సమయానికి ఎవరూ ఉండేవారు కారు. కాని ఆవాళ అతను వెళ్లేటప్పటికి ఆ కొళాయి వద్ద అప్పుడే స్నానంచేసి, బిందెతో నీళ్లు పట్టకెళ్తున్న ఒక పద్దెనిమిదేళ్ల యువతి కన్పించింది.

ఒకే ఒక చూపులో బలరాం, ఆ అమ్మాయి చాలా అందమైనదనీ, బొట్టు లేకపోయినా మొహం కళగా ఉంటుందనీ గ్రహించాడు. ఆ అమ్మాయి కూడా బలరాం వైపు చూసి, తల వంచుకొని, నిబ్బరంగా బిందె తీసుకొని వాళ్ల వంటింటిలోకి వెళ్లిపోయింది.

ఆ అమ్మాయి వెళ్లిపోయిన తరువాత బలరాంకి కంగారుపుట్టింది. అరెరె ! ఆడపిల్ల స్నానం చేస్తుంటే తను వచ్చేశాడే ! సైగా వచ్చిన వాడు సిగ్గుపడడం, తప్పుకోవడం—లాటి పనులేమీ చెయ్యలేదే ! కనీసం వెనక్కి వెళ్లడంలాటిదైనా చెయ్యలేదే ! బలరాంకి సందేహం వచ్చింది, సిగ్గుపడడం లాంటివి చెయ్యాలా ? ఆ అమ్మాయి చెయ్యాలా ? ఆ అమ్మాయి, తను స్నానం చేస్తుంటే పరాయి మగాడు వచ్చాడు కదా, కాస్త కంగారు పడద్దూ ? అబ్బే ! అటువంటి దేమీ లేక పోగా, పరిచయమైన వ్యక్తిని చూసినట్టు చూసి వెళ్లిపోయింది.

బలరాం స్నానంచేస్తూ ఆ అమ్మాయి చూసిన చూపుగురించి ఆలోచించాడు. అది చిన్న చూపు. కాని అందులో ఒక చిన్న విశేషం ఉంది. ఒక మనిషి 'ఎవరా ?' అని చూసి గుర్తుపట్టడానికి సరిగ్గా రెండున్నర సెకన్లు పట్టొచ్చు. ఆ అమ్మాయి మరొక్క సెకను ఎక్కువ చూసింది. అంతే. బలరాంకి ఆడవాళ్లవైపు చూడడం అలవాటు లేదు. అతనికి ఇరవైనాలుగేళ్లు వయస్సొచ్చింది. ఇంతవరకూ అస్ఖలిత బ్రహ్మచారిగా గడిపాడు. అతని జీవితంలో స్త్రీనిగురించి ఈమాత్రం ఆలోచించడం ఇదే మొదటిసారి.

స్నానం ముగించుకొని వచ్చి, సంధ్య వార్చి, కాఫీ త్రాగేటప్పటికి తొమ్మిది గంట లయింది. గబగబా వంట చేసుకుని ఎలాగో కొంచెం ఆలస్యంగా ఆఫీసుకు చేరుకొన్నాడు. బలరాం ఉద్యోగంలో ప్రవేశించి నాలుగేళ్లు అయింది. ఒక కంపెనీలో టైపిస్టు పని చేస్తున్నాడు.

ప్రస్తుతం బలరాం ఏకాకి అనే చెప్పాలి. అతనికి పెళ్లి కాలేదు. తలితండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. అతనికి సుమారు పదిహేనేళ్లు వచ్చే వరకూ కొంత సహాయకారిగా ఉన్న బాబాయి చనిపోయాడు. బంధువు లెవ్వరూ ఏనాడూ అతన్ని చేరదియ్యలేదు. అతనికి 'నా' అన్నవాళ్లెవరూ లేరు — ఒక్క రాజ్యలక్ష్మి తప్ప. రాజ్యలక్ష్మి అతని ఆత్మబంధువు.

జీవితంలో చిన్నప్పటినుంచి కష్టాలే తప్ప సుఖమనేది ఎరుగడు బలరాం. అతని బాబాయి, చిన్నతనంలో చేరదీసాడు అతన్ని. కానీ, దురభ్యాసాల వల్ల బాబాయి బికారైపోయాడు. అప్పటికి బలరాంకి పన్నెండేళ్లు. బాబాయి భార్య చనిపోతూ భర్తను, ఎక్కడ ఉంటాడో గుర్తుచెప్పి, పిల్చుకు రమ్మని బలరాంని పంపింది. అదే మొదటిసారి రాజ్యలక్ష్మిని బలరాం చూడడం. ఎందుకంటే బాబాయి రాజ్యలక్ష్మి ఇంట్లో ఉన్నాడు. రాజ్యలక్ష్మి తల్లికీ, బాబాయికీ పరిచయం. బాబాయి యింటికి వచ్చేటప్పటికి పిన్ని చనిపోయింది.

బలరాం ఆ యేడే హైస్కూల్లో చేరాడు. స్కూలుకు డబ్బు లేదు. కానీ పుస్తకాలకీ, భోజనానికీ, బట్టలకీ డబ్బు కావాలి. బాబాయి పరిస్థితి చాలా హీనంగా ఉంది. బలరాం, వారాలు కుదుర్చుకొని, భోజనసమస్య పరిష్కారం చేశాడు. కాని బట్టలు లేక, చాలా యిబ్బంది పడేవాడు. కొంతమంది ఉదారులు, బలరాం మంచిబుద్ధి చూసి కొద్దికొద్దిగా సాయం చేసేవారు. బలరాం అబద్ధమాడడు. చెడ్డపని చెయ్యడు. దేనికీ కక్కుర్తి పడడు. దొంగతనం చెయ్యడు. ఏపని చెప్పినా, విశుద్ధమనస్కతతో శాయశక్తులా కష్టపడి పనిచేస్తాడు. డబ్బుతో జరుపవలసిన ఏ వ్యవహారమైనా, ఒక్క దమ్మిడి వారలేకుండా చేసుకొస్తాడు.

రాజ్యలక్ష్మి వేశ్య యింట్లో పుట్టింది. బలరాం బాబాయి ఆమె తల్లిని కొన్నాళ్లు ఉంచుకున్నాడు. ఆ అభిమానంవల్ల బాబాయికి రాజ్యలక్ష్మి తల్లి చాలా సాయం చేసేది. రాజ్యలక్ష్మికి అప్పుడు ఇరవై ఏళ్లుంటాయి. బలరాంను చూస్తూనే సదభిప్రాయం ఏర్పరచుకొంది. బాబాయి ద్వారా అతని బుద్ధిమంతనం, సత్ప్రవర్తనా, కష్టాలూ విని అతని కేదైనా సాయం చెయ్యాలనుకుంది.

బలరాం, రాజ్యలక్ష్మి ఇంటికి వెళ్లి బాబాయిని పిల్చుకు వచ్చినవాడే అది వేశ్యగృహమనీ, వారు పతితస్త్రీలనీ తెలుసుకున్నాడు. అతని వయస్సు చిన్నదైనా వారి వృత్తికి సంఘం దృష్టిలో గౌరవం లేనిదనీ గ్రహించాడు.

ఒకనాడు బలరాం తమ వీధివెంట వెళ్తుంటే రాజ్యలక్ష్మి పిల్చింది. బలరాం ఆమె యింట్లోకి వెళ్లాడు. అతని చొక్కాకి భుజంమీది చిరుగుంది. బట్టలు సిరుకావి పట్టి ఉన్నాయి. అతనికి రోజూ రాత్రి బట్టలుతికి ఆరేసుకోవడం అలవాటు. అంతే కాదు. రోజూ సాయంకాలం కోవెలకి వెళ్లి దేవుడికి దండం పెట్టడం కూడా అలవాటే, రాజ్యలక్ష్మికి ఆ విషయాలు జ్ఞాపకమొచ్చాయి. బలరాంని చదువు గురించీ, అతని భోజనంగురించీ అడిగింది.

ఆమె అడిగిన ప్రశ్న లన్నిటికి బలరాం చక్కగా జవాబు లిచ్చాడు. పదమూడేళ్ల బలరాంని చూసి, రాజ్యలక్ష్మి తన కటువంటి తమ్ముడొకడుంటే బాగుండుననుకొంది. తన సోదర వాత్సల్యమంతా బలరాం మీదే చూబిద్దామనుకొంది.

రాజ్యలక్ష్మి రెండు పదిరూపాయల నోట్లు తీసుకొచ్చి బలరాం చేతిలో పెట్టబోయింది. "వద్దు" అని బలరాం పుచ్చుకోలేదు. సిగ్గుపడుతున్నాడేమోనని "బట్టలు కుట్టించుకో" అంది. బలరాం తీసుకోలేదు. రాజ్యలక్ష్మికి కొంచెం కోప మొచ్చింది. తను అతని స్థితిని చూసి జాలిదల్చి సాయం చెయ్యబోతుంటే, అంత హీనస్థితిలో ఉండి కూడా వద్దని అనటం బలరాం ప్రవర్తన ఆమెకు ఆశ్చర్యం కలిగింది.

"ఎందుకు తీసుకోవూ ? మాదగ్గర తీసుకో కూడదా ?" అంది మనస్సులో రోషాన్ని అణచుకొంటూ రాజ్యలక్ష్మి.

బలరాం మాట్లాడకుండా ఒక నిముషం పూరుకొని "వెళ్తా" నని చెప్పి వెళ్లిపోయాడు. రాజ్యలక్ష్మికి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఈ చిన్న కుర్రాడిలో ఉన్న ఆత్మాభిమానం, తన మనస్సులో అతనంటే తనకున్నజాలిని మాయంచేసి, అతనంటే గౌరవం ఏర్పరచుకొనేట్లు చేసింది తన డబ్బుతో తన ఆధిక్యం చూపించదల్చుకుంది. అతను తననీ, తన డబ్బునీ కూడా తృణీకరించాడు. అటువంటి వ్యక్తిని రాజ్యలక్ష్మి చూడటం అదే మొదటిసారి

ఆనాటినుంచీ, రాజ్యలక్ష్మికి బలరాం అంటే చాలా గౌరవం. బలరాం మొదట్లో రాజ్యలక్ష్మిని, ఆమె పతి అని ఇతరుల నోట విని, ఎక్కువగా గౌరవించకపోయినా, బాబాయి ఆమెగురించి చెప్పిన మాటలవల్లా, తనంటే ఆమె చూపే వాత్సల్యం వల్లా, ఆమెనుగురించి క్రమంగా తన అభిప్రాయం మార్చుకొని, ఆమెతో చనువుగా తిరగ నారంభించాడు. అంతేకాక బలరాంకు చిన్నప్పటి నుంచీ స్వతంత్రభావా లున్నాయ్. ఎవరేం చెప్పినా, అతను తను నమ్మినదానినీ, తనకు నచ్చినదానినే ఆచరిస్తాడు. అందువలన ఇతరులు చెప్పిన చెడ్డ కన్నా రాజ్యలక్ష్మిలో తను స్వయంగా చూసిన మంచికే ఎక్కువ ప్రాముఖ్యం నిచ్చాడు. తత్ఫలితంగా ఇద్దరిమధ్యా సోదర సోదరీ అనుబంధ మేర్పడింది.

బలరాం తరుచుగా తెనుగుపండితుడైన రామశర్మగారింట్లో ఉంటూ ఆయనను అత్యంత గురుభావంతో అనుసరిస్తుండేవాడు. రామశర్మగారు సదాచారసంపన్నుడూ, వివేకి. ఆయన శిక్షణలో బలరాంకు ఈ రెండూ అబ్బాయి. వారాలు కుదుర్చు

హైద్రాబాదులో టాంగా ఎక్కి వెడుతున్నా డొకాయన. బండి బోల్తాపడింది. అంతేకాక ఆయన గుర్రం కింద చిక్కుకుపోయాడు. "లే, తప్పుకో!" అని కసిరాడు.

"నాకు తెల్గురాదు;" అని సకిలించింది గుర్రం.

ఎస్. రంగధామరావు (సికింద్రాబాదు)

కొన్నప్పుడు కూడా, మడి జరిగే ఇళ్ళలోనే వారాలు కుదుర్చుకునేవాడు.

తన పదిహేనవ యేట బాబాయి పోయినదగ్గర్నుంచి పూర్తిగా తన కాళ్ళమీదే నిలబడవలసి వచ్చింది, బలరాంకు. రాజ్యలక్ష్మి సానుభూతి తప్ప ప్రపంచంలో బలరాంకు సాయపడేదేమీ లేదు. అయినా బలరాం అధైర్యం చెందకుండా, చిన్న క్లాసు కుర్రాళ్ళకు ట్యూషన్లు చెప్తూ, ఆ డబ్బుతో తను బట్టలు పుస్తకాలూ కొనుక్కొంటూ ఎలాగో స్కూలుఫైనలు అయిందనిపించాడు. ఆతరువాత హిందీ, టైపూ ఈ రెండు నేర్చుకుంటూ, ఉద్యోగంకోసం అన్వేషించేవాడు.

ఈ సమయంలోనే రాజ్యలక్ష్మి తన పేరుతో ఒక నాటక కళాసమితి ప్రారంభించింది. దానికి గుమాస్తాగా నెలకు ఇరవై రూపాయలజీతం మీద బలరాంని నియమించింది. బలరాం అందు కంగీకరించాడు. తను ప్రత్యక్షంగా సాయంచేస్తే అతను అంగీకరించడని, పరోక్షంగా ఈ ఏర్పాటు చేసింది.

రాజ్యలక్ష్మికి నాటకకళ అంటే చాలా అభిమానం. ఆమె భావాలు చాలా ఉన్నతమైనవి. ఆమెనొక జమీందారు ఉంచుకున్నాడు. ఆయనకు వివాహం లేదు. ఆమే, అతనూ భార్యాభర్తలులా మెలుగుతారు. అయినా ఆమె స్వేచ్ఛకత డెన్నడూ అడ్డు రాడు. ఆమె ఏది కోరితే దాన్ని తెచ్చిస్తాడు.

ఆమె చాలా పుస్తకాలు చదివింది. ప్రత్యేకంగా పండితులకు డబ్బిచ్చి వారి దగ్గర కావ్యాలూ, నాటకాలూ, పురాణాలూ మొదలైనవి చదువుకొంది. ఎంతో జ్ఞానం సంపాదించింది ఆమెకు భగవద్భక్తి కూడా హెచ్చు. సంస్కరణాభిలాష ఎంతో ఆమెలో ఉంది. ఆమె అంటే ప్రజలకు గౌరవం. గాంధీజీ ఉపదేశాలన్నీ పాటించాలని చూస్తుంది. ఖద్దరు ధరిస్తుంది. రాట్నం వడుకుతుంది.

రాజ్యలక్ష్మి వివేకం కొన్ని కుటుంబాల్ని కాపాడింది. సాధారణంగా వేశ్యలవలన అనేక కుటుంబాలు నాశన మవుతాయి. కాని ఆమె తనకు అటువంటి అపఖ్యాతి రాకుండా కాపాడుకొంది. ఒకసారి ఒక అధికారి ఆమెను తనతో కలిసి ఉండమని కోరాడు. అతను వివాహితుడనీ, అతని భార్య చిన్న వయసుతో నున్న చక్కని చుక్క యనీ రాజ్యలక్ష్మికి తెలిసింది. రాజ్యలక్ష్మి ఆయనకు తన భార్యలో కన్పించిన లోప మేమిటని ఆయన నడిగింది. ఆయన ఏవో కొన్ని విషయాలలో తమ దంపతులిద్దరకూ సాపగలేదని చెప్పాడు. రాజ్యలక్ష్మి, ఆయన భార్యను కలుసుకొంది. ఆ భార్యా భర్తలిద్దరూ సుఖంగా కాపురం చేసేట్టు చూసింది.

అనేకులకు అనేక విధాల ఉపకారం చేసేది. ఎవరైనా కష్టాలలో ఉన్నారన్నా, ఆకలిదప్పులతో బాధపడుతున్నారన్నా ఆమె చూసి సహించలేక పోయేది. వారి కేదోవిధంగా సాయం చేసేది. వూరిళ్ళు కాలిపోయి అలమటించే జనానికి, తుఫాను దెబ్బకు ఇళ్ళు కూలిపోయి నిరాశ్రయులైన జనానికి అన్నదానం, వస్త్రదానం మొదలైనవి జరిపించటానికి ముందంజ వేసేది.

ప్రజలయొక్క దరిద్రాన్ని, బాధని చూస్తూ, ఆ సమయంలో గుండె నిబ్బరంతో పనిచేసినా తరువాత రాత్రంతా వారికోసం కన్నీరు కారుస్తూ గడిపేది. ఒక్కొక్కప్పుడు తనకింత నికృష్టజన్మ నిచ్చాడని, భగవంతుణ్ణి దయావిహీనుడని నిందించేది. మరొకప్పుడు తనకు భోగభాగ్యా లిచ్చి, కొంతవరకూ నైనా బీదా బిక్కికి సహాయం చెయ్యడానికి అవకాశ మిచ్చాడని భగవంతుడికి ధన్యవాదాలర్పించేది.

వాడిన పూలు వికసించాయి

రాజ్యలక్ష్మి ప్రియుడైన జమీందారుగారు ఒక పెద్ద హాలు కట్టించి నాటక కళాసమితి కిచ్చారు. వూరిలోని ప్రముఖుల నందర్నీ అందులో మెంబర్లుగా చేర్చి, వారి విరాళాలతో ప్రతినెలా ఒక నాటకాన్ని ప్రదర్శించాలనే ఆశయంతో రాజ్యలక్ష్మి ఈ సమితిని ప్రారంభించింది. ఈ సమితి ద్వారా ఉత్తమ కళాకారులకు తగిన సన్మానం జరిపించాలనీ, యువకళాకారులకు తగిన ప్రోత్సాహ మివ్వాలనీ, నూత్న కళోపాసకులకు తగిన శిక్షణ నివ్వాలనీ ఆమె ఉద్దేశించింది. బలరాం ఈ సమితికి గుమస్తా పని చేస్తూ, ఉత్సాహంతో అనేక నాటకాల నేర్పాటు చేస్తూండేవాడు.

ఒక చిన్నపిల్లవాడు ఒకటే ఏడవటం చూచి, "ఏమి" టని అడిగాడు పెద్దమనిషి.

"మా అక్కయ్యకు వారం రోజులు సెలవు లిచ్చారు. మా కివ్వలేదు!" అని పిల్లవాడన్నాడు.

"ఎందు కివ్వలేదు?"

"అసలు నేను స్కూలికే వెళ్ళటంలేదు!" అన్నాడు పిల్లవాడు ఏడుస్తూ.

టి. ఓ. ఇ. (బొంబాయి)

క్రమంగా బలరాంలో కూడా నాటకాలలో వెయ్యాలనే వాంఛ ప్రబలమవసాగింది అది గమనించి రాజ్యలక్ష్మి, ముందు అతను ఒక స్థిరమైన ఉద్యోగం సంపాదించుకొన్న తరువాత ఆ విషయం ఆలోచించవచ్చునని, అంతవరకూ అతని కోరికను తీర్చే విషయం వాయిదావేసింది. ఆమె మనసులో ఏముందో ఎవరికీ తెలియదు. బలరాంకు టైపిస్టు ఉద్యోగం దొరికిన నాలుగేళ్ళకు ఒక సాంఘిక నాటకంలో హీరోగావేసే అవకాశ మిచ్చింది.

బలరాంది చక్కని అవయవపుష్టి గల విగ్రహం. వేషం వేసినప్పుడు అతనిలో మంచి కళ ఉట్టిపడుతూ ఉంటుంది. శాకుంతల నాటకంలో అతని చేత దుష్యంతుడి పాత్ర వేయిద్దా మనుకొంది రాజ్యలక్ష్మి కాని బలరాంకి శృంగారభావాల్ని అభినయించడం బొత్తిగా చాతకాదని రిహార్సల్సులో కనిపెట్టి ఆ ప్రయత్నం విరమించింది ఆమె. ఒక సాంఘిక నాటకంలో దేశభక్తుడైన యువకుడుగా నటించడానికి అవకాశమిచ్చింది అతనికి.

కొంతవరకూ రిహార్సల్సు జరిగి తన అసమర్థత వలన ఆగిన శాకుంతల నాటకంలో దుష్యంతుడి పాత్ర వెయ్యాలని బలరాంకి చాలా పట్టుదలగా ఉంది.

బలరాం ఇంతకుమునుపు ఉంటున్న గది, ఆ యింటియజమానికి అవసర మైనందున ఖాళీ చేయవలసి వచ్చింది. అంతకన్నా కాస్త అద్దె ఎక్కువైనా మంచి గదికోసం వెతుకుతూ కోదండరావుగారి ఇంటికి వెళ్ళాడు, వారింట్లో ముందు గది అద్దె కిస్తారని తెలిసి. బలరాం చాలా బుద్ధిమంతుడనీ, సదాచారపరాయణుడనీ విని కోదండరావుగారు అతనికి ఏమాత్రం సంశయించకుండా తమ ముందు గది నిచ్చారు. అతను ప్రవేశించిన రెండు మూడు రోజుల్లోనే. అతను నాటకంలో వెయ్యడం, రాజ్యలక్ష్మి నాటక సమితిలో పనిచేస్తున్నాడని తెలియడం, ఈ బ్రహ్మచారిని స్వంత సోదరుడిలా చూసుకొంటుంది ఆమె అని వినడంతో కోదండరావుగారికి బలరాం అంటే ఎక్కడలేని అభిమానమూ పుట్టుకొచ్చింది.

ప్రొద్దున్న భోంచేస్తూ "అమ్మాయ్! మాలతీ, బలరాంకి పాలెవరు పోస్తున్నారో ? ఈ వూళ్ళో గొల్లవాళ్ళు పోసేపాలల్లో నీళ్ళపాలే ఎక్కువ. ఎలాగా మన గేదె పూటకు రెండు శేర్లు పాలిస్తోంది. అన్నీ మనకు అవసరంలేదు గాబట్టి, ఒక పావుశేరు అతనికిద్దాం" అన్నారు కోదండరావుగారు, కూతురు మాలతిని పిల్చి.

ఉయ్యాలలో ఏణ్ణర్థం పిల్లడ్ని వూపుతూ జోకొడుతున్న మాలతి అనే యువతి "అలాగే నాన్నా" అంది.

సాయంకాలం బలరాం ఆఫీసునుంచి వచ్చి, గది తలుపు తీసి హుషారుగా కూనిరాగం తీస్తూ కాఫీ పెట్టుకుందామని స్టవ్ వెలిగించి నీళ్ళ పెట్టాడు. పొద్దున్న కొళాయి దగ్గర, ఆ యింటివారి అమ్మాయిని చూసిన దగ్గర్నుంచి, బలరాం వూహాలోకంలోనే విహరిస్తున్నాడు. అతనికి ఈమధ్యనే స్త్రీ, పురుషుడు, ప్రేమా అన్న విషయాలమీద మనస్సు పోతోంది. దానికి ముఖ్యకారణం, రాజ్యలక్ష్మి అతనితో "ఎన్నాళ్ళిలా బ్రహ్మచారిగా ఉంటావ్ ? మంచి అమ్మాయి నొకర్తెని చూసి పెళ్ళిచేసుకో. బాబూ" అని అంటూఉండడం. పొద్దున్న తను చూసిన అమ్మాయిలాటి అమ్మాయిని పెళ్ళి చేసుకోవా లనుకున్నాడు బలరాం. ఆ అమ్మాయిలో ఉట్టి అందమే కాదు. ఏవో వూహకందరాని లోతులు ఆమె కళ్ళల్లో కనిపించాయి. ఆమె తల వంచుకొని వెళ్ళి పోయిన తీరులో ఏవో విషాద మధురభావాలు కన్పించాయి బలరాంకి. స్త్రీలు గంభీరంగా ఉండాలనీ, విరగబాటూ, పెడసరం మొదలైనవి కలిగిఉండకూడదనీ బలరాం

ఉద్దేశం. ఉట్టి పుణ్యానికి పకపక నవ్వుతూ విరగ బడి పోయే అమ్మాయిల్ని చూస్తే బలరాంకి వళ్లు మంట. అలా లేకుండా నిదానం, శాంతం, సహనం ప్రదర్శించే స్త్రీ అంటే అతనికి చాలా గౌరవం. బలరాం ఊహలో, తను పొద్దున్న చూసిన అమ్మాయి చాలా మంచి అమ్మాయి అయిఉండా లనుకొన్నాడు.

బ్రష్‌మీద నీళ్ళు పెట్టి ఆలోచిస్తున్న బలరాం, తలెత్తేటప్పటికి, ఒక పదకొండేళ్ల అమ్మాయి ఒక గ్లాసుతో పాలు తెచ్చి టేబిలుమీద పెట్టడం చూసి, "ఏమిటి విశేషం ?" అని ప్రశ్నించాడు ఆ అమ్మా యిని. ఆ అమ్మాయి కోదండరావుగారి అమ్మాయని అతనికి తెలుసు.

"మా అక్కయ్య ఇమ్మంది" అని చెప్పి వెళ్లి పోయింది, ఆపిల్ల.

బలరాం నవ్వుకున్నాడు. బహుశా పొద్దున్న తను చూసిన అమ్మాయి పంపిఉంటుంది. చిక్కని పాలు. తరువాత కోదండరావుగారి ద్వారా తెలుసుకో వచ్చు అసలు విషయం అని, ఆ పాలతో కాఫీ కలుపుకు తాగాడు. కాఫీ చాలా బావుందనిపించింది.

సాయంకాలంపూట ఒకసారి రాజ్యలక్ష్మి వద్దకు వెళ్లడం బలరాంకి అలవాటు. రాత్రి తొమ్మిది గంటలవరకూ రిహార్సల్సు గాని, లేక నాటక కళా సమితికి సంబంధించిన ఇతర కార్యకలాపాలు గాని చూసుకొని అప్పుడు తిరిగి తన గదికి వచ్చి భోజనం చేయడం అతని కలవాటు. వంట రెండు పూటలకూ ఒకసారే పొద్దున్నే చేసేస్తాడు.

మళ్లీ బట్టలు వేసుకొని బయల్దేరదా మను కుంటూంటే, చంటిపిల్లాడి నెత్తుకుని ఆ చిన్న మ్మాయి మళ్లీ వచ్చింది.

ఆ పిల్లాడిని చూస్తూంటే బలరాంకి ఎంతో ముచ్చట వేసింది. తన చేతుల్లోకి తీసుకొంటూ "మీ తమ్ముడా ?" అని అడిగాడా పిల్లని.

"మా అక్కయ్య కొడుకు" అంది ఆ అమ్మాయి.

బలరాం నిర్ఘాంతపోయాడు. తను చూసిన అమ్మాయి వివాహితా ! ఒకవేళ ఆ అమ్మాయి కాక ఇంకోఆమేమో ?" మీ రెంతమంది అక్కచెల్లెళ్ళు ?" అని అడిగాడా అమ్మాయిని.

"ఇద్దరం. నేనూ, మా మాలతక్కయ్యా" అంది ఆ అమ్మాయి.

తను ఎంత పొరపాటు చేసినదీ తెలిసి బలరాం చాలా నొచ్చుకున్నాడు. పొద్దున్న తను చూసి నమ్మాయికి మెడలో ఏమీ లేకపోవడంవల్ల అవివా హిత అనుకొన్నాడు. తను బహుశా సరిగా చూసి ఉండడు.

"మీ బావగారి దేవూరు ?" అని, అడిగాడు తన తత్తరపాటును ఆ అమ్మాయి ఎక్కడ కనిపెడ్తుందో నని, ధోరణి మార్చడానికి బలరాం.

"మా బావ చచ్చిపోయి రెండేళ్ళయింది" అని చెప్పి ఇంతలో "వాణి" అని లోపల్నుంచి వాళ్ల క్కయ్య పిలవడంవల్ల పిల్లణ్ణి తీసుకొని లోపలికి వెళ్లిపోయింది ఆ అమ్మాయి.

హఠాత్తుగా పిడుగుపడినా అంత చలించ డేమో, బలరాం ! పొద్దుటనుంచి తనమనస్సు నాక్రమించిన యువతి, వివాహిత, విధవ, పసి బిడ్డ తల్లి. ఒకవైపున ఆమె స్థితికి ఆమెమీద జాలి, తను ఆమెనుగురించి ఆలోచించి పాపం చేసేనేమో నన్న భీతి మరొకవైపునా మనసును వ్యాకుల పరుస్తుండగా, గది తలుపు తాళంవేసి రాజ్య లక్ష్మివద్దకు బయల్దేరాడు.

నాటక కళాసమితి మందిరంలో, స్టేజికి దిగు వగా నాలుగు కుర్చీలూ, ఒక టేబిలూ వేసి ఉన్నాయి. ఒక కుర్చీమీద రాజ్యలక్ష్మి కూచొని ఏదో చదువుకుంటోంది. వేరొక కుర్చీమీద రాజారావు గారు, అంటే రాజ్యలక్ష్మి ప్రియుడైన జమీం దారుగారు, సిగరెట్టు తాగుతూ దీర్ఘంగా ఆలో చిస్తున్నారు. రాజారావుగారు చాలా అందమైన మనిషి. మొహంలో జమీందారీ కళ ఉట్టిపడుతూ ఉంటుంది. నిజానికి అందంలో ఆయన ముందు రాజ్యలక్ష్మి పూర్తిగా తీసికట్టు. ఆమె కనుముక్క తీరు బాగుంటుంది గాని, రాజారావుగారితో మాత్రం సరిపోరదు. ఆయనకు నలభై యేళ్ళుంటాయి. బలరాం, వాళ్లిద్దరూ మౌనంగా కూర్చోడం చూసి, ఏదో విశేషం ఉందని పసికట్టి, తన మానాన తను నాటక కళాసమితి అక్కౌంటు పుస్తకాలు ముందర

ముద్దాయి గుండె నిబ్బరం, సాహసం గడుగ్గాయి తనం, గడుసుతనం ..." అని ప్రారం భించారు జడ్జీగారు.

ముఖస్తుతి మంచిది కాదని మీకు తెలీనట్టుంది!" అన్నాడు ముద్దాయి మందలింపుగా.

టి. వి. రంగరావు (నెల్లూరు)

వేసుకొని రాసుకు కూచోడం అరంభించాడు. రాజ్య లక్ష్మి తలెత్తయినా అతనివైపు చూడలేదు.

అయిదు నిముషా లయింతరువాత రాజారావు గారు "బలరాం, నువ్వెప్పుడైనా కాశీ, రామేశ్వరం మొదలైన తీర్థయాత్రలు చేశావా ?" అని అడి గారు. హఠాత్తుగా తీర్థయాత్రలప్రసక్తి ఎందుకు వచ్చిందో బలరాంకి బోధపడలేదు.

"లేదండీ" అన్నాడు

"ఒకసారి మనం తీర్థయాత్రలు చేసి రావా లోయ్ ఈ ప్రపంచమంతా మాయతో నిండి ఉంది. కాస్త అప్పుడప్పుడు భగవంతుణ్ణి కూడా స్మరించాలి. అందుకని త్వరలోనే తీర్థయాత్రలకు బయల్దేరాలనుంది. నువ్వు కూడా కొన్నాళ్ళు సెలవుపెట్టి రాకూడదూ ?" అన్నారు రాజారావు గారు.

"అలాగే ప్రయత్నిస్తాను. అక్క కూడా వస్తుందా ?" అని అడిగాడు బలరాం. రాజ్య లక్ష్మిని అక్క అంటాడు అతను.

"అబ్బే ! ఆవిడెందుకు వస్తుందోయ్ ? ఆవిడ కిదే కైలాసం, ఇదే వైకుంఠం. పైగా, దేవుడి దగ్గరకు నే నెందుకు వస్తాను ? నా దగ్గరకే దేవుడు రావాలంటుంది. ఆవిడ" అని రాజ్యలక్ష్మి కేసి చూశారు. ఆమె ఏమీ మాట్లాడలేదు. రాజారావు గారు లేచి "సరే వెళ్లొస్తా" అని బయల్దేరారు. ఆయన విధిలేక వెళ్తున్నట్టు కన్పించారు.

రాజారావుగారు నాలుగడుగులు ముందుకు వేశాక, తనకు వస్తున్న నవ్వును ఆపుకొంటూ రాజ్యలక్ష్మి "పనసపళ్ళు తేవడం మర్చిపోకండి" అంది ఆయన్ని ఉద్దేశించి, ఆయన దిగులుగా తల ఆడిస్తూ "అలాగే" అని వెళ్లిపోయారు.

"ఏమిటక్కా, విషయం?" అని బలరాం ఆమెను అడిగాడు.

"ఏమీలేదు బాబూ. వాళ్ళ గ్రామంనుంచి 'పొలాలన్నీ వర్షపు నీరుతో నిండిపోయాయి. రైతులు ఎంతో అలమటిస్తున్నారనీ, ఒక్కసారి ఆయన్ను రమ్మని' మూడుసార్లు కబురొచ్చింది. ఈయన ఇక్కణ్ణుంచి కదలరు. 'ఒక్కసారి వెళ్ళి వాళ్లపరిస్థితి చూసిరండి. లేకపోతే మీతో మాటాణ్ణు' అని అన్నానని, తీర్థయాత్రలకు వెళ్లి పోతానని బెదిరిస్తున్నారు. చివరి కెలాగో బయ ల్దేరి వెళ్లారు" అంది రాజ్యలక్ష్మి నవ్వుతూ.

బలరాం కూడా నవ్వి "బాగానే ఉంది" అన్నాడు. రాజారావుగారికి రాజ్యలక్ష్మి అంటే ఎంత అభి మానమో బలరాంకు తెలుసు.

"అన్నట్టు మన నాటకం హడావుడిలో అడ గడం మర్చిపోయాను, నీ కొత్త గది ఎలావుంది ? సదుపాయంగా ఉందా ?" అని అడిగింది రాజ్య లక్ష్మి బలరాం వైపు చూస్తూ.

"బాగానే ఉంది కానీ .... " అని ఆగాడు బలరాం అతనిలో ఏదో చిన్న ఆవేదన ప్రారంభ మైందని గ్రహించింది రాజ్యలక్ష్మి.

"ఏం బాబూ ?" అని సానునయంగా అడిగింది.

ఇంతలో నాటక కళాసమితి నటీనటులు కొందరు రావడంవల్ల ఆ సంభాషణ అంతతో ఆపి, ఆ క్రితం రోజు నాటకంగురించి మాట్లాడసాగారు. నటీ నటులంతా బలరాం చాలా బాగా నటించాడనీ మెచ్చుకున్నారు. కొత్త నాటకంలో కూడా అతనే హీరోగా వేస్తే బాగుంటుం దన్నారు. తాము వెయ్యబోయే నాటకంలో అందరికి పాత్రల నిర్ణయంచేసి, వారి పోర్షన్లు వ్రాసిన పుస్తకా లిచ్చి పంపేసరికి రాత్రి తొమ్మిదిగంట అయింది. బలరాం రాజ్యలక్ష్మి మిగిలిపోయారు. బలరాం తను కూడా లేచి వెళ్దా మనుకుంటూంటే "ఇవాళ శనివారం కదా. నీకు పాలూ, పళ్ళూ తెప్పిస్తాను, కాస్సేపు కూచో" అంది రాజ్యలక్ష్మి

"అరె. ఆ సంగతే మర్చిపోయానే ప్రొద్దుటి హడావుడిలో."

"ఏమిటా హడావుడి ?"

"అబ్బే ! ఏం లేదూ" అని కాస్సేపాగి బలరాం ఏదో ఆలోచిస్తున్నట్టు మొహం పెట్టి "నేను యివాళ ఒక పాపకార్యం చేశానక్కా" అన్నాడు దిగులుగా.

"ఏమిటది బాబూ ?" అనడిగింది రాజ్యలక్ష్మి.

"నేను యివాళ ప్రొద్దున్న స్నానం చెయ్య డానికి వెళ్లినప్పుడు మా యింటాయన పెద్దమ్మా యిని చూసి, ఆమె అందంగా ఉందని మనస్సులో ఏమేమో పాపపు టూహాలు వూహించాను. కాని

వాడిన పూలు వికసించాయి

ఆమె వివాహితయనీ, భర్తను కోల్పోయిన అభాగ్యురాలనీ, ఒక పసిబిడ్డ తల్లి అని తెలిసింది. అప్పటి నుంచి నా తప్పు నాకు తెలిసి చాలా బాధపడుతున్నాను."

రాజ్యలక్ష్మి సూటిగా బలరాంవైపు చూసి "ఆ అమ్మాయి అందమైనదేనా ?" అని అడిగింది.

"ఎంత అందమైనదైతే మాత్రం ఏం లాభం ? ఆమె అందం చూసి ఆనందించేవా రెవరు ?" అన్నాడు విచారంగా బలరాం.

"బాబూ, నీకు హృదయముందా ?" అని రాజ్యలక్ష్మి అడిగింది.

బలరాం ఆశ్చర్యంతో "అదేమిటక్కా, అలా అంటున్నావ్" అన్నాడు.

"నీకు హృదయం ఉంటే ఆ అమ్మాయిని వివాహం చేసుకో."

"అదెలాగక్కా. మన మతంలో అటువంటిది లేదుకదా ...."

"మతం అంటే నీకేం తెలుసు బాబూ ? సంధ్య వార్చడం, గాయత్రీజపం చేయడం తెలిసినంతమాత్రాన, మతం అంటే అంతా నీకు తెలిసిపోయిందా ? మానవజాతిలో హింసా ప్రవృత్తి పోగొట్టడానికీ, మానవజాతి కన్నీటిని తుడవడానికీ, మనుష్యులలో ఉన్న వేదనను పోగొట్టడానికీ, కరుణాస్వరూపుడైన ఈశ్వరుడి ప్రేమ కందరూ అర్హులని బోధించడానికీ మతం పుట్టింది. మనకు వెలుగు చూపించాలని ప్రయత్నించే మతం పేరులో, ఒక స్త్రీ—ఒక జీవి—జీవితాంతం అంధకారంలో గడపాలని తీర్పు నిచ్చే హక్కు నీ కెక్కడి నుంచి వచ్చిందో చెప్పు బాబూ ?"

బలరాం రాజ్యలక్ష్మివైపు వింతగా చూసి "అయితే విధవా వివాహానికి ఒప్పుకోవాలా ?" అని అడిగాడు.

రాజ్యలక్ష్మి బలరాం వైపు చూడటంలేదు. ఆమె ఎక్కడో దూరంగా ఉన్న అదృశ్యలోకం చూస్తూ మన సాంఘిక దురాచారాల్ని నిర్మూలించిననాడే నువ్వు మతానికి నిజమైన సేవ చేస్తావు" అంది.

"విశాలదృక్పథంతో చూస్తే నువ్వు చెప్పింది నిజమే నక్కా. కాని మన చుట్టూ ఉన్న వాతావరణం బట్టి మనం నడచుకోవాలి గదా. నేను ఒక విధవనే పెండ్లాడితే నలుగురూ నన్నూ, ఆమెనూ వెలివెయ్యవచ్చు. అప్పుడు మా దైనందిన జీవితం చాలా కష్టమయం కావచ్చు. సంఘంయొక్క సానుభూతి లేందే ...." అని బలరాం అనబోతూంటే రాజ్యలక్ష్మి ఉద్రేకంతో "ఆగు" అంది. బలరాం తెల్లబోయాడు.

వణికిపోతున్న కంఠంతో, ఎర్రబడినముఖంతో "రాజ్యలక్ష్మి" ఏం మనిషివయ్యా నువ్వు ? ఎందరో మహాపురుషులుపుట్టిన దేశంలోనే నువ్వు పుట్టావా ? ఆ మహాపురుషులు కంఠమెత్తితే ప్రపంచం వారికి జోహారులర్పిస్తుందే! వాతావరణానికి జడిసి, నీ అంతరాత్మ తప్పు అని చెప్తున్నది అన

తిస్తావా ? నీలాటి ప్రబుద్ధులంతా తయారై స్త్రీలను అన్ని విధాలా అవమానంపాలు జేస్తున్నారు. నీ చెల్లెలే, చిన్న వయస్సులో భర్తను గోల్పోతే ఆమె హృదయం ఎంత ఆక్రోశిస్తోందో ఆలోచించు. స్త్రీ హృదయాన్ని ఏనాడైనా అర్థం చేసుకోడానికి ప్రయత్నించావా ? భారతనారి జీవితమంతా కన్నీటి మయమేనే ! తన కడుపు చీల్చుకు పుట్టి, తన రొమ్ము పాలతో పెరిగి, తన ప్రేమామృతాన్ని చవిజూచిన మగబిడ్డే తల్లిని అణిచెయ్యాలనీ, స్వేచ్ఛ లేకుండా జీవితంలో నరకాన్ననుభవించాలనీ శాసిస్తాడే ! మీ సంస్కారమంతా ఏమవుతోందయ్యా ?" అని అంటుంటే బలరాం కళ్ళమ్మట అశ్రువులు కారసాగాయి.

"నన్ను క్షమించక్కా ! ఇంకెప్పుడూ ఇలాటి తప్పుమాట మాట్లాడను. నేను మూర్ఖుణ్ణి. నీలాగ నేను ఆలోచించలేక పోయాను" అని గద్గదకంఠంతో మరి మాట్లాడలేకపోయాడు.

"నువ్వే కాదు బాబూ. లోకంలో మంచివాళ్ళంతా కొంతవరకూ చేతకానితనంతో కూడి ఉంటారు. వారిలో సమర్థత ప్రవేశింపచేసి, వారి మంచిని వెలికి తీసుకురావడం చాలా కష్టసాధ్యమైన పని. గాంధిజీ స్వాతంత్ర్యం కావాలని అనకముందే, కోట్లాది భారతీయులలో ఆ వాంఛా, దానికి తగిన త్యాగశీలతా ఉన్నాయి. అయినా గాంధిజీ వచ్చి, వారిలోంచి దాన్ని వెలికితీసేలోగా అది కన్పించలేదు. కాని వారంతా మరికొంచెం బుద్ధినీ, స్వతంత్రాలోచననూ ఉపయోగించివుంటే గాంధిజీ అవసరమే లేకపోను. కానీ వారలా చెయ్యలేదు. గాంధిజీ వచ్చారు. అనేక విధాలుగా మన భావాల్ని కొత్తపంథాల్లో నడిపించారు. అయితే ఆయన మనకు కొత్త సత్యమేమీ బోధించలేదు. ఆయన ప్రమాణంగా తీసుకున్నవి ప్రపంచంలో పురాతనమైన మతగ్రంధాలు. అయితే ఆయన చేసినదల్లా మనల్లో ఉన్న జడత్వాన్ని పోగొట్టి చైతన్యాన్ని ప్రవేశపెట్టారు. సాంఘికంగా మనలో గొప్ప విప్లవానికి తగిన పునాదీ, చక్కని బాటా కూడా ఆయన వేశారు. నీలాంటి యువకులంతా సంఘాన్ని ఆ నూతన మార్గాల్లో తీసుకువెళ్ళాలి. అంతేగాని పిరికితనానికి స్థాన మివ్వకూడదు" అంది రాజ్యలక్ష్మి.

బలరాం రాజ్యలక్ష్మివైపు చూసి, "నిజమే నక్కా. నువ్వు చెప్పింది నిజం. ఇకనుంచి నా జీవితం ఏదోవిధంగా సంఘసేవ కుపయోగిస్తాను. ఇంత వయస్సువచ్చినా నా జీవితంలో మంచి పనేదీ చెయ్యలేకపోయానని విచారిస్తున్నాను. ఇప్పుడు నా కళ్ళు తెరిచావు. నీ ఉపదేశం వ్యర్థం కాలేదని నువ్వే తెలుసుకునేట్టు చేస్తాను" అన్నాడు.

రాజ్యలక్ష్మి "మంచిదే బాబూ ! కానీ సంఘసేవ అనేది ఉద్రేకంతో చెయ్యవలసింది కాదు. ఉద్రేకం అనేది చెడ్డవే కాక మంచిని కూడా పెడమార్గం తొక్కిస్తుంది. నీ చుట్టు ఉన్న హృదయాలలో ఉన్న వేదనని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించు. అదే నిజమైన మానవసేవ" అంది. బలరాం మవునంగా తలూపాడు.

రాజ్యలక్ష్మి యిచ్చిన పాలూ, పళ్ళూ తీసుకొని, బలరాం ఆమెవద్ద సెలవు పుచ్చుకొని ఇంటికి వెళ్ళేటప్పటికి రాత్రి పన్నెండు గంట లయింది. కోదండరావుగారి యిల్లు నిశ్శబ్దంగా ఉంది. తన గది తాళం తీసి లోపలికి వెళ్ళి పక్కమీద పడుకొని రాజ్యలక్ష్మి మాటలంగురించి ఆలోచిస్తూ నిద్రపోయాడు.

బలరాం వెళ్ళిన చాలాసేపటివరకూ రాజ్యలక్ష్మి ఆలోచిస్తూ కూచొంది.

బలరాం మర్నాడు తన మామూలు అలవాటు ప్రకారం అయిదుగంటలకు లేచి కాలకృత్యాలు తీర్చుకుని సంధ్య వార్చుకొనేసరికి మళ్ళీ చిన్నమ్మాయి గ్లాసుతో పాలు తెచ్చిచ్చింది. బలరాం నవ్వుతూ "ఈపూట కూడా పాలు తెచ్చావా, వాణి" అన్నాడు.

వాణి నవ్వి, జవాబు చెప్పకుండా వెళ్ళిపోయింది. బలరాంకి పూటపూటా పాలెందుకు పంపిస్తున్నారో తెలియదు. అతను రోజూ పావుశేరుపాలు కొనుక్కుంటూండేవాడు. కోదండరావుగారి ధర్మమా అని ఈ రెండు పూటలూ పాలు కొనుక్కోనక్కరలేకుండా పోయింది.

బలరాం కాఫీ త్రాగి, అత్తెసరు, కుంపటి మీద పడేసి భగవద్గీత చదువుతూ కూచున్నాడు. కోదండరావుగారు, చంటి పిల్లాడి నెత్తుకుని గదిలోకి వచ్చారు. "ఏమిటోయ్ విశేషాలూ ?" అని పలకరించారు.

"విన్నా, ఇవాళా వాణి పాలు తెచ్చిచ్చింది" అన్నాడు బలరాం.


"ఆఁ. అదే చెప్దామనుకుంటున్నాను. మా గేదె పూటకు రెండు శేర్లు పాలిస్తోంది. అన్ని పాలు మా కక్కరలేదు. అందుకని నీ కో పావుశేరు పాలు ఇమ్మా ఉండమన్నాను."

"రక్షించారు. బయట నీళ్ళపాలే గాని మంచి పాలు దొరకవు. మీరు కావాలంటే మరో అణో, బేడో ఎక్కువే తీసుకోండి."

"ఛా. ఛా. డబ్బుమాటే ఎత్తవద్దు. మేం డబ్బుకోసం మిమ్మిస్తున్నా ననుకున్నావా ? మనలో మనకి అటువంటి తేడా లుండకూడదు" అని ఆయన గట్టిగా అనేటప్పటికి బలరాం ఏమీ అనలేకపోయాడు.

"మీ మనవడి పేరేమిటి ?" అనడిగాడు కోదండరావుగారి చేతుల్లో ఉన్న పిల్లడిని చూస్తూ.

"వీడా. వీడిపేరు రామేశం. వాళ్ళమ్మ ముద్దుకు రమేశ్ అని పిలుస్తుంది." అని కొంచెం విచారంగా "వీడు తల్లి కడుపులో పడగానే వాళ్ళ తండ్రి హఠాత్తుగా మశూచి వచ్చి చనిపోయాడు. అప్పుడు వీడి తల్లికి పదిహేనోయేడు. ఏం చెయ్యమంటావ్ ? కర్మ ! దాని కిప్పుడు పద్దెనిమిదో ఏడు



వస్తోంది దాని అందం, తెలివితేటలూ, అన్నీ బూడిదలో పోసిన పన్నీరైపోయాయి. ఏదైనా చదువు చెప్పించి కొంత వ్యాపకంలో పెట్టాలని చూస్తున్నాను. లేకపోతే ఎప్పుడూ దిగులుగా ఉంటుంది'' అన్నారు.

''తప్పకుండా అలాగే చెయ్యండి'' అన్నాడు బలరాం.

''ఎవర్నయినా మంచి హిందీ మాష్టర్ని చూడాలి.''

''మీ కభ్యంతరం లేకపోతే, నేనే చెప్తాను. నేను హిందీలో 'ప్రవీణ్' పాసయ్యాను. సర్కిల్ ఇన్‌స్పెక్టరుగా రమ్మాయిచేత విశారదకు కట్టించాను ఇంకా ముగ్గురు విద్యార్థులకు కూడా చెప్తున్నాను.''

''అయితే ఇంకేం. నా బెంగ తీరింది. కాస్త మా అమ్మాయిలకు కూడా చెప్పి పుణ్యం కట్టుకో'' అని ఆ విషయం కూతురుతో చెప్పడానికి లోపలికి వెళ్ళాడు.

తనకి ఉచితంగా పాలు సప్లయి చేస్తున్నందుకు కోదండరావుగారి ఋణం ఎలా తీర్చుకోవడమా ? అని ఆలోచిస్తున్న బలరాంకు ఈ విరా... హృదయం తేలికయింది

మరునాటినుంచీ మాలతి ...ం దగ్గర హిందీ నేర్చుకో నారంభించింది. ఆమెకు కొంత వరకూ ఇదివరకే వచ్చు. అందువలన ఆమెచే 'మధ్యమ' కు కట్టించాలని నిర్ణయించాడు బలరాం.

మూడు నెలలు గడిచాయి.

బలరాం హీరోగా నాటకంలో హీరోగా వేసి అందరి మన్ననల్నీ అందుకున్నాడు. ఆ నాటకం చూడటానికి మాలతి వచ్చింది. ఆ నాటకంలో ఒక చోట 'హీరో' 'హీరోయిన్' ని తన చేతులో కళ్ళు మూస్తాడు. అప్పుడు హీరోయిన్, తన కళ్ళు మూసిన హీరో చేతుల్ని తన చేతులో పట్టుకొని ప్రేమను చూపిస్తూ, ఎదురుగా ఉన్న కుర్చీమీద అతన్ని కూచోపెట్టాలి. ఆ సన్నివేశంలో బలరాం నటన అందరికీ నవ్వు తెప్పించింది. ఎందుకంటే, బలరాంకు స్త్రీని తాకడం అంటే భయం. రిహార్సల్సులో రాజ్యలక్ష్మి అతనికనేకసారులు ఎలా చెయ్యాలో ఎంత బోధపరచినా అతనికి ఖంగారు పోలేదు. దానికి తోడు ఆ హీరోయిన్ వేసే స్త్రీ, హేమలత అనే వేశ్య. ఆమె బలరాంని అల్లరి పెట్టాలనే ఉద్దేశ్యంతో, నటన పేరుతో అతని చేతిని గట్టిగా పట్టుకుని వదలకుండా నొక్కుతుండేది. బలరాం మనస్సులో ఎంత బాధపడ్డా, పైకేమీ అనలేకపోయేవాడు. ఎందుకంటే గట్టిగా తనేమైనా అంటే రాజ్యలక్ష్మి తనని వేషమే వెయ్యనివ్వకుంటుందేమో నన్న భయంవల్ల.

నాటకంలో సరిగ్గా ఆ సన్నివేశంలో హీరోయిన్‌ని తాకవలసి వచ్చినప్పుడు, బలరాం కంగారుపడడం సభికులు కనిపెట్టారు. దానికి తగ్గట్టు హేమలత అతని చేతులు గట్టిగా నొక్కింది. బలరాంకి కోపం కూడా వచ్చింది. మెల్లగా హీరోయిన్‌కి మాత్రం వినిపించేట్లు ''అబ్బ! వదులు'' అన్నాడు.

వాడిన పూలు వికసించాయి

స్టేజి దగ్గరగా ఉన్నవాళ్ళకి వినిపించి వాళ్ళు నవ్వుకున్నారు. మాలతి నవ్వింది. వాణి, ఆమెను ''ఏమే అక్కా ? ఎందుకు నవ్వుతున్నావే ?'' అని అడిగింది.

''మేష్టారికి హీరోయిన్ అంటే భయంలా గుందే'' అంది మాలతి నవ్వుతూ.

మర్నాడు పాఠం చెబుతున్నప్పుడు వాణి బలరాంని ''మేష్టారూ, మీకు నిన్న నాటకంలో హీరోయిన్ అంటే భయం వేసిందాండి ?'' అని అడిగింది, మాలతి గతుక్కుమని, చెల్లెలు వేపు కోపంగా చూసింది.

బలరాంకి వాణి ప్రశ్న అర్థంకాలేదు. ''ఎవరన్నారు అలా ?'' అని అడిగాడు, సందర్భం తెలియక. మాలతి తల వంచుకుంగి

రా... అండ్ నాను

కంపె... ఫోనుమోగింది. ''హాలో! రావుగారున్నారా ?'' అని అడిగారు టెలిఫోను చేసినవారు.

''లేరు బయటకెళ్ళారు !''

''హాలో, రావుగారున్నారా ?''

''లేదండీ, కోర్టుకెళ్ళారు ?''

''హాలో మిమ్మల్నే రావుగారు కావాలండీ !''

''నేనే, మాట్లాడుతున్నాను.''

బి సి. (మద్రాసు)

''మా అక్కయ్య చెప్పిందండి'' అంది వాణి.

''ఛీ ! నోరుమూసుకో'' అని చెల్లెల్ని కసిరింది మాలతి.

బలరాం నవ్వాడు. ''ఫరవాలేదులే. నాకు భయమేసిన మాట నిజమే నాది చాలా భయ స్వభావం'' అన్నాడు.

వాణి అక్కవైపు కోపంగా చూసింది. మాలతేమీ అనలేదు. బలరాం మనస్సులో ఏవో భావాలు మెదిలాయ్. తనలో తను అనుకుంటున్నట్లుగా 'నాది భయస్వభావం కాబట్టే మనస్సులో ఉన్న మాటను ఎప్పటికీ బయటపెట్టలేక పోతున్నాను'' అన్నాడు.

మాలతి 'ఏమిటది' అన్నట్లు అతని వైపు చూసింది.

బలరాం బరువుగా నిశ్వాస వదలి పాఠం చెప్పడం ప్రారంభించాడు. ఇంతట్లో వాణి తల్లి, వాణిని పిలవడంవల్ల వాణి తను యింట్లోకి వెళ్ళింది మాలతీ, బలరాం ఇద్దరే మిగిలారు.

మాలతి ''ఇందాక మీ రన్నమాట నా కర్థం కాలేదు'' అంది.

బలరాం ఒక్క నిముషం ఆలోచించాడు. చివరకు ధైర్యం తెచ్చుకొని ''ఏమీలేదు మాలతీ, నువ్వంగీకరిస్తే నిన్ను వివాహ మాడదా మనుకొంటున్నాను'' అన్నాడు వణుకుతున్న కంఠంతో.

మాలతి తెల్లబోయింది. తరువాత ''అది అసంభవం. మీరు నామీద ఎంత దయ చూపించదల్చినా, మా నాన్నా, అమ్మా, సంఘం ఒప్పుకోరు'' అంది.

''అవన్నీ నేను చూసుకుంటాను. నాకు కావలసింది నీ అంగీకారం'' అన్నాడు బలరాం. ఇంతలో వాణి ప్లేటునిండా లడ్డూలు, జిలేబీ, కారాబూందీ, బజ్జీలు తీసుకొచ్చి ''మేష్టారూ ఇవాళ మా రమేశ్ పుట్టినరోజు. మీరు ఇవి తీసుకోవాలి'' అని ఆ పళ్ళెం బల్లమీద పెట్టి, కాఫీ ...డానికి

మళ్ళీ ...ం అంటే నా కిష్టం. ...డ బాధ్యతంతా నేను సంతోషంతో స్వీకరిస్తాను. నీ నిర్ణయ మేమిటో చెప్పు మాలతీ'' అని ప్రాధేయపూర్వకంగా అడిగాడు.

మాలతి కళ్ళవెంబడి నీళ్ళు కారుస్తూ ''మీ యిష్టం'' అంది ఇంతలో వాణి కాఫీ తీసుకు వచ్చింది. మాలతి అక్కడినుంచి లేచి వెళ్ళిపోవా లనుకుంది. ఆమె లేవబోతూంటే బలరాం 'ఒక్క నిముషం కూర్చో మాలతీ'' అన్నాడు. వాణి లోపలికి వెళ్ళిపోయింది.

మాలతి ఆగి ఏమి టన్నట్లు అతనివేపుచూసింది.

బలరాం ''ఇవేళ రాత్రే మీ నాన్నగారితో చెప్దా మనుకుంటున్నాను'' అని అంటూంటే ''నువ్వేమీ చెప్పక్కర్లేదోయ్, నా కన్నీ తెలుసు'' అంటూ కోదండరావుగారు గదిలో ప్రవేశించారు. ఆఫీసు నుంచి సరాసరి ఇంట్లోకైనా వెళ్ళకుండా వస్తూ.


మాలతి ''నాన్నా'' అని దీనంగా, కళ్ళమ్మట నీళ్ళు కారుస్తూ అంది.

ఆశ్చర్యపోతున్న బలరాంతో ''నిన్న రాత్రి నాటకానికి వచ్చినప్పుడు రాజ్యలక్ష్మి, రాజారావూ నన్ను వారింట్లోకి ఆహ్వానించి ఈ విషయం చెప్పారు. రాజ్యలక్ష్మి చాలాసేపు వాదించిన పిమ్మట, మాలతికి నీతో పునర్వివాహం జరపడానికి నేను అంగీకరించాను. ఇవాళ నా ముఖ్య స్నేహితు లిద్దరు ముగ్గురితో కూడా సంప్రదించాను. వాళ్ళుకూడా ఇది తప్పక జరగవలసిందే నన్నారు. ఎల్లుండి రిజిస్ట్రాఫీసులో ఈ పెళ్ళి అయిందనిపిద్దాం'' అని కోదండరావుగా రన్నారు.

బలరాం ''కోదండరావుగారూ మీ రింత సహృదయు లనుకోలేదు'' అన్నాడు.

కొత్త బట్టలు తొడుక్కున్న రమేశ్‌ని వాణి ఎత్తుకువచ్చి ''నాన్నా రమేశ్‌కి కొత్తబట్టలు తొడిగించాను'' అని కోదండరావుగారి కివ్వబోతూంటే బలరాం తన చేతుల్లోకి తీసుకొని ''ఇకనుంచి వీడి భారమంతా నాది'' అన్నాడు, కోదండరావుగారు నవ్వారు. ★


గళ్లనుడికట్టు - 85



అడ్డం

1. ఆమె కాదు !
3. ఉన్నమాట అంటే ఇది ఎక్కువ అంటారు.
5. నార ఇచ్చే ఒక వృక్ష విశేషము.
7. సంతోషము.
9. చెట్టు. 'కోయిల చేరునే....లకు' (భాగవతము)
12. నీరు పారేది !
13. అటునుంచి మితమైన ఆహారం (వాడుకలో)
15. కాదు కాదు కాదా ? మరేమిటి ?
17. మహాభారతంలో ఒక జూదరి.
19. పాడేది ?
20. కలగాపులగ మయిపోయిన ఒక పంచమీ విభక్తి ప్రత్యయం.
21. వేణి.
23. కానుక పాడు కాదు కాబట్టి
25. ప్రపంచములో దాక్కున్న కొంత.
28. 38 అడ్డంలో చేపలు పట్టేది.
30. బరువు చూడటం.
31. యముడి పట్టణం.
34. కలిసినది.
38. ప్రేమ.
39. చిందరవందర అయిన 11 నిలువు వస్తువులు.
40. వర్షం!

84-వ గళ్ల నుడికట్టుకు జవాబు



నిలువు

1. ఆ గోపులో అదే !
2. కన్ను.
3. ఉదరము తగ్గించినచో పైనది.
4. ఎటునుంచి చూసినా సంతోషమే !
5. ఇదికూడా రెండు వైపుల నుంచీ ఒకటే అర్థం —నీటినుంచి పుట్టిన, అని!
6. చాకలి—.
7. దుఃఖించు ముందరది.
8. తాళము అరువు దగ్గరలో ఉన్నది.
10. 9 అడ్డంలో దాగిఉన్న డోలు, కనీసం చర్మ వాద్య విశేషం.
11. మౌక్తికము.
12. దూది—
14. మరొక పంచమీవిభక్తి ప్రత్యయం, కూతురు.
15. అటుకు కొమ్ములు తీస్తే సామాను దాచుకో వచ్చు.
16. —మంచం.
17. ఒక పప్పుదినుసు.
18. సత్యమే !
22. తొమ్మిది కొత్తది.
24. గరుకు కాదు
26. వస్త్రమునకు సంబంధించినది.
27. స్వర్గము.
29. తాళ విశేషము.
30. నీరు పారేది తూకములోనిదే !
32. దారికి వంకర.
33. మనుష్యులు ఎక్కి, తొక్కి, లాగేవి.
34. 34 అడ్డములో హద్దు.
35. తేమకొక పరుషం చేరిస్తే అడ్డంగా పెట్ట వచ్చు.
36. —గింజ.
37. తన్ను!

గుర్రాల 'రేసు' ప్రారంభం అవుతోంది. ఒకాయన హడావుడిగా వచ్చి, 'రాజా' అనే గుర్రం మీద వందరూపాయలు కాస్తున్నాడు. పక్కనే నుంచుని ఉన్న మరొకరు, "ఆ గుర్రంనాది! గెలిచే అవకాశం లేదు దేనికడతారు ?" అన్నాడు.

"తక్కిన మూడుగుర్రాలూ నావిలెండి !"

కె. తారకం (గుంటూరు)

న్యూఢిల్లీ లేఖ

7వ పేజీ తరువాయి

జగ్జీవన్‌రామ్, సత్యనారాయణసిన్హా 1946 సెప్టెంబరు 2 వ తేదినుంచి అధికారంలో ఉన్నారు ఈ ఎన్నికల అనంతరం కూడా వీరు ప్రభుత్వ రథ సారధ్యం వహించగల సూచనలు పుష్కలంగా కనిపిస్తున్నాయి

* * *


శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి రైల్వేల మంత్రి పదవికి రాజీనామా ఇవ్వటంతో శ్రీ నెహ్రూకు మహదవకాశం లభించింది హృదయ విదారకమైన రైలు ప్రమాదం ఒకటి జరిగిన తరువాత శ్రీ శాస్త్రి ఆ పదవినుంచి తప్పుకున్నారు అయితే రాజ్యాంగ సంబంధమైన ఇలాంటి సంప్రదాయాలేవీ శ్రీ జగ్జీవన్‌రామ్‌కు వర్తించవు! వీరు తమ పదవికి రాజీనామా ఇవ్వాలని ప్రతిపక్షంవారుకాదు, నూటికి నూరుపాళ్ళు జాతీయ వార్తాపత్రికగా పేరుపొందిన "హిందూస్తాన్ టైమ్సు" కోరింది రైలు ప్రమాదాలు ఎందువల్ల జరుగుతున్నాయో ఒక న్యాయమూర్తిచేత విచారణ జరిపించాలని ఈ పత్రిక అర్థించింది శ్రీ జగ్జీవన్‌రామ్ ఈ అభ్యర్థనను తిరస్కరిస్తూ, రైలు ప్రమాదాల సంఖ్య తగ్గుతోందని వాదించారు ఇతర దేశాలలో జరుగుతున్న ప్రమాదాలతో పోలికతెచ్చి మనదేశంలో జరుగుతున్న ప్రమాదాలు చెప్పుకోతగ్గ లెక్కలోకి రావని వీరు నిరూపిస్తే ఇంకా బాగుండేది!

శ్రీ జగ్జీవన్‌రామ్ ఆధిపత్యంలో రైల్వేలకు పట్టిన దుస్థితి ఇది నిజానికి వారిది భస్మాసురహస్తం కార్మిక మంత్రిగా వారు ఎలాంటి చరిత్రను సృష్టించుకున్నారో ఇప్పుడు చెప్పటం అనవసరం శ్రీనెహ్రూ ఈమారు రైల్వేల మంత్రిగా మరొకరిని నియమించటం అంటూ జరిగితే, స్వాతంత్ర్యానికిపూర్వం రైల్వేలు ఎంత సమర్థతతో పనిచేసేవో తిరిగి ఆ స్థాయిని అందుకునేట్టు చేయడానికి మాతన మంత్రి కనీసం ఐదు సంవత్సరాలు తిప్పలుపడవలసి వస్తుంది శ్రీ జగ్జీవన్‌రామ్‌కు ప్రధానమంత్రి ఇంత స్వేచ్ఛ ఇచ్చారంటే ఏమనుకోవాలి? ఇందుకు కారణం ఒకటే కృష్ణమీనన్ జగ్జీవన్‌రామ్‌ల కూటమి, మూలంగానే రైల్వేల నిర్వహణలోని అవకతవకలను శ్రీ నెహ్రూ పట్టించుకోటం లేదు

* * *

అభిజాత్యానికీ, నిజమైన సంస్కృతికీ ప్రతిరూపమని శ్రీ నెహ్రూ భ్యాలిగడిస్తే, అహంకారానికి, దూకుడుతనానికి పెట్టింది పేరుగా శ్రీ కృష్ణమీనన్ సుప్రసిద్ధులయ్యారు! ఈ సందర్భంలో ప్రస్తుతం రాజధానిలో నలుగురూ చెప్పుకుంటున్న ఒక కథ చెబుతాను వినండి

ఇటీవల హైదరాబాదులో శాంతి సంఘం ఆధ్వర్యాన ఒక సభ ఏర్పాటయింది శ్రీ కృష్ణమీనన్ ప్రధాన వక్త ఆనవాయి ప్రకారం వారు సభకు ఒక గంట ఆలస్యంగా వచ్చారు మంత్రివర్గ సమావేశాలకు ఇలాగేవచ్చి, తమకోసం ఎదురు చూడవలసిన ఆవశ్యకత ప్రధానమంత్రికి కూడా కలిగిస్తారేమో తెలియదు! ఈ సభకు పత్రికల ఫోటోగ్రాఫర్లను ఆహ్వానించలేదు. వారు వచ్చి గొడవ చేశారు.



26 గంటలలో గోవా విమోచన చర్యను పరిసమాప్తం చేసిన దక్షిణ మండలం ప్రధాన సైనికాధికారి లెఫ్టినెంట్ జనరల్ జె ఎన్. చౌదురి

పోలీసు ఒక చివర సభాధ్యక్షుడు, మరొక చివర శ్రీ కృష్ణమీనన్ ఎల్పుని ఇదంతా చూస్తున్నారు అటుతరువాత సభాధ్యక్షుడు, శ్రీ కృష్ణమీనన్ ఐదు నిముషాలసేపు గుసగుస లాడుకున్నారు ఈ సంప్రదింపుల అనంతరం సభాధ్యక్షుడు మాట్లాడుతూ శ్రీ కృష్ణమీనన్ బాగా అలసిపోయి ఉన్నారని, అందువల్ల వారు ఉపన్యసించలేరని, సభికుల ప్రశ్నలకు సమాధానాలు మాత్రం చెబుతారని ప్రకటించారు వెంటనే సిరియా ప్రతినిధి ఒకరు లేచి బెల్‌గ్రేడ్ సమావేశం చర్చలపై వ్యాఖ్యానించవలసిందని శ్రీ మీనన్‌ను కోరారు ఇక చేసు! అంత అలసిఉన్న శ్రీ మీనన్ భారతదేశపు కుహనామిత్రులను ఏరి కూర్చుకున్న పదజాలంతో గంటన్నరసేపు దుమ్మెత్తిపోశారు. ఈ కుహనా మిత్రులే తెలివితక్కువతనంచేత మన పంచవర్ష ప్రణాళిక అమలుకు మొదటి రెండు సంవత్సరాలలో 25 కోట్ల డాలర్లు ధారపోశారు వారి ప్రతినిధులు ఆ సభలో హాజరై ఉన్నారు కూడా!

ఆమీదట సభికులు నాలుగు సంఘాలుగ చీలి శ్రీ కృష్ణమీనన్ ప్రసంగ సారాంశాన్ని గూర్చి చర్చ సాగించారు శ్రీ మీనన్ ప్రసంగంవల్ల కొత్తగా బయటపడిన నిగూఢ విషయాలేవీ లేవని ఒక సంఘంవారు భావించారు విదేశీ వ్యవహారాల శాఖలో ఏదో జొప్పుకుందామని ఆశలు పెంచుకున్న కొందరు యువకులుమాత్రం వెంటనే అందుకుని శ్రీ మీనన్‌ను సమర్థించారు ఏ కారణంవల్లనైనా ప్రధానమంత్రి ఈమారు శ్రీ కృష్ణమీనన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోనకపోతే, ఈ యువకులు శ్రీ మీనన్ పట్ల అనుసరించే వైఖరి ఎలా ఉంటుందో ఊహించవలసి వస్తుంది!

శ్రీ మీనన్ ఏ అధికార విందుకు హాజరైనా గురకపెడుతున్నట్లు కనిపిస్తారు అది వారి ఉత్కృష్ట సంస్కృతికీ ప్రవర్తనా విధానానికీ చిహ్నం కాబోలు!

యువ ప్రపంచం

వర్ణాంతర వివాహాలు

వర్ణాంతర ప్రణయజీవులమీద సంప్రదాయాల ప్రభావం ఎంతైనా కనిపిస్తుందీరోజుల్లో. ఈ వంఘపు నడలింపులకు హడలిపోయి తమ ప్రణయ కుసుమాల్ని పెను తుఫానులోకి జారవిడుస్తూ చెట్టు కొక పిట్టయి, చెరొక ఒడ్డుకూ విసరి వేయబడ్డ భగ్నజీవు లీ రోజుల్లో కూడా లేకపోలేదు. ఈ కనుపించని సమాజపు సంప్రదాయాలకంటే, కనిపెంచిన తల్లిదండ్రుల ఒత్తిడీ, పాతుకుపోయిన పాత సిద్ధాంతాలకు పునాదులు వేసి పూజించే ఈ పెద్దల రాద్ధాంతం ఎక్కువగా కనుపిస్తుంది.

వర్ణాంతరప్రణయాన్ని ప్రతి ఒక్కరూ అంగీకరించి, ఆమోదిస్తారా ? అన్నది మొదటి ప్రశ్న. అయినా వర్ణాంతర వివాహం అనగానే ప్రతి యువకుణ్ణీ ముఖ్యంగా కొన్ని ప్రశ్నలు ఎదురొచ్చి విసిగించి, వేధించి విఫలుణ్ని చేసి మరీ విడిచిపెడతాయి.

1. ప్రేమించిన ప్రియురాలి కోసం కని, పెంచి, పెద్దచేసిన తల్లిదండ్రుల ఆశలు మన ఆశయాల పేరిట, నిరాశలు జేసి, వారి జీవిత శేషాన్ని అంతులేని ఆవేదనకు గురిచేసి వారిని దూరం చేసుకుంటామా ?

2. తమ బాధ్యతగా మనలను పెంచి, పెద్ద చేసిన తల్లిదండ్రులకోసం మన ఆశయాలకు ఆనకట్టలు కట్టి సరదాలకు పరదాలు వేసి, జీవితాంతం కష్టసుఖాల్లో పాలుపంచుకొనుటకు వంసిద్ధురాలై, తనవారికి విరోధియై, తనదీ అన్న దానికి దూరమై, మనల్నే నమ్ముకున్న ఒక అమాయక అబలకు దూరం అవుతామా ?

ఎవరి కోసం ఎవరిని త్యాగం చెయ్యాలి ?

పై సమస్యలకు సరైన సమాధానాలు లభిస్తే మరికొన్ని నిండు జీవితాలు, సమాజపు రాతి రథ చక్రాలనుండి తప్పించుకుని ఏకం కాగలవని తలుస్తాను.

రావుబాబు (కొత్తూరు)

* * *

చర్చల పరిధి

'యువ ప్రపంచం'లో సమస్యలే కాకుండా కష్టాలను కూడా చర్చించే అవకాశం కలిగిస్తారని ఆశిస్తున్నాను. ఒకరికి కష్టాలనిపించేవి మరొకరికి తేలికగా ఉండవచ్చుగాని కొంతమట్టుకు కష్టాలేనని నేననుకుంటున్నాను!

మన సినిమాలు తీసుకోండి. కాలక్షేపానికి హీటని చూట్టానికి వెళ్తాం. కాలక్షేపంకోసం రూపాయికిపైన ఖర్చుపెట్టినప్పుడు కనీసం కంటికింపుగా ఉండే మనుష్యులను తెరమీద చూపే బాధ్యత కొందరికి ఉంది! ఆడవాళ్లను జ్ఞాపకంతెచ్చే పురుషులు, పుస్తకాల్లో చెప్పిన విధంగా కాక మరోవిధంగా కరిణులను గుర్తుకు తెచ్చేవారు, చెవులు చిల్లులుపడేట్లు అరిచేవారు వీరందరినీ భరించలేక ఎందరో బాధపడుతున్నారంటే నమ్మండి.

ఈ బాధ నేవిధంగా తగ్గించడానికి వీలవుతుందో నాకు తెలీదు. కాని కథల్లో కొందరన్నట్లు ఇతరులతో చెప్పినా మనశ్శాంతి కలుగుతుందని ఇల్లా రాస్తున్నా!

ఎన్. వి. శాస్త్రి, (మద్రాసు)

* * *

విద్యార్థుల సమస్యలు :

యువ ప్రపంచంలో "మన విశ్వవిద్యాలయాలు, కొన్ని సమస్యలు" అన్న వ్యాసంలో వి. ఆర్. గారు విద్యార్థుల సమస్యను సరిగ్గా వ్రాసినారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులమీద విమర్శలు ఎంత వరకు సమంజసము అనే విషయము ఈ వ్యాసములో చక్కగా బోధించినారు.

కె. నటరాజదత్త (కర్నూలు)

* * * *

శ్రీ వి. ఆర్. గారు 'మన విశ్వవిద్యాలయాలు; కొన్ని సమస్యలు' అన్న వ్యాసములో సమస్యేమిటో చెప్పారు కాని, పరిష్కార మార్గమేమిటో సూచించలేదు. పవిత్రమైన ఉన్నత విద్యకు ఆలయాలుగా భావించబడే విశ్వవిద్యాలయాలు, కులతత్త్వము, పక్షపాతము, దురభిమానము మొదలైన అవలక్షణాలకు ఆలయాలుగా మారడం విచారించదగ్గ విషయమే.

ప్రతిభకి, పరిశ్రమకి స్థానం లేకుండా— అధ్యాపకులు ఆగ్రహానుగ్రహాలవల్లనే విద్యార్థి భవిష్యత్తు నిర్ణయించబడేటంతగా పరిస్థితి దిగజారిపోయినవాడు, దేశంలో ఉన్నతవిద్య అనేదానికి గోరీ కట్టినట్లే అవుతుంది!

విశ్వవిద్యాలయాలలో రాజకీయ నాయకుల జోక్యమే చాలవరకీ పరిస్థితికి కారణం. అధికారంలో ఉన్న మంత్రిగారొకరు సిఫార్సు చేశారని, వారి మెప్పుకోసం, అనర్హులైన విద్యార్థులకు టెక్నికల్ కోర్సులలో (కూడా!) ప్రవేశాన్ని కల్గించడం మనం చూస్తూనే ఉన్నాము.

నిష్పక్షపాతంగా విద్యార్థి ప్రతిభను అంచనాకట్టవలసిన అధ్యాపకులే పక్షపాత దృష్టితో వ్యవహరించడానికి కారణం 'అంతర్ రాజకీయాలు' కంటే బయటి రాజకీయ నాయకుల ప్రభావమే అధికమని నా ఉద్దేశము.

రాజకీయ నాయకులు విశ్వవిద్యాలయ వ్యవహారాలలో జోక్యం కల్గించుకోవడం మానిననాడు, ప్రభుత్వం యూనివర్సిటీ 'స్వయం నిర్ణయాధికారం' మన్నించిననాడు ఈ చిక్కు సమస్యకు కొంతవరకైనా పరిష్కారం దొరకుతుంది. మహోదాత్తమైన అధ్యాపకవృత్తి ద్వారా సరస్వతీదేవికి సేవ చేయవలసిన అధ్యాపకులు పాక్షికదృష్టిని విడనాడి, రాజకీయాలకు, రాజకీయ నాయకులకు లోబడక నిష్పక్షపాతంగా వ్యవహరించినవాడు ఈ సమస్య సంపూర్ణంగా పరిష్కారం అవుతుంది. ఇక విద్యార్థులు సహితం-మతతత్త్వాన్ని, కులతత్త్వాన్ని (ఈమధ్య కొందరిలో యీ కులతత్త్వం ఎక్కువగా కనబడటం విచారకర విషయం) విడనాడి చక్కగా కృషిచేసినచో సమస్యలే ఉండవు. అధ్యాపకులకే ఆదర్శప్రాయులవుతారు.

వై. శేషారావు (వాల్తేరు)



'పూలబాల'

చిత్రకారుడు : ఎం. రాజయ్య (రాజమండ్రి)

* * *

నెల్లూరు నుంచి శి. రమణారెడ్డి గారు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు రోజుకి రెండు పరీక్షలు పెట్టినందువల్ల విద్యార్థులకు చాలా కష్టం కలుగుతున్నదని వ్రాశారు. మరికొన్ని ఇబ్బందులు కూడా వివరించారు. ఇవన్నీ దినపత్రికలలో విరివిగా చర్చకువస్తున్న విషయాలే!

★

పోలీసులేమి చేస్తారు!

ఒక హోటల్లో ఒకడు పత్రికను ప్రక్కన పడేసి "ఛాఛా ఈ రోజుల్లో ఎవరిని చూచినా ఖూనీ వార్తలు, దొంగతనాల వార్తలు చదివేవారే! ఇదీ ఇక్కడ పరిస్థితి. ఇందుకు పోలీసుల బాధ్యత కూడా కొంతవుంది" అన్నాడు. రోజంతా దిక్కులు చూపుతూ పోలీసులు నిలబడివుండటంవల్ల వంచకులకు వసతులు ఎక్కువైనాయన్నాడు ఆ మనిషి.

రెండవవాడు: అల్లా అనడము అన్యాయం. పోలీసులు అంత చెడ్డవారు కాదు. ఇక పోలీసుల ఊసు కట్టిపెట్టు.

మొదటివాడు: పందెము వేస్తా. ఆ కొట్లోకివెళ్ళి దాళ్లు ఎత్తుకొని వస్తా. నన్ను ఎవరూ ఆపరు, ఎదురుగా వీధిలో నిలబడిన పోలీసుకూడా ఆపడు.

రెండవవాడు: జాగ్రత్త సుమా చిక్కుల్లో పడ్తావు. అరెస్టు అవుతావు. పందెము వేస్తా.

ఆవ్యక్తి కొట్లోకివెళ్ళి దాళ్లు తీసుకొని నవ్వుతో తిరిగి వచ్చి నేనే గెలిచా, చెప్పినంతా అయింది చూశావా అన్నాడు.

రెండవవాడు: ఉద్యోగ దర్పంతో ఈసారి బోల్తాపడ్డావు. నేనెవరో తెలుసా, సి. ఐ. డి. దొంగతనానికి నిన్ను అరెస్టు చేస్తున్నా.'

మొదటివాడు: తమాయించండి బాబు నేను ఆ కొట్టు యజమానినే సుమా."

హాస్యకథ

* * *

"మీ కోసం వచ్చినాయనతో మీ రింట్లో లేరని చెప్పినా ఆయన నమ్మడం లేదు." అన్నాడు పోలయ్య ఇంటి యజమానితో.


ఆయన పరధ్యానంగా, "ఓహో! అలాగా అయితే నేనే వచ్చి చెప్తాలే" అన్నాడు.

ఐ. వి. ఆర్. (మద్రాసు) ★

శ్రీశైల ఆలయ ఉద్ధరణ నిధి


'ఆంధ్రపత్రిక' సేకరిస్తున్న శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామివారి ఆలయ ఉద్ధరణ నిధికి డిసెంబరు 22 వ తేదీనాటికి రు. 92,346-05 వసూలు అయింది. యథాశక్తి విరాళాలు ఇచ్చి ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందని ప్రజలకు, ప్రజాసంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాము. విరాళాలు 'ఆంధ్రపత్రిక' కే గాని, ఆంధ్ర సచిత్ర వారపత్రికకు పంపరాదని మనవి చేస్తున్నాము.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.



'మన్ను తినంగ నే శిశువునో'

ఎస్. కామరాజు (కాకినాడ)


తప్పక చూడండి!
హాస్య శృంగార కరుణారస ప్రధానమైన అపూర్వ సాంఘిక చిత్రం
అన్నపూర్ణా వారి
ఇద్దరు మిత్రులు
నిర్మాత. D. మధుసూదనరావు B.A.
దర్శకత్వం. ఆదుర్తి సుబ్బారావు
సంగీతం. S. రాజేశ్వరరావు